ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
15-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 44 పేజీలు: 12 వెల: 6.50

బీహార్‌లో 11 లోక్‌సభ స్థానాలకు మజ్లిస్ పోటీ! 9లో

18 ఓటిటిలపై కేంద్రం నిషేధం




## 34 మందితో టిడిపి రెండో జాబితా



### 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలకు స్థానం

### అభ్యర్థుల ఎంపికలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం: చంద్రబాబు

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసే అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల రెండో జాబితాను గురువారం పార్టీ విడుదలచేసింది..మొత్తం 34 మంది అభ్యర్థులు ఈ జాబితాలో ఉన్నారు. ఇందులో 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలకు స్థానం కల్పించారు. పిహెచ్‌డి చేసిన ఒకరికి చోటు కేటాయించారు..అంతేకాకుండా 11 మంది పీజీ చేసినవారు, 9మంది గ్రాడ్యుయేట్లు ఉండగా, ఇంటర్ పూర్తిచేసిన 8 మంది, టెన్త్‌పూర్తి చేసిన అయిదుగురు ఉన్నారు.

**అభ్యర్థుల ఎంపికలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత: చంద్రబాబు**

ఈసందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు గురువారం ట్వీట్ చేశారు.. టిడిపి అభ్యర్థుల మొదటి జాబితాను ఇప్పటికే ప్రజలముందు ఉంచటం జరిగిందని, తాజాగా మరో 34 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను మీముందుకు తెచ్చామని తెలిపారు.. అభ్యర్థుల ఎంపికలోఎప్పటిలాగే, ఈ జాబితాలోకూడా ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చామని >>2

# ప్రజాశక్తితో ఎదుర్కొంటా

### గుంపులుగా వచ్చేవారికి ఇదే నా సమాధానం

### ఒక్క హామీని నెరవేర్చని చంద్రబాబును ప్రజలు నమ్మరు

### అర్హులైన పేదలకు ఇంటిస్థలాలు

### బనగానపల్లెలో 'ఇబిసి నేస్తం' పంపిణీ చేసిన సిఎం జగన్



గురువారం బనగానపల్లెలో ఇబిసి నేస్తం మెగా చెక్కును లబ్ధిదారులకు అందిస్తున్న సిఎం జగన్

**బనగానపల్లె,మార్చి14,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో మూడవ విడత వైఎస్సార్ ఇబిసి నేస్తం మరియు రూ.22కోట్లతో నూతనంగా నిర్మించిన బనగానపల్లె వంద పడకల ఏరియా ఆసుపత్రి భవనాన్ని ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు.ముందుగా బేతంచెర్ల రహదారిలోని ఆటోనగర్ వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సిఎం నేరుగా రోడ్డు మార్గం ద్వారా హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన బహిరంగ సభ స్థలానికి చేరుకున్నారు.అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించి జ్యోతిప్రజ్వలన నిర్వహించారు.ముందుగా వైఎస్సార్ ఇబిసి నేస్తం ద్వారా లబ్ధిపొందిన మహిళ ప్రసంగించిన అనంతరం ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్ర ప్రజలను, బనగానపల్లె నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లా డారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీని ఎదుర్కొవడానికి తెలుగుదేశం పార్టీ,జనసేన, బిజెపితోపాటు మరికొన్ని పార్టీలు కలిసి గుంపులు గుంపులుగా వస్తున్నాయని వాటన్నింటిని ఎదుర్కోవడానికి నాకు ప్రజాశక్తి ఉందని చెప్పారు. ప్రజాశక్తి ముందు ఎన్ని పార్టీలు,ఎంత మంది గుంపులుగా వచ్చినా కూడా తట్టుకోలేరని చెప్పారు. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేనలు కలిసి ఎన్నో మోసపూరిత హామీలు ప్రజలకు చెప్పడం జరిగిందన్నారు.వాటిలో ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చిన పాపానపోలేదని చెప్పారు. 2014లో ప్రజలను మోసగించిన దగాకోరు చంద్రబాబు మళ్లీ మోసం చేయడానికి మీ వద్దకు వస్తున్నాడని వారి చెప్పే మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గానికి కాటసాని రామిరెడ్డిని వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపిస్తేనే తాను ముఖ్యమంత్రి అవుతానని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు ఎలాంటి పొరపాటు చేయకుండా వైఎస్సార్సీని గెలిపించాలని కోరారు.రాష్ట్ర వా ్యప్తంగా అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇస్తుంటే బనగానపల్లె పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు బిసి జనార్ధన్‌రెడ్డి 3200 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా అడ్డుపడ్డ సంగతి నిజం కాదా అని చెప్పారు.దేవుడి దయవల్ల ప్రజల ఆశీస్సులతో కోర్టు తీర్పు రెండు మూడు రోజుల్లో వెలువడుతుందని ఖచ్చితంగా ఇంటి స్థలాలు ఇచ్చి తీరుతామని చెప్పారు.అలాగే అవుకు రిజర్వాయర్ నుండి పసుపల గ్రామానికి జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచినీటి పథకాన్ని అందించాలని అందుకు రూ.100కోట్ల నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అడగడం జరిగిందని ఖచ్చితంగా నిధులు మంజూరుచేసి ఆ గ్రామాలకు తాగునీరు అందించడం జరుగుతుందని చెప్పారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 45-60 సంవత్సరాలలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమతో పాటు ఇతర ఒబిసి సామాజిక వర్గాలకు >>2

# పిఠాపురం నుంచే అసెంబ్లీకి పవన్



- ఎంపిగా పోటీచేసే ఆలోచనలేదు
- బిజెపితో పొత్తువల్ల జనసేన త్యాగాలు చేసింది..
- గత ఎన్నికల్లో గాజువాక, భీమవరంలో ఓటమి ముందే తెలుసు
- జనసేన ఆవిర్భావ దినోత్సవంలో పవన్

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** అసెంబ్లీకి పిఠాపురం నుంచి పోటీ చేస్తానని జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.పార్లమెంటుకు పోటీ చేయాలనే ఒత్తిడి తనపై ఉందన్నారు.ఎంఎల్ఎగానే పోటీ చేయాలన్నదే తన అభిమతం అన్నారు.ఎంపీగా పోటీ చేసే ఆలోచన ఇప్పటికైతే లేదన్నారు, ఎంపీకి పోటీ చేయడం తప్పని సరైతే త్వరలోనే ప్రకటిస్తాను. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పవన్ మాట్లాడుతూ మధ్య తరగతి వ్యక్తికి కోపం వచ్చి రాజకీయం చేస్తే ఎలా ఉంటుందని అనే భావనే తనతో జనసేన పార్టీని పెట్టించిందన్నారు.అధికారాన్ని దుర్వినియోగం చేసే వ్యక్తుల వల్ల తనలోని ఆలోచనలు మరింత బలపడ్డాయన్నారు. పొత్తుల వ్యవహారంలో మధ్యవర్తిత్వం వహిస్తే ఏమవుతుందో ఇప్పుడు అర్థమైందన్నారు. బిజెపితో పొత్తుల సర్దుబాటు కారణంగా జనసేన కొంత నష్టపోయిందన్నారు. పెద్దమనస్సు చేసుకుంటే చిన్నపోవాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వాన్ని గద్దెదించాలనే ఆలోచన,లక్ష్యం ముందు బలవంతంగానే ఈ త్యాగం చేయాల్సి వచ్చిందన్నారు, తన అన్న నాగబాబుకోసం టిక్కెట్టు త్యాగం చేయాల్సివచ్చిందన్నారు. 2019లో 30సీట్లకే పోటీ చేయాలనుకున్నా,వత్తిడి వలన అన్ని స్దానాలకు పోటీ చేసామన్నారు.కొన్ని పార్టీలకోసం అప్పుడు బలమైన సీట్లు వదులుకున్నామన్నారు. గత ఎన్నికల్లో భీమవరంలో ప్రచారం ముగిపిన తరువాత, గాజువాకలో ముందే గెలవనని తాను గ్రహించానన్నారు, అప్పుడు తనను >>2


గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముకు నివేదిక సమర్పిస్తున్న మాజీ రాష్ట్రపతి కోవింద్

### రాజ్యాంగంలోని ఐదు ఆర్టికల్స్‌కు సవరణ అవసరం

### ఉమ్మడి ఓటర్ల జాబితా కూడా ఉండాలి

### రాష్ట్రపతికి సమర్పించిన నివేదికలో కోవింద్ కమిటీ

## 'జమిలి' జటిలమే!

**న్యూఢిల్లీ, మార్చి 14:** 'ఒకే దేశం..ఒకే ఎన్నికలు' పేరిట దేశంలో అన్ని రకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందచేశారు. దాదాపు 191 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలురంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా >>2


గురువారం పిఠాపురం టిడిపి కార్యాలయం వద్ద పార్టీ జెండాలను, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను తగలబెడుతున్న దృశ్యం

## పిఠాపురం టిడిపిలో అసంతృప్తి సెగలు

### పవన్ ప్రకటనతో పెల్లుబికిన ఆగ్రహం

### టిడిపి జెండాలు, క్యాలెండర్లు దగ్ధం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 14, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మళ్లీ మోసం చేసి పిఠాపురం టిడిపి నాయకుడు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసన >>2

## విశాఖ స్టీల్‌ను కొనుగోలు చేసే ఆలోచన ఉందా?

### రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఎపి హైకోర్టులో గురువారం విచారణ జరిగింది.ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు వేసింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదన ఏ దశలో ఉంది?, >>2





గురువారం బనగానపల్లె ఆసరా సభకు హాజరైన అశేష జనసందోహం

# పిఠాపురం నుంచే అసెంబ్లీకి పవన్

>> పిఠాపురం నుంచి పోటీ చేయమన్నారు.నేనే వినలేదు,ఇప్పుడు చేస్తున్నానన్నారు.తమ పార్టీలో సీట్లు రాని పలువురు ప్రెస్‌మీట్లు పెట్టి తనను తిడుతున్నారన్నారు. తప్పదు భరించాలన్నారు. అయితే పార్టీపై విమర్శలు చేస్తే సహించనన్నారు. నేను పెద్దరికాని నుంచి వచ్చానన్నారు.ఆ బాధలు నాకు తెలుసన్నారు. నేను ఎవ్వరినీ నిర్భర్తిగా మాట్లాడతాను.మరో సారి చెబుతున్నాను. నేను రాజకీయంగాను, సైద్ధాంతికంగా మాత్రమే ఎన్నికల్లో నా ప్రత్యర్థులపై పోరాటచేస్తున్నాను. వారితో తనకు వ్యక్తిగత విభేదాలు లేవన్నారు. నేను ఢిల్లీకూడా వదలలే దన్నారు. చిరంజీవిగారికి అంగరక్షకుడిగా కాలం గడిపేవాలన్నారు. నాకు కష్టాలు లేవు, నేనే కష్టాలు కొని తెచ్చుకున్నాన్నారు. చిరంజీవి పార్టీ పెడితే మా కుటుంబంపై దాడులు చేస్తామని 2006లో నాకు చెప్పారు.వాళ్లంతా పదవుల్లో ఉన్నారని పేర్కొన్నారు.నేను ఏందేసినా అన్ని ఆలోచించి చేస్తానన్నారు.ఆశయం కోసం వచ్చిన తాను ఓడిపోతే శూన్యం అన్పించిందన్నారు, నేను అధికారం కోసం కాదు, మార్పు కోసం వచ్చానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మీద, ఆయన పార్టీ మీద తనకు వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. వారి విధానాలు మాత్రమే తనకు నచ్చవన్నారు. నన్ను కొట్టే ప్రతి దెబ్బను వాడుకుని నేను ఎదుగుతానన్నారు. వైకాంగ్రెస్ పార్టీ రోడ్డు వేయకపోతే నా కారు మాత్రమే కాదు అందరి కారు పనిచేయదన్నారు. నా అభిమానులు ఎక్కువ మంది వైకాంగ్రెస్‌కు ఓటు వేసారన్న విషయం గుర్తు చేసారు.ఓటమి, ఒర్మితో తమ పార్టీ గత దశాబ్ద కాలం నుంచి భయం,జంకు లేకుండా ముందుకు సాగుతుందని జనసేన పార్టీ వ్యవస్థ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. కచ్చితంగా ఒక రోజు తాము అధికారంలోకి వస్తామన్నారు. కులాల ప్రస్తావన తనకు ఇష్టంలేదన్నారు.కులవృత్తులపై ఆధారపడ్డ వ్యవస్థలు,ఆశ్రిత కులాలకు అండగా ఉండాలన్నారు. మత్స్యకారులకు ఇబ్బందికి ప్రభుత్వం చట్టాలు చేసిందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతామని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జనసేన గట్టి ఉద్యమం చేస్తుందన్నారు.వివిధ సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసగించిందన్నారు.రైతులకు తమ పార్టీ అండగా నిలబడుతుందన్నారు.ప్రభుత్వ విధానాల కారణంగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. పేద రైతులకు,కౌలు రైతులు తమ పార్టీ అండగా ఉంటుదన్నారు.కులాల పేరుతో రాజకీయాలు చేసే జగన్ ప్రభుత్వం ఏమీ సాధించలేదని విమర్శించారు. కమ్మ,కాపు,దళిత అనేది తనకు లేవన్నారు.మనిషి కులాలను తీర్చే దిశలో తమ పార్టీ ప్రయత్నం చేస్తున్నామన్నారు.ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళిక, బీసీ ఉపకులాలకు ఉద్దేశించిన ఆర్థిక ప్రణాళికలు నిధులు దారి మళ్లుతున్నాయన్నారు. ఐక్యత లేనందు వలనే కాపులు, బీసీలు ఐక్యం లేనందునరిజర్వేషన్లు వస్తాయన్నారు. ఒక కులం పెత్తనం ఆంధ్రప్రదేశ్‌లో ఆగిపోవాలన్నారు. అన్ని కులాలకు ప్రాధాన్యత రావాలంటే జనసేన అధికారంలోకి రావాలన్నారు. రాజ్యాంగపరంగా రిజర్వేషనులు కల్పించాలని అందరి అదురుతున్నారన్నారు.తల్లిని ఒడ్డులు గంజి అన్నం తింటూ బిడ్డలు చదివించుకుంటున్న పిల్లలకు ప్రభుత్వం సాయం చేయాలన్నారు.అగ్రకుల పేదలకు న్యాయం చేయాలన్నారు,ఈ ఎన్నికల్లో జనసేన మంచి విజయాన్ని సాధిస్తుందన్నారు. కచ్చితంగా బిజెపి.జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాశక్తితో ఎదుర్కొంటా

>> చెందిన 4,19,583 మంది అక్కాచెల్లెమ్మలకు రూ.629.37కోట్లు బటన్‌నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమ చేయడం తనకు ఆనందంగా ఉందన్నారు.ఏటా రూ.15వేల చొప్పున అదే అక్కాచెల్లెమ్మలకు మూడు సంవత్సరాల్లో మొత్తం రూ.45వేలు ఆర్థిక సహాయం చేస్తూ వారు సొంత వ్యాపారాలు చేసుకుని వారి కాళ్ల మీద వారు నిలబడేటట్లుగా తోడ్పాటును వైఎస్సార్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి పేదవాడి భవిష్యత్తు పైకి యుద్ధం చేయడానికి వస్తున్నరన్నారు.చంద్రబాబు పేరు చెబితే అక్కాచెల్లెమ్మలకు చేసిన వంచన గుర్తువస్తుందన్నారు.పొదుపు సంఘాల మహిళలకు చంద్రబాబు చేసినదగా గుర్తు వస్తుందని, చంద్రబాబు పేరు చెబితే ఒక మంచిపని,ఒక మంచి పథకం కూడా గుర్తుకు రాదన్నారు.దత్తపుత్రుడి పేరు చెబితే అక్కాచెల్లెమ్మలకు వివాహ వ్యవస్థను భ్రష్టు పట్టించే మోసగాడు గుర్తుకు వస్తాడన్నారు. ఐదేళ్లకొకసారి కార్లను మార్చినట్లు భార్యలను మార్చే మ్యారేజ్‌స్టార్ గుర్తుకు వస్తాడన్నారు.ఒకరికి విశ్వసనీయత మరొకరికి విలువలులేవని ఇలాంటి వీరు మూడు పార్టీలు కూటమిగా మీ బిడ్డ మీదకు యుద్ధానికి వస్తున్నారని కాదుకాదు మీ బిడ్డ మీదకు పేదవాడి భవిష్యత్తు మీదకు యుద్ధంగా వస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదలశాఖ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి,శ్రీశైలం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణిరెడ్డి,నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు,ఎస్పీ రఘువీర్‌రెడ్డి,డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,వైఎస్సార్సీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండం శేషిరెడ్డి,ఎమ్మెల్సీ ఇసాక్ బాషా,రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కర్ర గిరిజా, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పి.పి.నాగిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారులు అబిబుల్లా, వైఎస్సార్సీ నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి,చల్లా భాస్కర్‌రెడ్డి,కర్ర హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్సీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి,వైఎస్సార్సీ నియోజకవర్గ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి,అవుకు మండల వైఎస్సార్సీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, బనగానపల్లె మండల అధ్యక్షురాలు మానసవీణ,బనగానపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'జమిలి' జటిలమే!

>> సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు తెలిసింది. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లుగా బలంగా ప్రచారం చేస్తున్న మోడీ ప్రభుత్వం 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ ఎన్‌కె సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిపింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని తెలిసింది. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందచేయవచ్చని తెలుస్తోంది. అసెంబ్లీపార్లమెంటు ఎన్నికలు జరిగిన వందరోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా నిర్వహించాలని సూచించింది. అన్ని ఎన్నికలకు ఒకే ఓటర్ల జాబితా ఉండాలని సూచించింది. అలాగే వోటర్ ఐడి కార్డుల్లో కూడా ఎలాంటిమార్పులు లేకుండా అన్ని ఎన్నికలకు ఒకేఓటరుకార్డు ఉండాలనిసూచించింది. రాష్ట్రశాసనసభ, లోక్‌సభ రాజ్యసభ ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం బాధ్యత వహిస్తుందని, స్థానిక సంస్థలు మున్సిపాలిటీలు, జిల్లాపంచాయత్ ఎన్నికలకను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుందని తెలిపారు.



గురువారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్ తదితరులు

# టిడిపిలో చేరిన కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్

## పసుపుకండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన చంద్రబాబు

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్ టిడిపిలో చేరారు. టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో గురువారం ఆయన పార్టీలో చేరారు. పసుపు కండువా కప్పి సంజీవ్‌కుమార్‌ను చంద్రబాబు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. సంజీవ్ కుమార్‌తోపాటు పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్ ప్యాలకుర్తి రమేష్, వెంకాయపల్లె ఆయన చైర్మన్ బేతం కృష్ణుడు, వాల్మీకి సంఘం నాయకులు ముండ్ల శేఖర్, తలారి కృష్ణ, ఎన్జీవో మాజీనాయకులు కుబేర స్వామి, నరసింహులు, శాంతకుమారి తదితరులు టిడిపిలో చేరారు.

# అసంతృప్తి సెగలు

>> సభ్యుడు, పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ వర్మకు అన్యాయం చేశారని టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు నిరసన చేపట్టారు. గత 20 సంవత్సరాల నుండి పార్టీకి అండ దండలు అందిస్తూ ముందుకు నడిపిస్తున్న మాజీ శాసన సభ్యుడు ఎస్‌విఎస్ఎన్ వర్మను కాదని పొత్తులో భాగంగా జనసేన అధినాయకుడు పవన్‌కల్యాణ్‌కు పిఠాపురం టికెట్ కేటాయించడంపై టిడిపి నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు అభిమానులు టిడిపి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పార్టీ జెండాలను, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను, క్యాలెండర్‌లను నిప్పు పెట్టి తగలబెట్టారు. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధినాయకుడు పవన్‌కళ్యాణ్ పిఠాపురంనుండి పోటీ తనేనని స్వయంగా ప్రకటించడంతో ఒక్కసారిగా టిడిపి శ్రేణుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుని పార్టీ జెండాలను సైతం తగలబెట్టేందుకు సిద్ధపడి అలజడి సృష్టించారు. ఎంతో కష్టపడి పార్టీ కోసం పనిచేసిన నాయకులను కాదని పొత్తులోభాగంగా పవన్‌కు కేటాయించడంపై పిఠాపురం టిడిపివర్గాలలో అసంతృప్తి సెగలు రేపాయి.

# ఆలోచన ఉందా?

>> పరిశ్రమకు చెందిన భూములను విక్రయించారా? విక్రయిస్తే ఎన్ని ఎకరాలు విక్రయించారు? వివరాలు సమర్పించాలని ఉక్కు పరిశ్రమ సిఎండిని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. స్టీల్ ప్లాంట్‌ను కొనుగోలు చేసే యోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? అని అటర్నీ జనరల్‌ను హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. భూములు విక్రయ దస్త్రాలు కోర్టు ముందుంచాలని పిటిషనర్ కెఏ పాల్‌కు సూచిస్తూ తదుపరి విచారణ ఈ నెల 22కి వాయిదా వేసింది.విశాఖ ప్రైవేటీకరణ ప్రతిపాదనను అడ్డుకోవాలని,ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్లాంట్‌ను కొనుగోలు చేస్తానని ప్రకటించిందని వివరించారు. ఈ కేసులో తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల22కి వాయిదా వేసింది.

# నాయుడుపేటలో భూప్రకంపనలు

## భయంతో ఇళ్లలో నుంచి పరుగులుతీసిన ప్రజలు

**నాయుడుపేట టౌన్, మార్చి 14 ప్రభాతవార్త:** నాయుడుపేట-దొరవారిసత్రం మండలంలో గురువారం రాత్రి ఒక్కసారిగా భూమి కంపి ంచింది. దీంతో ప్రజలు భయాందోళన కు గురయ్యారు. ఏమిజరుగుతుందో అర్థం కాక ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రశాంతంగా ఇంటిలో ఉండగా సుమారు 8-45 నిమిషాల సమయంలో 5సెకన్లు భూప్రకంపనలు వచ్చాయి. ఇంటిలో పైనున్న వస్తువులు కిందపడడంతో ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వీధుల్లోకి పరుగులు తీశారు. గ్రామాల్లో ఇళ్ళస్లాబులు పెచ్చులూడిపడటంతో ప్రజలు భయాందోళన చెందారు.



జడ్జిలుగా జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్సింహ చక్రవర్తి,జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావు చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న చీఫ్ జస్టిస్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

# హైకోర్టు కొత్త జడ్జిల ప్రమాణం

**విజయవాద,మార్చి14,ప్రభాతవార్త:** ఎపి హైకోర్టు అడిషినల్ జడ్జిలుగా ఉన్న జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్సింహ చక్రవర్తి,జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావుల కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ శాశ్వత న్యాయమూర్తులుగా నియమించింది.గురువారం హైకోర్టులో వారి చేత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌లు ప్రమాణం చేయించారు.జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్సింహ చక్రవర్తి,జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావులు రాజ్యాంగబద్ధ లిఖిత న్యాయచట్టాలను అనుసరించి విధులను నిర్వహిస్తామని వెల్లడించారు.న్యాయవ్యవస్థకు ఆదర్శనీయంగాఈ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు ,అడ్వోకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, ఏపీ హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఘంటా రామారావదు,ఎపీ హైకోర్టు అడ్వకేట్స్ అసోషియేషన్ అధ్యక్షులు జానకి రామిరెడ్డి, రిజిస్ట్రార్లు ,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ,బార్ అసోషియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# రెండో జాబితా

>> వెల్లడించారు.. టిడిపి అభ్యర్థులందరినీ ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా, రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన -బిజెపి పొత్తు విదితమే.. అయితే ఈ మూడు పార్టీల కూటమికి సంబంధించి సీట్ల సర్దుబాటు తర్వాత టిడిపి 144 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేయబోతోంది. తొలి విడతగా 94 మందితో కూడన జాబితా ప్రకటించిన సంగతి తెలిసిందే.ఇపుడు టిడిపి రెండో జాబితా విడుదల చేసింది.. ఇక మిగిలిన 16 స్థానాల్లో పార్టీ అభ్యర్థులను త్వరలో ప్రకటించనుంది.

**టిడిపి రెండో జాబితా ఇదే:**

| అసెంబ్లీ నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|
| 1. నరసన్నపేట | బొగ్గు రమణమూర్తి |
| 2. గాజువాక | పల్లా శ్రీనివాసరావు |
| 3. చోడవరం | కెఎస్ఎన్ఎస్ రాజు |
| 4. మాడుగుల | పైలా ప్రసాద్ |
| 5. ప్రత్తిపాడు (కాకినాడ పార్లమెంట్) | వరుపుల సత్యప్రభ |
| 6. రామచంద్రపురం | వాసంశెట్టి సుభాష్ |
| 7. రాజమండ్రి రూరల్ | గోరంట్ల బుచ్చయ్య చౌదరి |
| 8. రంపచోడవరం (ఎస్టీ) | మిర్యాల శిరీష |
| 9. కొవ్వూరు(ఎస్సీ) | ముప్పిడి వెంకటేశ్వరరావు |
| 10. దెందులూరు | చింతమనేని ప్రభాకర్ |
| 11. గోపాలపురం(ఎస్సీ) | మద్దిపాటి వెంకటరాజు |
| 12. పెదకూరపాడు(నరసరావుపేట పార్లమెంట్) | భాష్యం ప్రవీణ్ |
| 13. గుంటూరు పశ్చిమ | పిడుగురాళ్ల మాధవి |
| 14. గుంటూరు తూర్పు | మహమ్మద్ నశీర్ |
| 15. గురజాల | యరపతినేని శ్రీనివాసరావు |
| 16. కందుకూరు | ఇటూరి నాగేశ్వరరావు |
| 17. మార్కాపురం | కందుల నారాయణరెడ్డి |
| 18. గిద్దలూరు | అశోక్‌రెడ్డి |
| 19. ఆత్మకూరు | ఆనం రాంనారాయణరెడ్డి |
| 20. కొవ్వూరు | వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి |
| 21. వెంకటగిరి | కురగొండ్ల లక్ష్మీప్రియ |
| 22. కమలాపురం | పుత్తా చైతన్యరెడ్డి |
| 23. ప్రొద్దుటూరు | వరదరాజులరెడ్డి |
| 24. నందికొట్కూరు (ఎస్సీ) | గీతా జయసూర్య |
| 25. ఎమ్మిగనూరు | జయనాగేశ్వరరెడ్డి |
| 26. మంత్రాలయం | రాఘవేంద్రరెడ్డి |
| 27. పుట్టపర్తి | సింధూరారెడ్డి |
| 28. కదిరి | కందికుంట యశోదాదేవి |
| 29. మదనపల్లి | షాజహాన్ బాషా |
| 30. పుంగనూరు | చల్లా రామచంద్రారెడ్డి (బాబు) |
| 31. చంద్రగిరి | పులివర్తి వెంకట మణిప్రసాద్(నాని) |
| 32. శ్రీకాళహస్తి | బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి |
| 33. సత్యవేడు(ఎస్సీ) | కోనేటి ఆదిమూలం |
| 34. పూతలపట్టు(ఎస్సీ) | డాక్టర్ కలికిరి మురళీమోహన్ |

# వారం - వర్జ్యం

తేది: 15-03-2024,శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
షష్ఠి రా 10:10 , కృత్తిక సా 4:08
వ,ఉ 08:06 -09:41,
దు:ఉ 08:48 - 09:36,2) మ 12:49-1:37
శుభసమయం ఉ.6:00-7:00,
రాహుకాలం - సా . 10:30-12:00 వరకు.

# వార్తాఫలం

**మేషం**:సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**వృషభ**:జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు.

**మిథునం**:ఎంత శ్రమించినా ఫలితం ఉండదు.శుభకార్యాలు ఘనంగా చేస్తారు.శిరో వేదన కలుగును.

**కర్కాటకం**: దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుతాయి. సంబంధాలు కుదురుతాయి.

**సింహం**: బంధువుల ఒత్తిడి మరింత పెరుగుతుంది. విలువైన వస్తువులు జాగ్రత్త.

**కన్య**: ఎంత శ్రమించినా ఫలితం ఉండదు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల** : పెట్టుబడులకు తగిన లాభాలు అందుతాయి. ప్రయాణాలలో అసౌకర్యం.

**వృశ్చికం**:నూతన కార్యక్రమాలు ప్రారంభించిన విజయవంతంగా పూర్తి చేస్తారు.పరీక్షల్లో విజయం.

**ధనుస్సు**: కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.ధన లాభం.

**మకరం** :చిత్ర విచిత్రమైన సంఘటనలు చోటుచేసుకుంటాయి. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**కుంభం**:విలువైన వస్తువులు, ఆభరణాలు, కొనుగోలు చేస్తారు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

**మీనం** :అనుకోని అతిథులు కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. సంబంధాలు కుదురుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:14/03/24

| DAY - SINGAM SERIES Dr No:230 | DAY - KUIL SERIES Dr No:230 |
|---|---|
| 1st Prize Rs.100000/- 131730 | 1st Prize Rs.100000/- 938514 |
| 2nd Prize Rs.7000/- 88427 | 2nd Prize Rs.7000/- 36844 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01946 04530 23265 28625 61572 | 13439 21372 30406 30599 39653 |
| 63114 65020 68738 70906 96737 | 64531 69137 91783 94900 99137 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0862 3122 3330 3597 4046 4102 6312 | 2204 3401 3444 4440 5033 5377 5382 |
| 6656 6891 9527 | 5406 5808 8020 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0159 1785 2695 2792 4312 4971 5882 | 1185 1692 2197 3783 5758 7029 7119 |
| 7401 8102 9883 | 7194 7556 9030 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0286 1701 2844 4229 5390 7235 9340 | 0043 1345 3012 5233 6625 7762 9274 |
| 0337 1757 2849 4251 5534 7303 9450 | 0211 1358 3251 5258 6786 7821 9368 |
| 0401 1916 2856 4276 5660 7404 9575 | 0269 1494 3528 5400 6813 8038 9442 |
| 0469 1966 3042 4399 5700 7614 9619 | 0428 1501 3610 5428 6849 8160 9494 |
| 0669 1975 3098 4520 5809 7924 9657 | 0471 1630 3718 5478 6916 8208 9568 |
| 0694 2001 3211 4693 5835 8029 9686 | 0500 1685 4044 5653 6966 8440 9765 |
| 0815 2054 3218 4741 5856 8164 9732 | 0673 1694 4058 5698 7125 8727 9819 |
| 0821 2065 3397 4844 5898 8209 9745 | 0675 1790 4424 5773 7131 8738 9862 |
| 0951 2081 3520 4900 6004 8409 9932 | 0704 1837 4512 5815 7202 8792 9924 |
| 1024 2117 3610 5057 6146 8457 9962 | 0836 2224 4583 5890 7255 8896 9966 |
| 1124 2119 3714 5083 6480 8462 | 0893 2337 4628 5928 7291 8904 |
| 1130 2160 3745 5155 6523 8644 | 1029 2378 4651 5959 7305 8918 |
| 1235 2191 3857 5193 6694 8791 | 1110 2411 4695 6347 7521 9052 |
| 1336 2195 3981 5195 6870 9189 | 1136 2472 4720 6479 7715 9111 |
| 1647 2201 4117 5367 6953 9296 | 1312 2906 4869 6490 7728 9212 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:14/03/24

| DAY - ROSA SERIES Dr No:230 | DAY - DEAR SERIES Dr No:230 |
|---|---|
| 1st Prize Rs.100000/- 831425 | 1st Prize Rs.100000/- 354247 |
| 2nd Prize Rs.7000/- 36256 | 2nd Prize Rs.7000/- 76451 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00499 09249 22054 40303 45257 | 07017 09032 24339 26541 41961 |
| 71887 88356 90961 96484 97247 | 64066 69254 73356 75439 94398 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0503 1500 1609 1677 2044 5423 6441 | 0041 0866 1662 2008 2241 3984 5495 |
| 6539 7014 8941 | 6486 7057 7266 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3075 3346 3453 3641 4165 5207 6134 | 0154 2751 3559 4099 4642 4806 5150 |
| 6829 8310 8340 | 6103 9149 9195 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0168 1993 3492 4732 6088 7419 9415 | 0018 1529 3464 5499 6646 8262 9395 |
| 0389 2015 3643 4897 6205 7628 9432 | 0022 1685 3579 5747 6690 8311 9408 |
| 0459 2018 3684 5041 6468 7694 9495 | 0075 1718 3617 5785 6832 8343 9485 |
| 0537 2086 3704 5086 6488 7848 9512 | 0284 1725 3730 5868 6837 8372 9594 |
| 0720 2331 3744 5146 6596 7992 9687 | 0411 1759 4030 5891 6958 8421 9660 |
| 0756 2513 3791 5188 6690 8066 9725 | 0651 2101 4216 5983 7173 8442 9747 |
| 0974 2618 3887 5231 6700 8140 9727 | 0852 2134 4238 5984 7283 8462 9830 |
| 1037 2681 4239 5462 6722 8170 9860 | 0888 2179 4474 6146 7470 8546 9912 |
| 1344 2684 4390 5484 6944 8196 9863 | 0914 2456 4527 6148 7542 8608 9939 |
| 1446 2817 4413 5549 6956 8216 9972 | 1072 2598 4641 6356 7556 8626 9995 |
| 1467 2939 4450 5617 6989 8274 | 1179 2787 4771 6369 7628 8747 |
| 1479 2952 4529 5723 7172 8308 | 1290 3169 4775 6433 7645 8792 |
| 1685 3120 4639 5770 7340 8672 | 1341 3173 4897 6517 7867 8897 |
| 1837 3173 4661 5788 7348 8722 | 1492 3232 5020 6556 8004 8907 |
| 1863 3338 4719 5821 7375 8820 | 1524 3397 5391 6600 8121 9219 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:14/03/24

| DAY - THANGAM SERIES Dr No:230 | DAY - VAIRAM SERIES Dr No:89 |
|---|---|
| 1st Prize Rs.100000/- 519116 | 1st Prize Rs.50000/- 449337 |
| 2nd Prize Rs.7000/- 34933 | 2nd Prize Rs.7000/- 61655 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22481 30864 46380 57428 58396 | 00807 14867 14974 18228 25060 |
| 68639 72239 80698 94156 96902 | 53125 53291 60839 70277 72625 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0818 1135 2986 6478 6588 7961 8246 | 0166 0417 0632 1804 2547 5386 6738 |
| 9503 9565 9790 | 7585 7620 9191 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1240 1711 2788 3120 6009 6069 6991 | 0990 1151 2008 2023 2964 4600 6454 |
| 8278 8476 9737 | 6929 9120 9865 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1243 3419 4737 5866 7059 8915 | 0126 1666 3414 4549 5842 6987 8536 |
| 0132 1518 3469 4768 6010 7087 8923 | 0260 1731 3556 4585 5895 7147 8717 |
| 0189 1742 3502 4812 6026 7113 8927 | 0672 1770 3594 4675 5954 7283 8997 |
| 0239 2031 3714 4952 6085 7129 8954 | 0682 1777 3621 4772 6008 7286 9070 |
| 0331 2171 3861 4996 6086 7241 9171 | 0751 1946 3724 4996 6093 7342 9329 |
| 0400 2534 4108 5158 6118 7336 9334 | 0763 2097 3786 5006 6191 7356 9531 |
| 0423 2543 4110 5199 6190 7947 9635 | 0949 2107 3944 5052 6229 7789 9709 |
| 0441 2552 4127 5212 6414 8011 9817 | 1004 2133 4076 5320 6292 7792 9750 |
| 0449 2585 4208 5239 6476 8027 9920 | 1121 2140 4077 5449 6360 7836 9879 |
| 0598 2689 4354 5261 6528 8207 9944 | 1284 2194 4279 5480 6464 7932 9989 |
| 0790 2729 4355 5572 6692 8298 | 1366 2813 4332 5563 6564 7973 |
| 0987 2823 4404 5649 6781 8575 | 1415 2984 4409 5565 6578 7986 |
| 1068 2837 4457 5659 6872 8710 | 1458 3109 4446 5570 6749 8123 |
| 1098 2872 4558 5687 6906 8850 | 1459 3284 4452 5655 6803 8269 |
| 1111 3375 4720 5811 7012 8858 | 1623 3374 4471 5691 6869 8362 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:14/03/24

| DAY - NALLANERAM SERIES Dr No:230 | DAY - MANI SERIES Dr No:89 |
|---|---|
| 1st Prize Rs.50000/- 669176 | 1st Prize Rs.50000/- 795641 |
| 2nd Prize Rs.7000/- 71473 | 2nd Prize Rs.7000/- 12069 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03944 04046 14463 16013 21623 | 13639 31777 32743 45626 50947 |
| 27965 51938 62106 78518 85551 | 55845 57487 60741 70336 83088 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0767 1471 2560 2699 8842 8995 9076 | 0485 3594 5313 6710 7134 7780 7974 |
| 9095 9626 9819 | 8822 9721 9976 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0769 1364 1677 2430 4044 4121 5305 | 1695 1767 3041 3129 3978 4583 4929 |
| 5879 6511 8540 | 5016 5728 8035 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0124 1605 3992 5296 6260 7431 8671 | 0052 1764 2937 4663 6302 7912 9202 |
| 0208 1628 4019 5308 6287 7522 8727 | 0157 1855 3137 4921 6607 8015 9255 |
| 0209 1732 4249 5334 6309 7569 8789 | 0239 1900 3346 5067 6842 8042 9303 |
| 0389 2083 4292 5378 6434 7842 8946 | 0297 1915 3545 5128 6996 8137 9426 |
| 0440 2169 4323 5416 6509 7953 9079 | 0491 1964 3567 5158 7001 8174 9478 |
| 0601 2293 4620 5443 6594 8065 9098 | 0652 2044 3815 5346 7062 8182 9526 |
| 0634 2571 4791 5536 6636 8093 9185 | 0676 2205 3923 5675 7138 8257 9542 |
| 0642 2652 4821 5567 6653 8108 9194 | 0746 2276 3925 5783 7232 8272 9884 |
| 0654 2675 4826 5619 6656 8215 9221 | 1035 2287 4001 5896 7341 8369 9895 |
| 0755 2679 4839 5637 6760 8260 9396 | 1064 2452 4132 5949 7422 8395 9987 |
| 0800 2715 4993 5718 6939 8291 | 1286 2472 4393 5982 7423 8429 |
| 1086 2811 5048 6091 7167 8390 | 1291 2545 4422 6159 7517 8628 |
| 1114 3273 5077 6186 7220 8392 | 1374 2682 4474 6189 7636 8744 |
| 1279 3290 5230 6210 7256 8506 | 1418 2780 4598 6248 7836 8924 |
| 1289 3501 5293 6235 7280 8654 | 1537 2928 4651 6260 7876 9160 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:14/03/24

| DAY - KUMARAN SERIES Dr No:230 | DAY - VISHNU SERIES Dr No:230 |
|---|---|
| 1st Prize Rs.50000/- 232607 | 1st Prize Rs.50000/- 437142 |
| 2nd Prize Rs.7000/- 53741 | 2nd Prize Rs.7000/- 63489 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18675 34929 40856 42626 66190 | 17877 23758 26916 27037 27085 |
| 69826 72925 76418 77762 97926 | 48084 60503 73356 81583 98046 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0622 0647 3769 3771 3948 4734 5377 | 4634 4670 4779 6028 6208 6280 6473 |
| 7940 9557 9984 | 6707 7405 8284 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0104 0713 1422 1647 3478 6546 6611 | 1185 1547 2517 2605 4127 5134 5298 |
| 6887 8006 9053 | 5672 6031 9118 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0067 1368 2659 4219 5461 7057 8635 | 0056 2224 3243 4698 6525 7652 8875 |
| 0081 1468 2757 4301 5563 7103 8718 | 0469 2227 3293 4764 6713 7765 9069 |
| 0088 1509 2822 4421 5940 7173 8819 | 0567 2304 3312 4905 6926 7793 9224 |
| 0135 1680 2879 4498 6048 7179 9100 | 0596 2400 3347 5012 6975 7836 9367 |
| 0142 1720 3063 4578 6151 7210 9230 | 0703 2662 3479 5050 6981 8027 9441 |
| 0193 1726 3127 4586 6423 7268 9375 | 0704 2788 3481 5058 6991 8028 9562 |
| 0420 1773 3170 4785 6479 7315 9499 | 0710 2790 3490 5079 7014 8100 9622 |
| 0501 1868 3394 4811 6620 7441 9506 | 0796 2814 3869 5155 7106 8146 9757 |
| 0505 2154 3467 4855 6738 7478 9855 | 1100 2912 3965 5222 7200 8152 9829 |
| 0797 2195 3545 5025 6760 7506 9912 | 1137 2960 3981 5372 7259 8325 9934 |
| 0822 2474 3607 5029 6795 7573 | 1196 2976 4292 5463 7269 8386 |
| 0845 2477 3677 5102 6879 7596 | 1251 3014 4353 5656 7274 8453 |
| 0968 2482 3760 5178 6940 8226 | 1692 3122 4362 5973 7338 8463 |
| 1273 2587 3822 5233 6943 8492 | 1861 3161 4364 6126 7559 8803 |
| 1363 2620 3934 5261 6946 8558 | 2036 3164 4458 6275 7590 8850 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:14/03/24

| SWARNALAXMI SERIES Dr No:230 | DAY - LION SERIES Dr No:89 |
|---|---|
| 1st Prize Rs.50000/- 952903 | 1st Prize Rs.50000/- 262637 |
| 2nd Prize Rs.7000/- 63896 | 2nd Prize Rs.7000/- 95134 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17842 28520 39238 39631 52422 | 16768 27202 38805 49291 51123 |
| 63389 85171 85548 85869 96748 | 62414 73258 84324 84661 95376 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1771 2320 3964 4003 4221 7641 7725 | 0414 0475 1122 2239 3009 6792 7353 |
| 8272 8794 9803 | 7930 8750 9765 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0399 2008 2587 3763 4407 5586 6997 | 0216 0390 1512 1845 1899 4700 7442 |
| 8366 9000 9251 | 8104 9713 9872 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0147 1192 2511 4377 5995 7337 8288 | 0190 2096 3456 4482 6708 7697 9010 |
| 0162 1290 2625 4454 6019 7342 8405 | 0222 2224 3488 4496 6833 7777 9025 |
| 0203 1293 2668 4602 6134 7404 9192 | 0336 2405 3740 4856 6877 7804 9215 |
| 0231 1299 2918 4615 6201 7617 9425 | 0484 2505 3900 5011 7006 7853 9384 |
| 0267 1349 3007 4764 6214 7644 9777 | 0587 2537 3939 5173 7029 7867 9432 |
| 0354 1592 3163 4777 6367 7688 9841 | 0621 2599 3946 5178 7245 8058 9500 |
| 0581 1953 3183 4785 6475 7713 9890 | 0669 2700 3984 5367 7250 8072 9549 |
| 0596 2017 3400 4808 6624 7757 9926 | 0670 2732 3993 5591 7260 8134 9576 |
| 0683 2073 3625 4980 6644 7771 9945 | 0804 2802 4005 5722 7416 8313 9617 |
| 0806 2077 3682 5021 6703 7815 9966 | 1056 2803 4104 5807 7483 8463 9926 |
| 0919 2130 3704 5523 6731 7963 | 1416 2990 4173 6454 7527 8535 |
| 1058 2187 3898 5541 6857 7966 | 1517 3003 4222 6484 7587 8587 |
| 1103 2267 3972 5642 7029 8130 | 1653 3093 4278 6586 7621 8608 |
| 1128 2435 4244 5841 7078 8215 | 1725 3201 4280 6647 7629 8909 |
| 1171 2479 4280 5864 7085 8264 | 1898 3337 4444 6692 7638 8984 |

15-3Pg3exHMNWJQERPV.qxd:15-3Pg3exHMNWJQERPV.qxd 01/01/01 11:11 AM Page 1





## చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడి భార్య పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన

### - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న వివిధ సంఘటనలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు 3 వేర్వేరు లేఖలను పంపించారు. మొదటిలేఖకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. చిత్తూరుజిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తి నాని సతీమణి సుధారెడ్డిపై తిరుపతి ఈస్ట్, రేణిగుంట ఎస్ఐలు దురుసుగా ప్రవర్తించారంటూ లేఖలో పేర్కొన్నారు. సుధారెడ్డికి ఉదయం 3 గంటలకు తుమ్మల గుంట గ్రామంలో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారనే సమాచారం వచ్చిందని, సుధారెడ్డి, ఆమె భర్త పులివర్తి నానిలు అక్కడకు వెళ్లేందుకు బయటకు రాగా అప్పటికే పదుల సంఖ్యలో పోలీసులు ఇంటిని చుట్టుముట్టి ఉన్నారని తెలిపారు. నోటీసులు ఇవ్వకుండా హౌస్ అరెస్టులు చేస్తారా? అని పేర్కొన్నారు. ఎంతోకష్టంతో పేదలు నివాసం ఉంటున్న వారి వద్దకు వెళ్లగా అక్కడ కూల్చివేతలను పర్యవేక్షిస్తున్న తిరుపతి తూర్పు పిఎస్ ఎస్ఐ మహేశ్వరరెడ్డి, రేణిగుంట పిఎస్ ఎస్ఐ మల్లికార్జునలు దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. మహిళ అని చూడకుండా సుధారెడ్డిని పోలీసు వ్యానులోకి బలవంతంగా నెట్టి ఆమె కుడికాలుకు గాయమయ్యేందుకు కారకులయ్యారని అచ్చెన్నాయుడు తన లేఖలో పేర్కొన్నారు. కనీసం నోటీసులు కూడ ఇవ్వకుండా పేదల ఇళ్లను ఎలా కూలుస్తారని ప్రశ్నించారు. మహిళపై దురుసుగా ప్రవర్తించిన ఇద్దరు పోలీసు అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. మరో లేఖలో ఎన్నికల అవకతవకలకు సంబంధించి 49 ఫిర్యాదులపై నేటి వరకు ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వెంటనే తగుచర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. మూడవ లేఖకు సంబంధించి,, గ్రూప్1 నోటిఫికేషన్‌పై హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ రాశారు.. 2018 గ్రూప్1 నోటిఫికేషన్ ద్వారా ఇప్పటికే ఉద్యోగాల చేస్తున్న వారిని ఎన్నికల విధులనుంచి తప్పించాలని కోరారు.. 2018 గ్రూప్1 నోటిఫికేషన్‌పై హైకోర్టు ఆదేశాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.. నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొంది, ఇప్పటికే కొంత మంది ఆర్డీఓలుగా ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారని, హైకోర్టు ఆదేశాల ప్రకారం వారు ఆ విధుల్లో కొనసాగించటానికి వీలులేదని తెలిపారు.వారిని ఎన్నికలేతర విధులకు బదిలీ చేయాలని కోరు తున్నామని అచ్చెన్నాయుడు తన లేఖలో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో యుద్ధ ప్రాతిపదికన రైలు మార్గం పనులు - పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, మార్చి 14 ప్రభాతవార్త** రాష్ట్రంలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనలో గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో బుగ్గానిపల్లి సిమెంట్ నగర్-బేతంచెర్ల స్టేషన్ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న 6.61 కిలోమీరట్ల డబ్లింగ్ రైలు మార్గం పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందుకు ఈ మార్గంలో నిత్యం తిరిగే పలు రైలు సర్వీసుల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో పలు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే శాఖ తెలిపింది. గుంటూరు-సికింద్రాబాద్- గుంటూరుల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్‌తోపాటు, గుంటూరు-ద్రోణాచలం- గుంటూరుల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైళ్లను, కర్నూలు సిటీ- నంద్యాల- కర్నూలు సిటీల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 23వరకు రద్దు చేశారు.

# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు

## సాయిబాబా ఆలయాల్లో విశేష పూజలు

**శ్రీకాళహస్తి,జనవరి 14 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురుదక్షిణా మూర్తికి షోడషాభిషేకాలు, పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు, పారాయణం చేస్తూ భక్తితో మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసి పోయారు. ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్య పూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం కంచుగడప వద్దకు అడుగు పెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**ఇక్కడ క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గురు సంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి. ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిలు ్లతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడును ంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్ నిరంజన్ గురుకుల్ గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.



విశేషాలంకరణలో గురుదక్షిణామూర్తి

## అనపర్తిలో మహిళలకు చీరలు, బహుమతులు పంపిణీచేసిన స్థానిక ఎమ్మెల్యే

### - ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తీసుకోండి
### - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టిడిపి సీనియర్ నేత ఎంఎ షరీఫ్ లేఖ




**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** అనపర్తి వెసిపి ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి తన నియోజకవర్గంలోని మహిళలకు లక్ష చీరలు పంచేందుకు సిద్ధమయ్యారని, లక్ష చీరల విలువ దాదాపు రూ.3 కోట్లు ఉంటుందని టిడిపి సీనియర్‌నేత ఎంఏ షరీఫ్ గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాశారు. చీరలు పంచే బాధ్యతను వలంటీర్లకు అప్పగించారని, చీరలను ఇప్పటికే వలంటీర్లకు చేర్చారని ఆయన లేఖలోపేర్కొన్నారు. చీరలు సక్రమంగా పంచాలంటూ వైసిపి నాయకులు వలంటీర్లను బెదిరిస్తున్నారని తెలిపారు. దీనిపై అనపర్తి టిడిపి ఇన్ చార్జి, రామకృష్ణారెడ్డి కూడ ఫిర్యాదు చేయటం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేలా ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని షరీఫ్ పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.. అనపర్తిలో ఎన్నికలు ప్రశాం తంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని షరీఫ్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా అనపర్తి ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి, వలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని లేఖలో తెలిపారు. ఈనెల 9,10 తేదీల్లో కొత్త దుస్తులు, బహుమతులు పంచారని, ఆదిలక్ష్మి ప్రచారంలో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ఆశ వర్కర్లు, యానిమేటర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారని పేర్కొన్నారు. రాజకీయ నాయకులతో కలిసి ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనటం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులపై తగు చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వే వైద్యాధికారుల బదిలీలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 14 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న వైద్యాధికారులను బదిలీలు సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత గుంతకల్లు రైల్వే డివిజన్‌లో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎం.ప్రభావతి గజలక్ష్మి నుంచి నైరుతి రైల్వే జోన్ పరిధిలోని హుబ్లీ డివిజన్‌కు బదిలీకాగా, ఆమె స్థానంలో నాందేడ్ డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో అదనపు సిఎంఎస్‌గా పని చేస్తున్న డాక్టర్ యస్.వేణుగోపాల్‌రెడ్డిని గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రి సిఎంఎస్‌గా నియమించారు. అలాగే రైల్వే జోనల్ కేంద్రంలో ఎసిఎండిగా పని చేస్తున్న ఎవిఎస్‌కె ప్రసాద్‌ను దక్షిణ మధ ్య రైల్వే చీఫ్ హెల్త్ డైరెక్టర్‌గా సర్దుబాటు చేశారు.

## విజయవాడ కేంద్రంగా రాష్ట్ర పోలీసు కంప్లైంట్ అథారిటీ సేవలు ప్రారంభం

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** రాష్ట్రపోలీసు కంప్లైంట్ అథారిటీ(ఎస్‌పీసీఏ) విజయవాడ కేంద్రంగా తన సేవలను ప్రారంభించింది. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవి, చైర్‌పర్సన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారులు బత్తిని శ్రీనివాసులు, కెవీవీ గోపాలరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి బి.ఉదయలక్ష్మి సభ్యులుగా ఉన్నారు. ఈ సంస్థ విజయవాడలోని కానూరు కనకదుర్గానగర్ 3వ లైన్‌లో కార్తికేయ రెసిడెన్సీలో సంస్థ కార్యాలయం ఏర్పాటు చేసారు ఈ సంస్థ సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు ఎస్‌పీసీఏ చైర్మన్ జస్టిస్ జె.ఉమాదేశి తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎస్‌పీసీఏ సేవలను అందిస్తుంది. రీజీయన్లవారీగా జిల్లా పోలీసు అథార్టీలు(డీపీసీఏ) రీజియన్ల వారిగా ఇప్పటికే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. విశాఖపట్టణం రీజియన్ పరిధిలో ఆ జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్‌లో డీపీసీఏ చైర్మన్ ఏవీవీ వరప్రసాద్‌కు 9959077664కు ఫిర్యాదు చేయవచ్చు. రాజమహేంద్రవరం రీజియన్ పరిధిలో జిల్లా యూత్ ట్రైనింగ్ సెంటర్లో డీపీసీఏ చైర్మన్ ఆర్‌జే విశ్వనాధంకు 9441270309 ఫోన్‌నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చు. గుంటూరు రీజియన్ పరిధిలో కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో డీపీసీఏ చైర్మన్ కెవీ రమణారెడ్డికి ఫిర్యాదు 9490668758కి చేయవచ్చు. డీఎస్పీ స్థాయి అధికారుల వరకు జిల్లా పోలీసు ఫిర్యాదుల అథారిటీ(ఏపీసీఏ). ఆపై స్థాయి అధికారులపై వచ్చే ఫిర్యాదులను రాష్ట్ర పోలీసు కంప్లైంట్ అథారిటీ విచారిస్తుంది.

## మరో పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిపై పిల్ కొట్టేసిన హైకోర్టు

**విజయవాడ,మార్చి14, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు హైదరాబాద్‌ను మరో పదేళ్ళు ఉమ్మడి రాజధానిగా ఉంచేందుకు చట్టం తీసుకువచ్చే విధంగా కేంద్ర హోంశాఖను ఆదేశించాలంటూ దాఖలైన పిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టేసింది. ఈ వ్యవహారంపై చట్టం చేయాలని తాము పార్లమెంట్‌ను ఎలా ఆదేశించగలమని ప్రశ్నించింది, తమకు కొన్ని పరిమితులుంటాయని, ఆదేశాలివ్వడం వ్యాజ్యం వేసినంత సులువు కాదని వ్యాఖ్యానించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్, జస్టిస్ ఆర్.రఘునందన రావుతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ దిశలో ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ విభజన చట్టంలోని నిబంధనలను అనుసరించి రెండు రాష్ట్రాల మధ్య ఇంకా అప్పులు, ఆస్తులు. కంపెనీలు, కార్పోరేషన్లు విభజన ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. ఈ నేపథ్యంలో హైదారా బాద్‌ను మరో పదేళ్ళు ఉమ్మడి రాజధానిగా ఉంచాలని కోరుతూ ఇబ్రహింపట్టణానికి చెందిన ప్రజా సంక్షేమ సేవా సంఘం కార్యదర్శి పొదిలి అనిల్‌కుమార్ హైకోర్టులో వేసిన పిల్ బుదవారం విచారణకు వచ్చింది. పిటిషన్ తరపున న్యాయవాది కౌశిక్ వాదనలు వినిపిస్తూ ఉమ్మడి రాజధానిగా హైదారాబాద్‌ను ప్రకటించి ఈ ఏడాది జూన్2తో పదేళ్ళు ఉమ్మడి రాజధానిగా ఉంచాల్సి న అవసరం ఉందన్నారు. ఈ వ్యవహారంపై చట్టం చేసేలా తాము పార్లమెంట్‌ను ఏ విధంగా ఆదేశించగలమని ప్రశ్నిస్తూ ధర్మాసనం వ్యాజ్యాన్ని కొట్టేసింది.

## గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలకు పరిష్కారం

### సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు

**విజయవాడ, మార్చి 14, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల, గ్రేడ్ 2 విఆర్‌ఓల ప్రొబిషన్‌కి సంబంధించి సర్వే ఎగ్జామ్స్, సిపిటి పాస్ కాని వారికి సర్వే ఎగ్జామ్, సిపిటి పాస్ కావడానికి ఒక సంవత్సర సమయమిస్తూ రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు విడుదలవనున్నాయి. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు 800 మంది గ్రేడ్ 2 విఆర్‌ఓల ప్రొబిషన్ డిక్లేర్ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి ధర్మాన ప్రసాదరావుకు ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పల నాయుడులు కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమల సమాచారం

## సిద్ధమవుతున్న తెప్ప - సర్వాంగసుందరంగా భగవంతుని రూపాలు, విద్యుద్దీపాల అలంకరణలు

**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయంసంధ్యవేళ ఐదు రోజులు తెప్పలపై విహరించనున్నారు. ఈనెల 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలకు అవసరమైన తెప్పను టిటిడి ఇంజనీరింగ్, విద్యుత్ విభాగం సిబ్బంది ముస్తాబు చేస్తున్నారు. ఇప్పటికే తెప్పను సిద్దంచేసిన అధికారులు తెప్పపై స్వామివారిని కొలువు దీర్చకముందుగానే దేవతామూర్తుల ప్రతి రూపాలు, విద్యుద్దీపాలంకరణల సెట్టింగ్ పనులు మొదలుపెట్టారు. గత రెండు రోజులు తెప్ప రూపుదిద్దుకుంటోంది. మరో వారంరోజులు ఉండటంతో నాలుగురోజుల్లో పూర్తిగా తెప్పను సిద్దంచేసి ట్రయల్‌రన్ నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో ఐదురోజులుపాటు రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై అదిరోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలులో మొదటిరోజు 20వతేదీ బుధవారం సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపుచేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు, జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరిలాహిరిలో"అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు 21వతేదీ గురువారం సాయంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణినీటిపై మూడుప్రదక్షిణలు చేస్తారు. మూడవరోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.



## ఎన్నికల కోడ్ వస్తే వెంకన్నదర్శన సిఫార్సులేఖలు రద్దు

**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలకు మరికొద్దిరోజుల్లో నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబం ధించి సిఫార్సు లేఖలు స్వీకరణ అంశంపై టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ప్రతిరోజూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అధికార వైసిపి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు. ప్రజాప్రతినిధులు తది తరులు తమతమ కావలసిన వారికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాల సిఫార్సు లేఖలు జారీచేస్తున్నారు. అంతేగాక ఇతరరాష్ట్రాల మంత్రులు, ఎంపిలు, కేంద్రమంత్రులు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల సిఫార్సులను పరిగణనలోనికి తీసుకుని అవకాశం మేరకు దర్శనాలు జారీచేసేవారు.

అయితే ఎన్నికల నోటి ఫికేషన్ వెలువడితే ఆ తరువాత దర్శనాల సిఫార్సు లేఖలు స్వీకరణ రద్దుచేస్తూ పాలక మండలి నిర్ణయం తీసుకుంది. ప్రోటోకాల్ పరిధిలోని వ్యక్తులు స్వయంగా విచ్చేస్తేనే వారికి స్వామివారి దర్శనం కల్పించాలని పాలకమండలి నిర్ణయించింది. పాలకమండలి తీసుకున్న నిర్ణయంతో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తక్షణం సిఫార్సు లేఖల స్వీకరణ రద్దవుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ దరిమిలా తిరుమలకు వచ్చే సిఫార్సు లేఖలు, విఐపిభక్తుల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టనుంది.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణా ప్రజాప్రతినిధులు



**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంక టేశ్వర స్వామిని గురువారం ఉదయం తెలంగాణా ఎమ్మెల్సీ సత్యవతి, ఎమ్మెల్యేలు అనిరుద్‌రెడ్డి, రాజేశ్వర్ కృష్ణారెడ్డి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలుగురాష్ట్రాల్లోని ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు

## బంగారుదేవుడి చెంత బంగారు భక్తుడు

**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** బంగారుదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చిన ఓ భక్తుడు ఒంటినిండా బంగారు ఆభరణాలు ధరించి రావడం విశేషం. హైదరాబాద్‌కు చెందిన కొండ విజయకుమార్ వ్యాపారవేత్త, తన ఒంటినిండా బంగారుతో తయారుచేసిన ఆభరణాలు ధరించి గరువారం సాక్షాత్తు బంగారుదేవుని దర్శనానికి రావడంతో తోటి భక్తులను సంభ్రమాశ్చర్యాలతో ముంచెత్తాడు. బంగారు ఆభరణాలు దరించి స్వామివారిని దర్శనం చేసుకున్నాడు.




## కొండపై ఆక్టోపస్ బలగాల మాక్‌డ్రిల్



**తిరుమల,మార్చి 14ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల్లో భద్రతపై మరోసారి ఆక్టోపస్ బలగాలు గురువారం సాయంత్రం మాక్‌డ్రిల్ నిర్వ హించాయి. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కలియుగ వైకుంఠం తిరుమల ఆలయ భద్రతతో బాటు భక్తుల రక్షణకు తిరుమలలో మూడంచెల నిఘా వ్యవస్థ పహరా ఉంది. ఇటీవల తిరుమలకు భారీగా నిషేధిత పదార్థాలు తీసుకువచ్చేయడంతో బాటు తిరుమల భద్రతపై మరోసారి ఆక్టోపస్, విజిలెన్స్ విభాగం అప్రమత్తంగా ముందస్తుగా మాక్‌డ్రిల్ నిర్వహించింది. వివిఎస్‌ఓ నందకిశోర్ పర్యవేక్షణలో ఆక్టోపస్ దళాలు వరాహస్వామి విశ్రాంతి గృహాలు, సేవాసదన్ ప్రాంతాల్లో ఈ డ్రిల్ నిర్వహించి భక్తుల రక్షణ తీరును వివరించారు.

## 176 కిలోల గంజాయి పట్టివేత - ఒకరు అరెస్టు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రత్తిపాడు, మార్చి 14, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై ఎస్ఈబీ అధికారులు దాడులు నిర్వహించి 176 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ తెలిపారు. ప్రత్తిపాడు ఎస్ఈబీ స్టేషన్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిర్లంపూడి మండలం కిష్టవరం టోల్ గేట్ వద్ద సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన తనిఖీలు నిర్వహిస్తుండగా తుని నుంచి రాజమహేంద్రవరం వైపు వ్యాన్‌లో గంజాయిని అక్రమంగా తరలించడాన్ని గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లాకు చెందిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్ఈబీ సీఐ చిరంజీవి, ఎస్సై ఆశాలత పాల్గొన్నారు.



# తిరుపతిలో పొలిటికల్ రగడ!

## చిత్తూరు ఆరణి శ్రీనివాసులు గోబ్యాక్ అంటూ వెలిసిన హోర్డింగ్స్

**తిరుపతి,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన తిరుపతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక విషయంలో అటు టిడిపి, ఇటు జనసేన పార్టీల మధ్య కుదిరిన పొత్తుతో రాజకీయ రగడ మొదలైంది. తిరుపతి టిడిపికి టిక్కెట్ వస్తుందని భావించిన ఆ పార్టీ శ్రేణులు చివరకు వర్గపోరుతో అధిష్టానం జనసేన పార్టీకి కేటాయించింది. అయితే ఇక్కడ ఆ పార్టీకి సరైన అభ్యర్థి లేకపోయారు. ఈ నేపథ్యంలో మారిన సమీకరణలతో బలిజ సామాజిక వర్గానికి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేన తరుపన తిరుపతి టిక్కెట్ ఆశించి పవన్ సమక్షంలో కండువా కప్పుకున్నారు. అయితే తొలినుండి తిరుపతిలో టిడిపి శ్రేణులు బలంగా పనిచేస్తూ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైనా, ఆధిపత్యపోరుతో ఇక్కడ బలమైన బలిజ సామాజిక వర్గం అభ్యర్థినే నిలపాలని భావించారు. ఈదశలో తిరుపతిలో జనసేన పార్టీకి అభ్యర్థి లేకపోయారు. చిత్తూరు నుండి శ్రీనివాసులు తీసుకువచ్చి ఇక్కడ పోటీచేయించాలనేది ఆ పార్టీ నిర్ణయం. గురువారం రెండో విడత టిడిపి అభ్యర్థుల ప్రకటనలో కూడా తిరుపతి టిక్కెట్ ప్రకటించలేదు. ఈ దశలో స్థానికేతరుడైన శ్రీనివాసులును తిరుపతిలో పోటీచేయించడం మంచిది కాదని, ఆయనను అసలు ఇక్కడ రాకుండా తిరుపతిలో అనేక కూడళ్ళలో బలిజ వర్గానికి చెందిన టిడిపి, జనసేన నేతలు గోబ్యాక్ అంటూ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇప్పుడు తిరుపతి టిక్కెట్ స్థానికులకు ఎవరికి దక్కుతుందనేది మళ్ళీ మొదటికొచ్చింది. కాగా 1983 వ సంవత్సరం నుండి ఏకంగా టిడిపి, కాంగ్రెస్‌పార్టీల అభ్యర్థులే పోటీచేస్తూ వచ్చారు. 2012లో ఉప ఎన్నికల్లో వైసిపి తరపున ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పోటీచేసి గెలుపొందారు. ఇప్పటికే అధికార పార్టీనుండి పోటీలో సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కుమారుడు నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి పోటీ ఖరారైంది. ఈ నేపథ్యంలో తిరుపతిలో స్థానిక(లోకల్)స్థానికేతరులు(నాన్‌లోకల్)అనే విభేధాలు మొదలయ్యాయి. టిడిపి, జనసేన పార్టీల అధినేతలు తిరుపతి వాసుల ఆవేదన అర్థం చేసుకుని మనసు మార్చుకుంటారో లేక వ్యతిరేకవర్గంతో ముందుకు నడుస్తారనేది రెండు రోజుల్లో తెలిపోనుంది. గోబ్యాక్ హోర్డింగ్‌లు ఇరు పార్టీల్లో చిచ్చుపెట్టేస్థాయికి చేరాయి.




## నేడు కడపలో వైఎస్ వివేకా కుమార్తె సునీత ఆత్మీయ సమావేశం

### భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం ప్రకటించే అవకాశం

**కడప ప్రభాతవార్త బ్యూరో:** దివంగత నేత మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత నేడు కడపలోని జయరాజ్ గార్డెన్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. తన తండ్రి మరణించి నేటితో 5సంవత్సరాలు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకుని ఈసమావేశం నిర్వహిస్తుండటంతో ఈసమావేశానికి ఓ ప్రత్యేకత సంతరించుకుంది. ఈసమావేశంలో ఆమె తల్లి వైఎస్ సౌభాగ్యమ్మ, భర్త నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మేనమామ నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి తదితర కుటుంబ సభ్యులు హాజరు కాకున్నారు. అంతేకాకుండా కడప జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైఎస్ వివేకా అభిమానులు మరియు అనుచరులు అందరికి ఆహ్వానాలు పంపిన నేపత్యంలో ఈసమావేశానికి ఒక ప్రత్యేకత వచ్చినట్లు అయ్యింది. వివేకా మరణించి 5సంవత్సరాలు తరువాత ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుండటంరాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తన సోదరుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయవద్దు అంటూ ఇటీవలె ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో సునీత కోరిన విషయం అందరికి తెలిసిందే,. ఈనేపథ్యంలో నేడు జరిగే సమావేశానికి ప్రత్యేకత లేకపోలేదు. అంతేకాక ఈసమావేశంలోనే రాజకీయ రంగప్రవేశం చేస్తారని చేస్తే ఏపార్టీలోకి వెళ్తారో అని ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అన్న దానిపై చర్చకు తెరలేవనుంది. వైఎస్ షర్మిలతో కలిసి మెలసి ఉండటంతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లవచ్చనే చర్చ కూడా నడుస్తోంది. ఒకవేళ తెదేపాలోకి వెళ్లి పోటీ చేస్తారా లేకపోతే స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తారా అన్న సందేహం కూడా వీడనుంది. ఇప్పటికే అధికార పార్టీ తో తప్ప మిగిలిన పార్టీల పెద్దలతో సంప్రదింపులు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం,. కడప ఎంపీకి పోటీచేస్తారా లేక పులివెందుల అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తారా అన్నదానిపై ఎటువంటి స్పష్టత లేదు. ముఖ్యంగా వైకాపా నేతల్లో సునీత పోటీచేసే అంశంపై టెన్షన్ నెలకొని ఉంది. అయితే సునీత పోటీచేయడానికి అవకాశం లేదన్న విషయం కూడా వినిపిస్తోంది. అందుకు కారణం ఆమెకు అమెరికా పౌరసత్వం కలిగి ఉండటమే, ఇప్పటికే పౌరసత్వం రద్దుకోసం అమెరికాలో దరఖాస్తు చేసుకున్నట్లు మనరాష్ట్రంలో ఎన్నికల నోటిపికేషన్ సమయానికి పౌరసత్వం రద్దు అయితే ఆమె స్వయంగా బరిలోకి దిగనుంది.

ఒకవేళ రద్దు కాకపోతే ఆమె తల్లి సౌభాగ్యమ్మను పోటీలోకి నిలిపే అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ అంశాలకు నేడు జరిగేసమావేశం ఒక సమాధానం ఇవ్వనుంది. ఇన్ని సందేహాలలో ఈప్రత్యేక సమావేశంలో సునీత తన అనుచరులతో కలిసి తీసుకునే నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది.


వార్త

విజయమే అంతిమ లక్ష్యమూ కాదు,
అపజయం మరణమూ కాదు.
రెండింటి కంటే ముఖ్యమైంది ధైర్యం.

-డబ్ల్యు.ఎమర్సన్

# బెడిసికొడుతున్న దౌత్యబంధం!

ఏ దేశంతో అయినా ఉన్న దౌత్యబంధం తెగిపోయేందుకు చిన్నపాటి సమస్య పెనుముప్పుగా మారుతోంది. నిన్నమొన్నటివరకూ మిత్రులుగా ఉన్నదేశాలు నేడు బద్ధశత్రువులుగా మారిపోతున్నాయి. పొరుగుననే ఉన్న పాకిస్థాన్ ఎప్పటికీ కూడామనకు శత్రువుగానే కొనసాగుతోంది. ఇక దౌత్య, వాణిజ్యరంగాల పరంగా మిత్రులుగా ఉన్నదేశాలు సైతం ఇటీవలికాలంలో దౌత్యబంధానికి విడాకులిచ్చేస్తున్నాయి. ప్రస్తుతం ఉత్తర అమెరికా దేశం కెనడాపరంగా చూస్తే ఇదేకొనసాగుతోంది. ఆ దేశంలో భారత్ నిషేధించిన ఉగ్రవాద నాయకుడు హర్‌దీప్‌సింగ్ నిజ్జర్‌స్థావరంగా పనిచేయడం ఎంతో కాలంగా అతడిని రప్పించేందుకు భారత్ కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఏడాది క్రితమే గుర్తుతెలీని వ్యక్తులు అతడిని అతిసమీపం నుంచే కాల్చిచంపారు. ఈ సంఘటన అటుంచితే ఇప్పుడు నిజ్జర్ హత్య భారత్ కెనడా దేశాల బంధాన్ని దెబ్బతీస్తుందనే చెప్పాలి. ఖలిస్తానీ నేతహత్యలో భారత దర్యాప్తుసంస్థలు ఆదేశ భాషలో చెప్పాలంటేభారత ఏజెన్సీల హస్తంఉందని ఆదేశ పార్లమెంటు సాక్షిగాకెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో ప్రకటించేసారు. ఎలాంటి ఆధారాలున్నాయో చూపించాలని కొన్ని మిత్రదేశాలు కోరుతున్నా కెనడాకు మాత్రం అవేమీపట్టలేదు. ఇప్పటికీ అదేవైఖరితో కొనసాగుతోంది. అంతేకాకుండా ఆ దేశంలో రెచ్చిపోతున్న భారత్ నిషేధిత ఖలిస్తానీ వాదులను అరికట్టడంలోకూడా విఫలమవుతోంది. ఒకదశలో ఈ వాదాన్ని ఆదేశపాలకులే పెంచిపోషిస్తున్నారా అనేస్థాయిలో అక్కడ వీరిచేష్టలు కనిపిస్తున్నాయి. నిజ్జర్ హత్యపై కెనడా ప్రధాని చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత్ ఆధారాలు చూపించాలని,మరొక దేశ సార్వభౌమత్వాన్ని కించపరిచే హక్కు ఇతర దేశాలకులేదని వాదించింది.అయినా కూడా నిజ్జర్ హత్యలో భారత్‌ఏజెన్సీల పాత్రఉందంటూ కెనడా ప్రధాని అదేపనిగా పేర్కొంటుండటం చూస్తుంటే కావాలనే భారత్‌పై బురదచల్లుతున్నట్లుగా ఉంది.కెనడాకు అత్యంత మిత్రదేశంగా ఉన్న న్యూజిలాండ్ నిలదీసింది. భారత్‌పై చేసిన ఆరోపణలకు మీవద్ద ఆధారాలున్నాయా? అని ప్రశ్నించినా అందుకు బదులు చెప్పని కెనడా పాలకులు ఖలిస్తానీ వాదులను మాత్రం పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లుగానే కనిపిస్తోంది. రెండురోజుల క్రితమే భారత దౌత్య కార్యాలయం ఎదుట నిషేధిత ఖలిస్తానీవాదులు చేసిన నిరసన ప్రదర్శన ఇందుకు సాక్ష్యంగామారింది.బ్రిటిష్ కొలంబియాలోని ఒక గురుద్వారా వద్ద నిషేధిత ఖలిస్తానీ టైగర్ ఫోర్స్ చీఫ్, మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదనేతగా ఉన్న నిజ్జర్‌ను గుర్తుతెలీని దుండగులు హత్యచేసారు. దీనిపై కెనడా ప్రధాని చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయికూడా. అంతేకాకుండా భారత దౌత్యవేత్తను కెనడా బహిష్కరించింది. అందుకుప్రతిగా భారత్‌సైతం మనదేశంలోని కెనడా దౌత్యవేత్తలందరినీ రెండురోజుల్లో విడిచివెళ్లిపోవాలని, దౌత్య సిబ్బందితోసహా అందరూ దేశం వీడివెళ్లిపోవాలని ఆదేశించింది. పరిమితికి మించిన సిబ్బంది ఉండటంతోపాటు వారంతా భారత అంతర్గత వ్యవహారాల్లో మితిమీరిన జోక్యంచేసుకుంటున్నారని భారత విదేశాంగశాఖ చురకలు వేసింది. అందుకే బహిష్కరణ వేటు వేయకతప్పలేదని అంతర్జాతీయ సమాజానికి వివరణ కూడా ఇచ్చుకుంది. అంతేకాకుండా ఫైవ్ ఐస్‌పేరిట ఉన్నఅమెరికా, బ్రిటన్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా,న్యూజిలాండ్ దేశాల సమిష్టి నిఘావ్యవస్థలో ఒకదేశం నిజ్జర్ హత్యపై భారత ఏజెంట్ల పాత్ర గురించి కెనడాకు సమాచారం ఇచ్చిందన్న తాజా వార్తలు రెండుదేశాలమధ్య దౌత్యబంధాన్ని మరింత దెబ్బతీసిందనే చెప్పాలి. అందువల్లనే ఇప్పుడు రెండు దేశాలకు మిత్రదేశంగా ఉన్న న్యూజిలాండ్ జోక్యంచేసుకుంది. ఆధారాలు చూపించాలన్న ప్రశ్నలకు ఎలాంటి జవాబులులేవు. కేవలం గుడ్డకాల్చి నెత్తినవేసిన చందంగా కెనడా వైఖరి కొనసాగుతున్నది.అంతేకాకుండా భారత్‌కు వ్యతిరేకంగా కెనడా గడ్డపై జరుగుతున్న నిరసన ఆందోళనలను కట్టడి చేయలేని స్థితిలోఉంది. ఇందుకు ప్రభుత్వంపై ఖలిస్తానీల పెత్తనం పెరిగిందా అన్నప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. సాక్షాత్తూ భారత రాయబార కార్యాలయం ఎదుటచేస్తున్న నిరసన ప్రదర్శనలనుసైతం నిలువరించలేని స్థితిలోకెనడా ప్రభుత్వం ఉందంటే భారత్‌పై విషం చిమ్ముతుందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. సహజంగానే కెనడాలో ఖలిస్తానీ వాదులు ఎక్కువ మంది ఉన్నట్లు భారత్ నిఘావేగులు ఎప్పటి నుంచో దృష్టిసారించారు. ప్రభుత్వానికి సమగ్ర నివేదికలు కూడాఇచ్చారు.అందుకు తగినట్లే నిజ్జర్ గతంలో చేసిన హెచ్చరికలు కూడా ఉన్నాయి.భారత్‌కు వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నట్లు భారతవేగులు సమాచారం సేకరించారు. వీటన్నింటినీ కలగలిపిభారత్‌కు అప్పగించాలన్న విజ్ఞప్తినికూడా కెనడా పెడచెవినపెట్టింది. అంతేకాకుండా నేరుగా నిజ్జర్ హత్య భారత దర్యాప్తు సంస్థలపనే అంటూ అక్కసువెళ్లగక్కింది. ఇదేమీసాదాసీదా వ్యక్తులు చేసిన ఆరోపణకాదు.సాక్షాత్తూ ఒకదేశ ప్రధాని చేసిన వ్యాఖ్యలు. కాబట్టే ప్రపంచదేశాలు ఇప్పుడు కెనడా ప్రధాని వ్యాఖ్యలను పరిగణనలోనికి తీసుకుని ఆధారాలు కోరుతున్నాయి. ఏదిఎలా ఉన్నా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధం మరింతగా మెరుగుపడాలంటే సునిశిత సమస్యలపై సంయమనంతో వ్యవహరించాల్సి నఅవసరం ఎంతైనా ఉంది. అలా కాకుండా బయటి నిఘాశక్తులు సమాచారం ఇచ్చాయని పేర్కొంటూ ఒకదేశంపై ముందూ వెనుకా చూడకుండా బురదచల్లే వ్యాఖ్యలు చేయడంఅనేది ఆదేశ తొందరపాటు చర్యలు గానే భావించాల్సి ఉంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. దెబ్బతింటున్నదౌత్య బంధాన్ని చక్కదిద్దుకోకపోతే ఏదేశ ప్రతిష్టఅయినా అంతర్జాతీయ వేదికపై మసకబారుతుందని నిస్సందేహంగా అంగీకరించాల్సి న విషయం.



ఇతరులలో మంచిని చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.

సోక్రటీస్



ఆత్మవిశ్వాసంతో కృషి చేసే మనిషి అందుకోలేని శిఖరాలు ఉండవు.

ఆస్కార్ వైల్డ్

# ప్రజావాక్కు



## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

వేసవిలో ఉష్ణోగ్రతలు అత్యంత తీవ్రంగా ఉండే అవకాశం ఉందంటూ వస్తున్న హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎల్-నినో కారణంగా ఆర్థిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతోపాటు,వడగాల్పుల ఉధృతి నెలల తరబడి కొనసాగేఅవకాశం ఉందన్నసదరు హెచ్చరికల పట్ల ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతోపాటు,దక్షిణ భారతదేశంలోని అనేకరాష్ట్రాల ఉష్ణోగ్రతల్లో గణనీయమైన పెరుగుదల కనబడుతూ కొన్ని ప్రాంతాలలో గరిష్ట 40 సెల్సియస్ డిగ్రీలకు చేరుకున్నట్లు, వడగాల్పులు కూడా వీస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అన్ని రంగాల్లోనూ అవసరమైన ముందస్తు ప్రణాళికలు ప్రభుత్వాలు ముందస్తుగా సిద్ధంచేసుకోవాలి. తాగునీటి నుండి పశుగ్రాసం సరఫరావరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. ఉపాధి హామీపథకంలో భాగంగా పనిచేసే కూలీలపై ప్రత్యేక దృష్టిసారించాలి. రోడ్డు పక్కన బతుకులీడ్చే వారిని ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ముప్పును అరికట్టండి

గ్రామాలు, పట్టణాలు, నగరాలు ఎక్కడ చూసినా రోడ్లకు ఇరవైపులా ప్లాస్టిక్‌వ్యర్థాలు పెద్దఎత్తున దర్శనమిస్తున్నాయి. పర్యావరణానికి ఇవి చేస్తున్న హాని అంతా ఇంతా కాదు. రోజురోజుకు వాతావరణంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటానికిఎక్కడికక్కడ పేచ్చరిల్లుతున్న ప్లాస్టిక్‌వ్యర్థాలే కారణం. ప్లాస్టిక్ వ్యర్థాల మీద ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సమరాన్ని ప్రకటించాలి. ప్లాస్టిక్ కవర్లు, పెట్టెలు, ప్యాకింగ్ వంటి వాటిని నియంత్రించడానికి గట్టి చర్యలు చేపట్టాలి. పనికిరాని ప్లాస్టిక్ వస్తువుల పునర్వినియోగంపైప్రజల్లో అవగాహనపెంచడానికి అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## బిటి రోడ్లు వేయాలి

జోగుళాంబ గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలా మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టి రోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు.అలాగే ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామీణ రోడ్లను బిటి రోడ్డులుగా మార్చాలి.

-అరుణ్, జోగుళాంబ, గద్వాల జిల్లా

## ఎగుమతులు పెంచాలి

భారత దేశపు విదేశాంగవిధానంలో మరో కులికితురాయ్ చేరింది. ఎకనామిక్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో ట్రేడ్ అండ్ పార్టనర్ షిప్‌అగ్రిమెంట్ కుదరడంద్వారా అసోసియేషన్‌లోని స్విట్జర్లాండ్, ఐస్లాండ్, నార్వే లిచిన్ స్టిన్ లాంటి దేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్యం కుదరడం మన దేశపు ఎగుమతులు పెంచుకునే వెసులుబాటు ఉంటుంది అంతమాత్రమే కాదు భారత దేశం ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులు, చేనేత పరిశ్రమ ఎగుమతులు చేసేలా ప్రోత్సహించాలి. అంత మాత్రమే కాదు ఎట్టి పరిస్థితిలోను పంటల ఎగుమతులపై నిర్బంధం విధించరాదు. దేశంలో అతిపెద్ద రెండవ పరిశ్రమ అయిన చేనేత పరిశ్రమ మళ్లీ గాడిలో పడుతుంది. మహారాష్ట్ర, తెలంగాణ వంటి రాష్ట్రాలు కాటన్‌హబ్‌లుగా మారే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

## పౌరసత్వ సవరణ చట్టం

భారత విభజన మతపరంగానే ముస్లిమ్ కారణంగా అమానవీయంగా అశాస్త్రీయంగా జరిగింది. పాకిస్థాన్,బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌లు ఉండిపోయాయి. ముస్లిం మేధావులు నివారించినా విభజనజరిగిపోయింది.నాటి నుండిపై మూడు దేశాలు ముస్లిం పాలకులు ఆ దేశాలలో నివసించే హిందువులను మానవత్వంలో ఆదరించకపోవడంతో శరణార్థులుగా భారత్ చేరుకున్న వారికి పౌరసత్వం ఇవ్వడం తప్పవుతుందా. ఇకనైనా అందరూ మానవత్వం, వివేకం ప్రదర్శించి ప్రవర్తించాలి. వారు మారకపోతే భారత్ లౌకికరాజ్యం అనే బ్రాండ్‌ను వదలాల్సి వస్తుంది.

-డా॥ రావెల్ల వెంకటరామారావు, ఖమ్మం

## పెరుగుతున్న అవినీతి

తెలంగాణలో నేటి ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఆకర్షించిన వార్తలలో హెచ్‌యండిఏ అధికారి ఇంట వేల కోట్ల ఆస్తులు, ఓ అధికారిణి ఇంటబంగారు దుకాణం అన్నవి ప్రధానమైనవి. అంతలేసి ఆస్తులు జమఅవుతున్నవేళ ప్రజలకు న్యాయం చేయడానికి ఏర్పడిన ప్రజాప్రభుత్వాల పాత్ర గురించిన ఆలోచన సహజంగానే వస్తుంది.నాలుగు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చి తమిళనాడు దివంగత నేత్రి నగలు పట్టుకెళ్లమని కోర్టు ఆదేశించిన వార్త కూడా పత్రికల్లో చూశాం. తెలంగాణలో కబ్జా చేసిన భూములలో భవనాలు కూల్చివేత దశకు వచ్చిన వేళ, తమను గెలిపించిన జనంతో ప్రమేయం లేకుండా ప్రభుత్వ పక్షానికి జై కొట్టగలనేతలతో ఎంతవరకో అంత వరకే ఉండాలి.

-వి.ఆర్.ఆర్.రాజు, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పెరుగుతున్న నిరుద్యోగాన్ని నియంత్రించడమెలా?

*స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5వస్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను వచ్చే24ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా ప్రపం చంలో 3వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పు కొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏమేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న.*



ఎన్.సీతారామయ్య

ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నా ఉరుముతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేకపోతున్నాయి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తవుతుంది. స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5వస్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను వచ్చే24ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా ప్రపంచంలో 3వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పుకొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏమేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న.నిరుద్యోగసమస్య తీవ్ర దృష్ట్యాపాలస్తీనా వివాదంలో ఇస్లామిక్ దేశాలతో పోరాడుతున్న ఇజ్రాయెల్ దేశంలో వివిధ రంగాలలో ముఖ్యంగా నిర్మాణ రంగంలోకి పని చేయడానికి భారత యువత ఎగబడటం చూస్తే నిరుద్యోగ పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. ఇజ్రాయెల్ నిర్మాణ రంగంలో పని చేయడానికి 10వేల మందికిపైగా ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్లు,కార్పెంటర్లు, పెయింటర్ల వంటి వివిధ వృత్తులవారు అవసరం కాగా, ఆ పనుల్లో చేరడానికి తొలుత 25 కోట్ల జనాభా గల అతిపెద్ద రాష్ట్రం యుపి, హర్యానా యువకులు ఎగబడ్డారు. కాగా ఇజ్రాయెల్‌తో స్నేహ సుహృద్భావ సంబంధాలు నెరపుతున్న ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం చొరవ తీసుకుని బిజెపి ఏలుబడిలోని యుపి,హర్యానాలో కార్మికుల రిక్రూట్‌మెంట్‌లో ఇజ్రాయెల్‌కు తమ సహకారాన్ని అందించింది. పాలస్తీనా సంఘర్షణలో ఇస్లామిక్ దేశాలు, ఇజ్రాయెల్ పరస్పరం బాంబు క్షిపణి దాడులకు దిగడంతో అక్కడ బీతావాహ పరిస్థితులు నెలకొన్నా అక్కడ పనిచేయడానికి మన నిరుద్యోగ యువత పోటీపడుతున్నది. ఒక్కో ఉద్యోగికి నెలకు రూ.1.40 లక్షల జీతం, రూ. 4వేల వరకు బోనస్ ఇస్తామని ప్రకటించడంతో ఎంపిక జరుగుతున్న చోట్ల తొక్కిసలాట జరుగుతున్నది. ఆకలితో మరణించడం కంటే పనిచేస్తూ ప్రాణాలు పోగొట్టుకోవడానికి యువత సిద్ధపడటం నిరుద్యోగ తీవ్రతకు నిదర్శనం. వివిధ దేశాలలో నైపుణ్యం, పాక్షిక నైపుణ్యం గల కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండటంతో బతుకు కోసం ఆ దేశాలకు తరలి వెళ్లడానికి యువత పోటీపడుతున్నారు. ఇప్పటికీ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు గల్ఫ్,తదితర దేశాలలో పనిచేస్తూ తమ కుటుంబాలకు వేలకోట్ల రూపాయలు పంపుతున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలులేకే యువత విదేశాల బాటపడుతున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కన్సల్టెన్సీలకు వేలకొద్దీ డబ్బు చెల్లించి మన యువత విదేశాలకు తరలి వెళుతున్నారు. ధనదాహంతో కొన్ని కన్సల్టెన్సీలు అవకాశాలులేని దేశాలకు కూడా యువతను పంపడం, అక్కడికి చేరాక వారు అష్టకష్టాలు పడటం తెలిసిందే. కెనడా, అమెరికా వంటి దేశాలకు వెళ్లిన





వారికి సైతం తగిన ఉద్యోగాలు లభించక అర్థాకలితో అలమటిస్తూ అప్పుల పాలై మళ్లీ స్వస్థలాలకు తిరిగి వస్తున్న వారు గణనీయంగా ఉన్నారు. 2022 అక్టోబరు 2023 సెప్టెంబర్ మధ్య అమెరికాలో అక్రమంగా ప్రవేశించిన 96,917మందిని గుర్తించి పట్టుకున్నట్లు అమెరికన్ కస్టమ్స్, సరిహద్దు భద్రతాదళం గణాంకాలు ఘోషిస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నా ఇది ఉద్యోగ, ఉపాధి కల్పించలేని అభివృద్ధిగా మిగిలిపోతున్నది. 2024-25లో మనదేశం 7.3 శాతం అభివృద్ధి సాధించగలదని ఇటీవల తాత్కాలిక బడ్జెట్ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కోట్లాది యువతకు,శ్రామికులకు ఉద్యోగ, జీవనోపాధి అవకాశాలు కల్పించలేనిదిగా నిలవనుంది. నిరుపేదలు ఏ పని దొరికితే, ఆ పనికి వెళుతూ జీవితాలు వెళ్లదీస్తున్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత మాత్రం తమ అర్హతలకు అనుగుణమైన ఉద్యోగాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. పనిచేసే వయసుగల యువతకు తగిన ఉపాధి అవకాశాలు లభించకపోతే అదివారిలో నైరాశ్యానికి, అశాంతికి దారితీసే ప్రమాదముంది. భారత ప్రభుత్వం రెండేళ్ల క్రితం సైన్యంలో చేరదలచిన యువతకు అగ్నిపథ్‌పథకాన్ని ప్రకటించగావేలాది మంది యువత ముందుకొచ్చారు. మామూలు సైన్యంలో ఇచ్చే జీతభత్యాలు, పింఛను వీరికిరావు. అగ్నిపథ్‌లో శిక్షణ పొందినవారు ఐదేళ్ల తర్వాత పరిశ్రమల వారికి రక్షకులుగా పనిచేయాల్సి ఉంటుంది. రైల్వే ఉద్యోగాల కోసం యువత ఎగబడడంతో అది హింసాకాండకు దారితీసింది.ఆరేళ్ల క్రితం 35వేల ఉద్యోగాలకోసం ప్రకటన రాగా కోటి మంది దరఖాస్తు చేశారు. నియామకాల్లో అవినీతి జరిగి ఆందోళనలకు దారితీసింది.ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 368 బంట్రోతు ఉద్యోగాలకు ప్రకటన చేయగా పిహెచ్‌డిలు, పోస్టు గ్రాడ్యుయేట్లు సహా 23లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి.దేశంలో మొత్తం నిరుద్యోగిత రేటు 6.6 శాతం. నగరాలు,పట్టణాలలో 15-19 ఏళ్ల ఉద్యోగార్థుల రేటు అంతకు మూడు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు 2023 జులై సెప్టెంబర్ గణాంకాలు ఘోషిస్తున్నాయి. నిరుద్యోగ సైన్యం నానాటికీ పెరిగిపోతుండడం అనేకసమస్యలకు దారితీస్తున్నది. ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించినా కొన్ని అసంఘటిత రంగంలో పట్టణాలు,నగరాల్లో అసంఘటిత రంగంలో రోజువారీ కూలీ పనులే ఎక్కువ, మహిళలు అధికం. 2019-20లో 22 శాతంగా ఉన్న ఈ పనులు 2022-23లో 24 శాతానికి పెరిగినట్లు పరిశీలనలో తేలింది. భారత ప్రభుత్వంలో మంజూరైన పోస్టులు 40లక్షలు కాగా, ప్రస్తుతం 30 లక్షల ఉద్యోగులే పనిచేస్తున్నారు. సివిల్ సర్వీసులలో 1,365 ఐఎఎస్, 703 ఐపిఎస్, 1042 ఇండియన్ ఫారెస్ట్ పోస్టులు, ఐఆర్‌ఎస్ పోస్టులు 301 ఖాళీగా ఉన్నాయి. హోంశాఖలో 1,14,245, సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్, ఢిల్లీ పోలీసు శాఖలలో గ్రూప్ ఎ పోస్టులు 3,075,గ్రూప్ బి పోస్టులు 15,861 పోస్టులు, గ్రూప్ సిలో 95,309 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.రైల్వేలో 2.63 లక్షల పోస్టులు ఖాళీగా ఉండగా, ఇటీవల పలు దఫాలుగా 1.39 లక్షల పోస్టులు భర్తీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 8 లక్షల ఉద్యోగులు ఉన్నారు. వారిలో 5.6 లక్షల రెగ్యులర్, 1.3 లక్షల మంది గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్నారు. రెండు లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్నారు. బీహార్, రాజస్థాన్, జార్ఖండ్, ఢిల్లీ రాష్ట్రాలలో నిరుద్యోగులు అధికం. కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలు ఖాళీలు భర్తీ చేస్తే నిరుద్యోగులకు కొంతైనా ఊరట కలుగుతుంది. నైపుణ్యశిక్షణ ఇచ్చి ప్రైవేట్ రంగంలో ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తే మరికొన్ని వేల మందికి ఉపాధి లభిస్తుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా సత్వర చర్యలు చేపట్టాలి. ●

# మూడు పార్టీల పొత్తుతో చరిత్ర పునరావృతం!

తిప్పినేని రామదాసప్ప నాయుడు

ఆంధ్రప్రదేశ్ 2014 చరిత్ర పునరావృతమవుతున్నది. ఆ ఎన్నికలలో బిజెపి, జనసేన, టిడిపి, కలిసి ఒక కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. ఆ కూటమి వై.యస్.ఆర్.సి.పిని ఓడించి అప్పుడు అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికలలో జనసేన పార్టీ తరపున ఎవరినీ పోటీకి దింపలేదు. ఆపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ టిడిపి, బిజెపి అభ్యర్థులు గెలవడానికి పూర్తిగా మద్దతు ఇచ్చి మనస్ఫూర్తిగా ప్రచారం చేశారు. కాలక్రమేణా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకపోవడమేగాక విడిపోయిన రాష్ట్రానికి అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని టిడిపి, యన్.డి.ఏ కూటమి నుంచి వైదొలగింది. అదే సమయంలో రాజధాని భూముల విషయంలో ఇతరాత్ర కొన్ని అంశాలలో టిడిపికి, జనసేనకు అభిప్రాయ బేధాలు వచ్చాయి. నాలుగుసంవత్సరాలు కలిసి పనిచేసిన మూడుపార్టీలు 2018లో విడిపోయాయి.ప్రత్యేకహోదా విషయంలో కేంద్రం మొండిచెయ్యి చూపినందుకు అటు బిజెపి మీద, రాష్ట్రంలో తెలుగు తమ్ముళ్లు అనుసరిస్తున్న అవినీతి కార్యక్రమాలకు విసుగు చెందిన పవన్‌కళ్యాణ్ రెండు పార్టీలను ఉతికేశాడు. సిపిఐ, సిపిఐ(యం) పార్టీలను ఇతర కొన్ని సంస్థలను కూడకట్టుకొని జనసేన పార్టీ 2019 ఎన్నికలలో పోటీ చేసింది. ఓట్లను చీల్చింది, సీట్లను రాబట్టుకోలేకపోయింది. ఒక ఎమ్మెల్యే సీటును మాత్రమే దక్కించుకోగలిగింది. అనేక అంశాలు కలిసి రావడం




తో 2019 ఎన్నికలలో వై.యస్.ఆర్.సి.పి ఘనవిజయం సాధించింది. అయితే రాష్ట్రప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా తయారైంది. వైయస్‌ఆర్‌సిపి పాలకులు ఆర్థికంగా పాతుకుపోవడంతో ప్రభుత్వ వ్యతిరేకఓట్లు చీలిపోకూడదు అని మొదట పవన్‌కళ్యాణ్ భావించారు. విజ్ఞతతో వ్యవహరించి సాధ్యాసాధ్యాలను గుర్తించి బలమైన క్యాడర్ పార్టీ అయిన టిడిపితో పొత్తు కోసం ముందుకు వచ్చారు. వైయస్‌ఆర్‌సిపి ప్రభుత్వం వచ్చిన యేడాది కాలానికే జనసేన బిజెపితోపొత్తు పెట్టుకొని ముందుకుసాగింది. బలవంతుడైనటు వంటి వై.యస్. జగన్మోహన్ రెడ్డిని దించడానికి టిడిపి జనసేన, బిజెపిలు పొత్తు పెట్టుకోవాలంటూ అనేకసార్లు పవన్ కళ్యాణ్ జాతీయస్థాయి బిజెపి పెద్దలకు చెబుతూ వచ్చా రు. కేంద్రప్రభుత్వ పెద్దలు కూడా తమ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ద్వారా నివేదికలు తెప్పించుకొని జగన్‌కు పడిపోయిన గ్రాఫ్‌ను గుర్తించారు. మళ్లీ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యే సూచనలు కన్పిస్తుండడంతో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కూడా దూరదృష్టితో భవిష్యత్ అవసరాల కోసం బిజెపితో పొత్తుకు సైఅన్నారు.మొత్తంమీద ఈ మూడు పార్టీల కలయిక ద్వారా మళ్లీ ఈ 2024లో నాటి2014 చరిత్ర పునరావృతం కాబోతున్న మాటవాస్తవం.ఏపి ప్రజలచూపు మార్పు వైపు అనేవిధంగా పరిస్థితులు మారినందున నేటి అరాచక పాలన, అవినీతి పాలన, విధ్వంసాల పాలనకు ప్రజలు స్వస్తి చెబుతూ ప్రజాపాలన కోసం 'సిద్ధం' అయ్యారు. ●

# వినియోగదారుల హక్కుల సాధనలో ఆధునిక పరిజ్ఞానం

మోటె చిరంజీవి

మనం కొనే చాలా వస్తువులకు రసీదులు ఉండవు. ఒకవేళ ఉన్నా మనం వాటిని అలా చూసి ఇలా పడేస్తాం. అయితే ఈ చిన్న కాగితం ముక్క చాలా పవర్‌ఫుల్ అన్న విషయం చాలా మందికి తెలియదు. ఓ వినియోగదారులుగా మీ హక్కులను రక్షించే శక్తి ఈ రసీదులకు ఉంటుంది. వస్తువులను కొని ఇంటికెళ్లి చూసుకునే సరికి అది నకిలీది అని తెలినా ఏమీచేయలేని పరిస్థితి. మనలో చాలా మంది సాధారణంగా డబ్బు ఇచ్చిపొందే సేవ లేదా వస్తువులో ఎలాంటి లోపంలేకుండా పొందే హక్కు వినియోగదారులకు ఉంటుంది. ఈ మధ్య ఆన్లైన్‌లో షాపింగ్ ఎక్కువైపోయింది. బుక్ చేసినటువంటి ఆర్డర్ ఇంటికి వచ్చినప్పుడు మనం అందుబాటులో ఉండొచ్చు. ఉండకపోవచ్చు. దాన్ని మన పక్కింటి వారికి ఇవ్వమని చెప్తాము. అలా కూడా కొంత ఇబ్బంది జరుగుతుంది. వినియోగదారులకు వారికి ఉన్న హక్కులపై అవగాహన చాలా తక్కువ. మార్కెట్ విస్తరణ పెరిగింది. దాదాపు అన్ని నిత్యావసర వస్తువులను, సేవను కొనుగోలు చేయాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మోసాలు జరిగిన సందర్భాల్లో వినియోగదారులు న్యాయపోరాటం చేసి తమ హక్కులను కాపాడుకోవాలి. ఇది జరగాలంటే అసలు వాళ్ల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి. అమ్మకందారుల నుంచి ఏదైనా వస్తువు కొన్నప్పుడు అది నాసిరకం అని తేలితే వారిపై న్యాయపోరాటం చేయడమే వినియోగదారులకు ఉన్నహక్కు.ఈ పోరాటంలోఅమ్మకందారుడు లేదా ఉత్పత్తిదారుడి నుంచి నష్ట పరిహారం పొందే హక్కు ఉంటుంది. దాని కంటే ముందు కొనే వస్తువుల్లో లేదా సేవల్లో నాణ్యత, స్వచ్ఛత, ధర వంటివి ఎలా ఉండాలనే సమాచారాన్ని వినియోగదారులు ముందుగా తెలుసుకోవాలి.ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 15న నిర్వహించబడుతుంది. వినియోగదారులకు వస్తువుల నాణ్యత, సామర్థ్యం,స్వచ్ఛత, ధర,ప్రమాణాలకు సంబంధించిన సమాచారాన్ని అందించడం కోసం ఈ దినోత్సవం జరపబడుతుంది. 1962మార్చి 15 అమెరికా దిగువ సభలో వినియోగదారు హక్కుల బిల్లును ప్రతిపాదించగా అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెనడి అమెరికా ప్రజలకు మొదటిసారిగా నాలుగు వినియోగదారుల హక్కులు ప్రకటించారు. 1982లో అంతర్జాతీయ వినియోగదారుల సంఘం ప్రాంతీయ సంచాలకుడైన అన్వర్ ఫజల్ మార్చి 15తేదీని ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించగా, ప్రపంచవ్యాప్తంగా 1983 మార్చి 15నుండి ఈ దినోత్సవం నిర్వహించబడుతుంది. 1989 మార్చి 15న భారత ప్రభుత్వం వినియోగదారుల దినోత్సవాన్ని ప్రకటించింది. వినియోగదారులు వారి అవసరాలకోసం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి మేధస్సు అనేది ప్రతి సంవత్సరం మార్చి 15న జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో వ్యక్తపరుస్తారు. 2024 థీమ్ కృత్రిమ మేధస్సు ఎక్కువగా ఉత్పత్తులు, సేవలను రూపొందిస్తున్నందున, వినియోగదారు హక్కులను గౌరవించే నైతికత కోసం ఈ థీమ్‌ను ఉపయోగిస్తారు. వినియోగదారుల రక్షణ కోసం కృత్రిమ మేధస్సును ఏ విధంగా ఉపయోగించాలి అనే అంశాన్ని ఈ సంవత్సరంలో తీసు



కొని, వినియోగదారుల కోసం న్యాయమైన, బాధ్యతాయుతమైన మేధస్సుతో పనిచేయాలనే థీమ్‌ను 2024 వినియోగదారుల దినోత్సవం సందర్భంగా తీసుకోవడం జరిగింది. వినియోగదారుల హక్కులు, వినియోగదారుల రక్షణ, సాధికారతపై ప్రపంచ అవగాహన పెంచుతుంది. 100కి పైగా దేశాలలో 200 మంది వినియోగదారులు న్యాయవాద సభ్యులతో, ఈ ప్రపంచ సహకార దినోత్సవాన్ని సమన్వయం చేసుకోవడంలో కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ పని చేస్తుంది. గత సంవత్సరం,క్లీన్ ఎనర్జీకి పరివర్తనలో వినియోగదారులను రక్షించడానికి, ఎనర్జీలీడర్‌లను ఒకచోట చేర్చారు.2022లో, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది వినియోగదారులకు సరసమైన డిజిటల్ ఫైనాన్స్‌కోసం పిలుపు నిచ్చింది.ఈ సంవత్సరం,కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ప్రపంచ వినియోగదారుల హక్కులదినోత్సవం 2024కి థీమ్‌గా'వినియోగదారుల కోసం సరసమైన, బాధ్యతాయుతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఎంపిక చేసింది. ఉత్పాదక ఏఐలో పురోగతి డిజిటల్ ప్రపంచాన్ని తుఫానుగా తీసుకుంది. పని చేసే విధానం, కమ్యూనికేట్ చేయడం, సమాచారాన్ని సేకరించడం, మరెన్నో విషయాలలో ప్రజల జీవితాలపై అపారమైన ప్రభావం చూపేలా సాంకేతికత సెట్ చేయబడింది. ఇది వినియోగదారుల భద్రత, డిజిటల్ ఫెయిర్‌నెస్‌పై కూడా తీవ్రమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. తప్పుడు సమాచారం, గోప్యతా ఉల్లంఘనలు, వివక్షతతో కూడిన పద్ధతులు ఆందోళనలు, అలాగే ఏఐ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లు తప్పుడు సమాచారాన్ని ఎలా వ్యాప్తిచేయగలవు, వాటిని నివారించడానికి ఏం చేయాలి అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. న్యాయమైన, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సుకోసం, ఇతర సమస్యలను పరిష్కరించడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ప్రతి సంవత్సరం మార్చి 15న జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంఅంతిమ లక్ష్యం వినియోగదారులకు సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడానికి, అవసరమైన మొత్తం సమాచారాన్ని కలిగి ఉండేలా చూడడం. ఈ రోజు చరిత్ర ఆసక్తికరమైనది. కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ఏటా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏర్పాటు చేసి నిర్వహిస్తుంది. కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ అనేది 1960లో స్థాపించబడిన వినియోగదారుల సంస్థల ప్రపంచ సమాఖ్య, ఈ సంస్థ వినియోగదారుల కోసం స్వతంత్ర, ప్రభావవంతమైన వాయిస్‌గా స్థాపించబడింది. వినియోగదారుల అనుభవాలను అర్థం చేసుకోవడానికి సోషల్ మీడియా ప్రచారం ద్వారా జనరేటివ్ ఏఐ చాట్‌బాట్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలి. వినియోగదారుల విశ్వాసానికి పునాదిని నిర్మించాలి. హానికరమైన పద్ధతులను తగ్గించడానికి, విధానపరమైన నిర్ణయాలు ఎక్కడ అవసరమో గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలి. వస్తువు ఉపయోగించడానికి తగ్గట్టుగా లేకపోయినా, ఆస్తి, ప్రాణనష్టం కలిగించే విధంగా ఉన్నా ఆ వస్తువు అమ్మినవారిపై ఫిర్యాదు చేసి తమహక్కు కాపాడుకోవడమే వినియోగదారుల హక్కుల్లో ఉండే మొదటి అంశం. వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాన్ని 1986లో భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా అది 1987డిసెంబర్‌లో దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. వినియోగదారులు ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదుచేసే అవకాశాన్ని కల్పించారు. ఫిర్యాదును 48గంటల్లో స్వీకరించి వాటిని నెలరోజుల్లో పరిష్కరించే విధంగా సూచనలు చేశారు.వీలైతే ఫాస్ట్‌ట్రాక్ ప్రాతిపదికన ఫిర్యాదులనుపరిష్కరించే కీలకసంస్కరణలు సూచించారు.వస్తువు ఉత్పత్తి చేసే కంపెనీలు,వాటిపై జవాబుదారీతనం ఉండే విధంగా చట్టంలో అనేకఅంశాలనుజోడించారు. వినియోగదారులకు ఉండే హక్కులు,వాటిని పరిష్కరించుకునే మార్గాలను స్పష్టంగా పేర్కొన్నారు.వస్తువు కొన్నచోటే కేసు వేయాల్సి న అవసరం లేకుండా ఎక్కడైనా వేసే అవకాశం కల్పించారు. ఇలా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వినియోగదారుల హక్కులను సాధించే దిశగా డిజిటల్ వ్యవస్థ, సోషల్ మీడియా, కొత్త కొత్త సాఫ్ట్‌వేర్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.వీటి ద్వారానే వినియోగదారుల కేసులను త్వరగాపరిష్కరించడం జరుగుతుంది. ●

# నరసరావుపేటలో రూ.24 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి - ఇళ్ళ పట్టాల పంపిణీ

నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త : పట్టణంలోని 15, 17 వార్డులకు సంబంధించి లబ్దిదారులకు ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడా లేని విధంగా కేవలం రెండు వార్డులకు రూ.24 కోట్ల నిధులను ఖర్చు



చేయడం జరిగిందన్నారు. రెండు వార్డుల్లో 232 మందికి ఇళ్ళ పట్టాలను అందజేశామన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇళ్ళ పట్టాలను అందించిన ఘనత సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం రూ.26 వేల కోట్లను రుణమాఫీ కింద నేరుగా వారి ఖాతాలలోకి జమ చేశామన్నారు. మైనార్టీలకు మేలు చేసేందుకు ఎంతదూరమైనా వెళ్తామన్నారు. వారం రోజుల్లో జామియా మసీదు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. 72 షాపులను నిర్మించి గతంలో ఉన్నవారికి కేటాయిస్తామన్నారు. మసీదు నిర్మాణానికి గతంలో రూ.10 లక్షలు, రెండు రోజుల క్రితం రూ.5 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణంలో 157 ఎకరాలను 7170 మందికి ఇళ్ళ పట్టాల కింద అందజేశామని ఆయన వివరించారు. అదే విధంగా చేయూత, ఆసరా, చేదోడు, అమ్మఒడి వంటి ఎన్నో పథకాలు 15,17 వార్డుల్లో లబ్దిదారులకు అందించామన్నారు. బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన మైనార్టీలకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లను తొలగించే కుట్ర చేస్తున్నాయని, మైనార్టీలు అప్రమత్తంగా ఉండి ఆ పార్టీలను ఓడించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి శరత్‌బాబుకు బెయిల్ మంజూరు

చిలకలూరిపేట,మార్చి14,ప్రభాతవార్త: ప్రత్తిపాటి కుమారుడు శరత్‌బాబును వైసిపి ప్రభుత్వం అక్రమంగా కేసుపెట్టి అరెస్ట్‌చేసి జైలులో ఉంచారు. గత12 రోజులుగా శరత్‌బాబు విజయవాడ జిల్లా జైలులో ఉన్నారు. శరత్‌బాబును పోలీస్ కస్టడికి ఇవ్వమని కోర్టులో ప్రభుత్వం తరుపున అడిగినా కోర్టు



దానికి అంగీకరించలేదు. కాగా గురువారం శరత్‌బాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ విషయం తెలిసిన వెంటనే చిలకలూరిపేట నుండి విజయవాడకు ప్రత్తిపాటితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు భారీ సంఖ్యలో జైలు వద్దకు చేరుకున్నారు. శరత్‌బాబు బయటకు రాగానే తండ్రి ప్రత్తిపాటి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. తెలుగుయువత నాయకులు శరత్‌బాబుకు పూలదండలు వేసి భుజంమీద ఎత్తుకొని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలుగు మహిళా నాయకులు శరత్‌బాబుకు హరతి ఇచ్చి, దిష్టితీసి స్వాగతం పలికారు. కాగా అక్కడనుంచి భారీ ర్యాలీతో శరత్‌బాబు చిలకలూరిపేటకు బయలుదేరారు.

# తిరువూరు - బిహెచ్‌ఈఎల్ సూపర్ లగ్జరీ బస్సు

ఎ కొండూరు, మార్చి 14, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎపిఎస్ఆర్టీసి డిపో నుండి గచ్చిబౌలి మీదుగా బిహెచ్‌ఈఎల్‌కు సూపర్ లగ్జరీ బస్సును డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రయాణీకుల విజ్ఞప్తి మేరకు శుక్రవారం రాత్రి 9.45 గంటలకు 35042 సర్వీస్ నెంబర్ గల బస్సు తిరువూరు డిపో నుండి బయలుదేరి ఖమ్మం, సూర్యాపేట, ఎంజిబిఎస్, లకడీకాపూల్, మెహదీపట్నం, గచ్చిబౌలి కొండాపూర్ హైటెక్స్ మలేషియా సర్కిల్ జెఎన్టీ పుష్ప బస్‌స్టాప్, కెపిహెచ్‌బి కాలనీ, నిజాంపేట, మియాపూర్ మీదుగా ఉదయం 6 గంటలకు బిహెచ్‌ఈఎల్ చేరుకుంటుందని తిరువూరు డిపో మేనేజర్ ఎ వేణు తెలిపారు మరలా తిరుగుప్రయాణంలో రాత్రి 10.15 గంటలకు 35043 సర్వీస్ నెంబర్‌తో బిహెచ్‌ఈఎల్‌లో బయలుదేరి అదేమార్గంలో టెలిఫోన్ భవన్ మీదుగా ఉదయం 6.30 గంటలకు తిరువూరు చేరుకుంటుందని డిఎం వేణు తెలిపారు. ప్రతిరోజు అప్ అండ్ డౌన్ రిజర్వేషన్ సౌకర్యం కలిగి ఉందని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని డిఎం వేణు కోరారు.

# ఫార్మసీ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం , మార్చి 14,ప్రభాతవార్త : వర్సిటీలోని ఫార్మసీ కళాశాల్లో రెండు రోజులుగా జరుగుతున్న కరెంటు డ్రగ్ డెలివరీ టెక్నాలజీస్ ఇన్నోవేషన్స్ అండ్ అప్లికేషన్స్ అనే జాతీయ సదస్సు గురువారంతో ముగిసింది.కార్యక్రమానికి రెక్టార్ ఆచార్య వరప్రసాద్ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..కరోనా ప్రళయం సృష్టించిన రోజుల్లో మానవాళికి సేవలందించిన యువ ఫార్మాసిస్టుల పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు.వారి సేవలు మానవాళికి ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు.ఔషధాల తయారీలో ఫార్మాసిస్టులు చేస్తున్న కృషి సమాజాభివృద్ధికి తోడ్పాడు అందిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమానికి సదస్సు డైరెక్టర్ ఆచార్య ప్రమీలరాణి అధ్యక్షవ వహించి నివేదికను సమర్పించారు.రెండోరోజు సదస్సులో ఎస్వీఆర్ షుగర్ హాస్పటల్‌కు చెందిన డాక్టర్ వి.వి.రామకుమార్ ఇంక్రీజింగ్ బర్డెన్ ఆఫ్ దయాబెటిస్ అనే అంశంపై మాట్లాడారు.

## ఈఏడాది చివరికల్లా 200 టచ్‌పాయింట్స్‌ని చేరుకోనున్న సిట్రోయెన్

గుంటూరు, మార్చి 14, ప్రభాతవార్త: ఈఏడాది చివరికల్లా 200 టచ్‌పాయింట్స్‌ను చేరుకోనున్నట్లు సిట్రోయెన్ సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల నమ్మకాన్ని విస్తరిస్తోందన్నారు. అర్బన్, సెమీ అర్బన్ మరియు రూరల్ మార్కెట్లలోని సిట్రోయన్ యొక్క కొత్త డీలర్‌షిప్పులజోడింపుతో 58 నుండి 200కు గణనీయంగా పెంచుతామన్నారు.

## 'ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజివ్ థీంతో షీఈజ్ అమేజాన్ జాగృతి'

విజయవాడ, మార్చి 14, ప్రభాతవార్త : ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజివ్ అనే థీంతో షీఈజ్ అమేజాన్ పేరిట జాగృతిని కలిగిస్తున్నట్లు అమేజాన్ సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి వ్యక్తి తమ పూర్తి సామర్థ్యాన్ని గ్రహించే మరింత స్వాగతించే మరియు సమానమైన సమాజాన్ని రూపొందించడంలో దోహదపడే అద్భుతమైన మహిళలను ఇక్కడ పరిచయం చేస్తున్నామన్నారు.

## 'మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన సిఎం జగన్'



విజయవాడ, మార్చి 14, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఆర్థిక అభివృద్ధికి, మహిళల ఆర్థిక సుస్థిరతకు కృషిచేస్తున్న వ్యక్తి మహిళా పక్షపాతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి గంజినబోయిన శిరీష అన్నారు. గడిచిన 58 నెలల్లో వివిధ పథకాల ద్వారా రు.2,79,786కోట్లను మహిళలకు అందజేసిన ఘనత వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆమె గురువారం మీడియాతో మాట్లాడుతూ మహిళలు తమకుటుంబాలను పటిష్టపరుచుకుని తమ శక్తి సామర్థ్యాలు పెంచుకోడానికి అవకాశం కలుగుతుందన్నారు.

# 'సీనియర్ సిటిజన్స్‌కి రైల్వేలో రాయితీ పునరుద్ధరించాలి'

గుంటూరు కల్చరల్, మార్చి 14,ప్రభాతవార్త : రైల్వే చార్జీల్లో సీనియర్‌సిటిజన్స్‌కి గతంలో ఉన్న రాయితీని పునరుద్ధరించాలని,ప్యాసింజర్ రైళ్ళను పెంచాలని అవగాహన సంస్థ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఎప్పటినుంచో కొనసాగుతున్న రైల్వేచార్జీల రాయితీలను కరోనా సమయం నుడి రద్దు చేయడం,తర్వాత రైల్వేలకు నష్టం వస్తుందనే సాకుతో ఆరాయితీ సౌకర్యాన్ని పునరుద్ధరించకప పోవడం సరికాదని అవగాహన సంస్థ విమరి ్శస్తుంది.రైల్వేల్లో సామాన ్య,మధ్యతరగతి,సీనియర్ సిటిజన్స్‌కి ఉపయోగపడేలా సేవాభావంతో నిర్వహించాలని అలాకాక ఇప్పుడు ఏసి రైళ్ళు,వందేభారత్ పేర్లతో సంపన్నుల కోసమే నడుపుతున్నట్లుందని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.డబుల్ డెక్కర్ రైళ్ళు ఏసి ప్రయాణీకులే కాకుండా మామూలు ప్యాసింజర్ రైళ్ళకు ఏర్పాటుచేయాలని ప్రతి ఎక్స్‌ప్రెస్ రైలుకి సగం జనరల్ బోగీలు ఉండాలే చూడాలని,ఏసి రైళ్ళు వేసి ఆదాయం పెంచుకుంటున్న రైల్వేలు సీనియర్ సిటిజన్స్‌కి రాయితీ పునరుద్ధరించాలని ఈ ఎన్నికల సందర్భంగానైనా సీనియర్ సిటిజన్స్‌కి ఊరట నివ్వాలని అవగాహన సంస్థ సభ్యులు కోరారు.

# ఘనంగా పోషకాహార పక్షోత్సవాలు



ఎ కొండూరు, మార్చి 14, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఎ కొండూరు మండలంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎ కొండూరు సెక్టార్‌లోని చైతన్యనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో తిరువూరు ఐసిడిఎస్ సిడిపివో జి.సత్యవతి ఎసిడిపివో జాన్సీ పాల్గొని గర్భిణీ స్త్రీలు బాలింతలు, కిషోర బాలికలు ఎ కొండూరు ఐసిడిఎస్ సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ టి.శివకుమారి ఎ కొండూరు గ్రామ పంచాయతీ అంగన్వాడి కార్యకర్తలు ఎఎన్ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

# అమరావతి వార్త



## 18నుంచి ఒంటిపూట బడులు

గుంటూరు విద్య, మార్చి 14,ప్రభాతవార్త : ఈనెల 18వ తేది నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలలు ఒంటిపూట బడులు నిర్వహించటానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అధికారిక ఉత్తర్వులు జారీచేసింది.ఆ ఉత్తర్వుల మేరకు ఆయా పాఠశాలలు ఉదయం 7.45నుంచి 12.30గంల వరకు తరగతులు నిర్వహించాలని,ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాల్లో ఆయా పరీక్ష రోజుల్లో తరగతులు ఉండవు,ఈ పాఠశాలలు 18నుంచి 23మధ్యకాలంలో అందుబాటులోఉన్న ప్రభుత్వ శెలవు దినాల్లో అనగా మార్చి 24,31,ఏప్రిల్ 7,13,14,21లలో పనిచేయాల్సి ఉందని,ఇతర సెలవుల్లో పాఠశాల పనిచేసే నిర్ణయాధికారం పాఠశాల స్థానిక పరిస్థితుల దృష్ట్యా పాఠశాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.పాఠశాల ప్రాంగణంలోని చెట్ల క్రింద తరగతులు నిర్వహించరాదని,వేసవి కాలం దృష్ట్యా విద్యార్థులు డిహైడ్రేషన్ బారిన పడకుండా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పాఠశాలల్లో సిద్ధపరచుకొని ఉండాలని పేర్కొన్నారు. ఒంటిపూట బడులు ముగియగానే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు.

# తెదేపా రెండో జాబితాలో .. అభ్యర్థులు వీరే..



**గుంటూరు తూర్పు: నసీర్**

**గుంటూరు పశ్చిమ: పిడుగురాళ్ల మాధవి**

**పెదకూరపాడు: భాష్యం ప్రవీణ్**

**గురజాల: యరపతినేని**

అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి: రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసే అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల రెండోజాబితాను గురువారం పార్టీ విడుదలచేసింది..మొత్తం 34 మంది అభ్యర్థులు ఈ జాబితాలో ఉన్నారు. ఇందులో 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలకు స్థానం కల్పించారు. పిహెచ్‌డి చేసిన ఒకరికి చోటు కేటాయించారు..అంతేకాకుండా 11 మంది పీజీ చేసినవారు, 9మంది గ్రాడ్యుయేట్లు ఉండగా, ఇంటర్ పూర్తిచేసిన 8 మంది, టెన్త్‌పూర్తి చేసిన అయిదుగురు ఉన్నారు. ఈసందర్భంగా టిడిపి






అధినేత చంద్రబాబు గురువారం ట్వీట్ చేశారు.. టిడిపి అభ్యర్థుల మొదటి జాబితాను ఇప్పటికే ప్రజలముందు ఉంచటం జరిగిందని, తాజాగా మరో 34 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను మీముందుకు తెచ్చామని తెలిపారు.. అభ్యర్థుల ఎంపికలోఎప్పటిలాగే, ఈ జాబితాలోకూడా ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చామని వెల్లడించారు.. టిడిపి అభ్యర్థులందరినీ ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా, రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన-బిజెపి పొత్తు విదితమే.. అయితే ఈ మూడు పార్టీల కూటమికి సంబంధించి సీట్ల సర్దుబాటు తర్వాత టిడిపి 144 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేయబోతోంది.

# గుంటూరు తూర్పును అభివృద్ధి చేస్తాం

## టిడిపి అభ్యర్థి మొహమ్మద్ నసీర్




అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటానికి తమవంతు కృషిచేస్తామని ఇన్‌చార్జి, కూటమి తూర్పు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మొమహ్మద్ నసీర్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికలకు సంబంధించి టిడిపి విడుదల చేసిన అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో గుంటూరు తూర్పు నుంచి టిడిపి అభ్యర్థిగా మొహమ్మద్ నసీర్‌ను ఖరారుచేస్తూ అధిష్టానం జాబితాను విడుదల చేసిన సంగతి తెలిసిందే.. ఈసందర్భంగా నసీర్ మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు అని తెఇలపారు.. గుంటూరు తూరుప నియోజకవర్గ అభివృద్ధికోసం కృషిచేస్తానని అన్నారు.. నియోజకవర్గంలోని ప్రతి సమస్యలపై అవగాహన ఉందని, వాటి పరిష్కారానికి కృషిచేయటానికి గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. అలాగే ముఖ్యంగా తూర్పు నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు శిరస్సువంచి నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నసీర్ సూచించారు.

# గుంటూరు పశ్చిమలో మరోసారి టిడిపి జెండా ఎగరేస్తాం:

## -ఇన్‌చార్జి కోవెలమూడి, అభ్యర్థిని మాధవి

గుంటూరు, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు పశ్చిమలో మరోసారి టిడిపి జెండా ఎగురవేస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కోవెలమూడి నాని, టిడిపి



అభ్యర్థిని పిడుగురాళ్ల మాధవి పేర్కొన్నారు. గురువారం టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అభ్యర్థుల రెండో జాబితా ప్రకటించిన సంగతి తెలిసిందే. గుంటూరు పశ్చిమ టిడిపి అభ్యర్థిగా పిడుగురాళ్ల మాధవిని టిడిపి అధిష్ఠానం ఖారరుచేసింది.ఈసందర ంగా గుంటూరు పశ్చిమ టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జి కోవెలమూడి నానిని, అభ్యర్థిని మాధవి మర్యాదపూర్వకంగా కలిశారు.. తమ గెలుపునకు సహకరించాల్సిందిగా కోరారు.. అనంతరం కోవెలమూడి నాని మాట్లాడుతూ, పార్టీ గెలుపునకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, ఇరువురం సమన్వయంతో కలిసి పార్టీని గెలిపించుకుందామని అన్నారు.

# హిందూపురం నియోజకవర్గంలో నాలుగు వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు

## -టిడిపి రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్టు డైరెక్టర్ మన్నవ మోహనకృష్ణ ఆర్థికసాయం

గుంటూరు, మార్చి14, ప్రభాతవార్త ప్రతినిధి: హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తురు మండలంలోని మొరంపల్లి, కోడూరు గ్రామాల్లో రెండు వాటర్ ప్లాంట్స్‌ఏర్పాటు చేశారు.. హిందూపురం పట్టణంలోని మద్దిరెడ్డిపల్లి, పోచనపల్లిలో మరో రెండు ప్లాంట్స్ ఏర్పాటు చేశారు.. మొత్తం 4వాటర్ ప్లాంట్స్‌లు ఏర్పాటు చేశారు. వీటిని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధరదేవి,



మన్నవ మోహనకృష్ణ చేతులమీదుగా ప్రారంభించారు. .ఈసందర్భంగా వసుంధరదేవి మాట్లాడుతూ, తాము 2014 ఎన్నికల కోసం హిందూపురం వచ్చినపుడు ప్రజలు ఖాళీ బిందెలతో మంచినీటికోసం ఇబ్బంది పడటం చూశామన్నారు. నాటి నుంచి నందమూరి బాలకృష్ణగారు హిందూపురంలో నీటిఎద్దడి తీర్చటానికి ఎన్నో చర్యలు చేపట్టారన్నారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ, నందమూరి బాలకృష్ణ హిందూపురం ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని అన్నారు. రూ.40లక్షలతోనాలుగు మంచినీటి వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి పేదలకు మంచినీటి కొరత తగ్గించేందుకు సహకరించిన మన్నవ మోహనకృష్ణను ఎమ్మెల్యే బాలకృష్ణ అభినందించారు.

# యార్డుకు 1లక్షా 36వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,మార్చి 14, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 1,36,004 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 1,27,998 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 93,750 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 19,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.10,500నుంచి 19,000 వరకు, 273 నంబర్ రకం రూ.13,000 నుంచి రూ.14,500 వరకు, 341 నంబర్ రకం రూ.10,000 నుంచి 19,000 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.21,000వరకు, బాడిగి రూ.10,000 నుంచి 19,800వరకు,తాలురకం రూ.8,000 నుంచి రూ.21,000 వరకు ధరపలికింది.

# పేట సభ దద్దరిల్లాలి ఢిల్లీలో చర్చ జరగాలి :

## - మాజీ మంత్రి ప్రత్తిపాటి




చిలకలూరిపేట,మారి ్చ14,ప్రభాతవార్త: నవ్యాంధ్ర భవిష్యత్‌కు దిశదశ చూపే చిలకలూరిపేట ఉమ్మడి సభ దద్దరిల్లాలని మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం రాత్రి ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు పరిచయం, నియోజకవర్గ పార్టీ శ్రేణుల విస్త్రతస్థాయి సమావేశంలో ప్రత్తిపాటి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధం పేరిట గ్రాఫిక్స్ చూపిన జగన్‌కు కలలో సైతం చిలకలూరిపేట సభే కనపడాలని,ఇందుకు తెలుగుదేశం,జనసేన, బాజాపా శ్రేణులు

**లావు శ్రీకృష్ణదేవరాయలతో ప్రత్తిపాటి, టిడిపి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం**


కష్టపడాలని విజ్ఞప్తిచేశారు. అలాగే ప్రధానమంత్రి మోదీ పాల్గొనే ఈ సభను విజయవంతం చేయడం ద్వారా ఢిల్లీలో శ్రీ కృష్ణదేవరాయాలు కనపడితే ఈ సభే గుర్తుకొచ్చేలా చేయాలన్నారు. 2014లో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో చేరినప్పుడు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా, టిడిపి-బిజెపి ఆధ్వర్యంలో జరిగన సభకు తానే అధ్యక్షత వహించానని ప్రత్తిపాటి గుర్తుచేశారు. కనీవినీ ఎరుగనిరీతితో అప్పుడు సభను విజయవంతం చేశామని తెలిపారు. ఇప్పుడు తిరిగి ఎన్డీఏలో టిడిపి చేరినతర్వాత మళ్లీ ఆ అదృష్టం చిలకలూరిపేటకు వచ్చిందన్నారు. ఆ సభ తర్వాతే పార్టీ 2014లో అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు అదే సెంటిమెంట్‌ను కొనసాగించాలని అన్నారు. కేంద్రంలో ముచ్చటగా మూడోసారి నరేంద్రమోదీ ప్రధాని అవుతారని, రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని ప్రత్తిపాటి ధీమా వ్యక్తం చేశారు. బొప్పూడిలో జరిగే ఉమ్మడి బహిరంగసభకు చిలకలూరిపేట నుంచే లక్షలాదిమంది తరలిరావాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి చిలకలూరిపేట తెలుగుదేశం కార్యకర్తల శక్తిసామర్థ్యాలు చూపేం దుకు ఇది చక్కటి అవకాశం అన్నారు.

సభను విజయవంతం చేయాలని ప్రత్తిపాటి దిశా నిర్దేశంచేశారు. ప్రతి ఒక్కరూ ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు చిలకలూరిపేట నియోజకవర్గానికి ఇదే ఎన్నికల ప్రచార సభ కాబోతుందని, చిలకలూరిపేటలో రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నాయో రాష్ట్రప్రజలు అందరూ చర్చించు కుంటున్నారన్నారు. 5కోట్లమంది ప్రజల నోళ్లలో నానుతున్న నియోజకవర్గం



చిలకలూరిపేట అని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు పార్లమెంట్ పరిధిలో ఈ సభకావడం కూడా ఒక అదృష్టమన్నారు. 17న జరిగే సభ టిడిపి, జనసేన, బిజెపిలకు ఒక పండుగ లాంటిదని అన్నారు. ఇలాంటి సభ దేశంలో ఎక్కడా జరగలేదని ప్రధాని మోదీ అనుకునే విధంగా కార్యకర్తలు కష్టపడాలని తెలిపారు. మూడు పార్టీల పొత్తు కుదరగానే జగన్ ఓడిపోవడానికి, జైలుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ దేశంనుంచి పారిపోవడానికి కూడా సిద్ధపడ్డారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. తప్పుచేయకపోయినా శరత్‌బాబును అక్రమంగా అరెస్ట్ చేశారని, తాము తప్పుచేయలేదని ఎందుకు భయపడాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు. అక్రమ కేసులు పెడుతున్న అధికారులను కూడా వదలబోమని, ఐఏఎస్,ఐపిఎస్‌లైనా వదిలేది లేదన్నారు. జగన్‌రెడ్డి చెప్పినట్లు ఆడే అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రత్తిపాటి హెచ్చరించారు. ఈ 40 రోజులు కష్టపడి పనిచేస్తే రాబోయే పదేళ్ల టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి ఉండబోతుందన్నారు. ఎంపి లావు శ్రీ కృష ్ణదేవరాయలు మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, నియోజక వర్గంలో ప్రత్తిపాటి భారీ మెజారిటీతో గెలవనున్నారని ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. బుధవారం రాత్రి ప్రత్తిపాటి గార్డెన్స్‌లో జరిగిన ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు పరిచయ కార్యక్రమం మరియు టిడిపి నియోజకవర్గ విస్త్రతస్థాయి సమావేశంలో ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు హాజరైన అశేష నాయకులు,కార్యకర్తలను చూస్తూంటే ప్రత్తిపాటి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలవనున్నారన్న సంకేతం ప్రజలందరికి తెలుస్తుందన్నారు. నియోజకవర్గంలో అధికార వైసిపి అభ్యర్దుల మార్పు నాటకాలలో ఒకటో కృష్ణుడు, రెండో కృష్ణుడు,మూడో కృష్ణుడిని మరిపిస్తోందన్నారు. నియోజకవర్గంలో ప్రత్తిపాటి బలమైన టిడిపిఅభ్యర్దిగా అందరికి అర్దమవుతుందన్నారు.ప్రత్తిపాటి కుమారుడు శరత్‌ను అక్రమంగా అరెస్ట్‌చేశారని, ప్రత్తిపాటిని కోర్టులు చుట్టూ తిప్పితే రాజకీయంగా కార్యకలాపాలు చేసుకోలేరని వారు భావించారన్నారు. నియోజకవర్గంలో ఒక వింత పరిస్దితి ఉందని, రోడ్డుమీదకు వెళ్లి మీ ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడిన వారి 10 పేర్లు చెప్పండి అంటే ఒక ్కరూ చెప్పలేరని అన్నారు. పసుమర్రులో పేదలకు ఇళ్లు ఇచ్చే కార్యక్రమంలో ఎకరానికి ఇంత అని డబ్బులు వసూలు చేశారని అన్నారు.రాష్ట్రానికి చంద్రబాబు ఏం చేయబోతున్నారో ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలి ్సన అవసరం ఉందన్నారు. పథకాలను విస్త్రతంగా ప్రచారం చేస్తూనే స్దానికంగా సమస్యల పరిష్కారానికి భరోసా కల్పిస్తామన్నారు.

## ఘనంగా ఎయిర్‌టెల్ వినియోగదారుల దినోత్సవం



విజయవాడ, మార్చి 14, ప్రభాతవార్తదేశంలోని అన్ని ఎయిర్‌టెల్ కార్యాలయ ఉద్యోగులు గురువారం క్షేత్ర స్థాయిలో వినియోగదారులను కలిశారు. వారి అభిప్రాయాలను సేకరించి లోతుగా అర్థం చేసుకోవటమే ధ్యేయంగా ఈకార్యక్రమం చేపట్టారు. ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సర్వీసెస్ ప్రొవైడర్స్‌లో ఒకటిగా ఉన్న భారతీ ఎయిర్‌టెల్ దేశవ్యాప్తంగా గురువారం వినియోగదారుల దినోత్సవం జరిపింది. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సంస్థ తెలిపింది.

## శ్రీప్రసన్నాంజనేయ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం

గుంటూరు కల ్చరల్, మార్చి 14,ప్రభాతవార్త : సా ్థనిక మారుతీనగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ శ్రీ మారుతీ దేవాలయం 38వ వార్షిక బ్రహ్మోత్సవాలు మూడవరోజు నాటి కార్యక్రమాల్లో భాగంగా ప్రసన్నాంజనేయస్వామి వారికి మహాన్యాస పూర ్వక ఏకాదశ రుద్రాభిషేకాలు లక్ష నాగవల్లి దళార ్చన లక్ష తమలపాకుల పూజా కార్యక్రమాలు నిర్వహించారు.బ్రహ్మోత ్సవ యాగాలకు సంబంధించి శ్రీ సుబ్రహ్మణ్య హోమం శ్రీహనుమద్ రుద్రయాగము జరిగింది. కార్యక్రమాలను ఆలయ కార్యదర్శి తంగిరాల శ్రీని వాస్ పర్యవేక్షించారు.

## నథింగ్‌ఫోన్ నూతన శ్రేణి

విజయవాడ, మార్చి 14, ప్రభాతవార్త : లండన్‌కు చెందిన టెక్ కంపెనీ నథింగ్ ఫోన్2ఏ విడుదల చేసింది. ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్, క్రోమా, విజయ్ సేల్స్ అవుట్‌లెట్స్‌లో ఉందన్నారు.

# అక్కా చెల్లెమ్మలకు అండగా వైసీపీ : ఎమ్మెల్యే పీఆర్కే



మాచర్ల, మార్చి 14 ప్రభాతవార్తః అక్కా చెల్లెమ్మలకు అండగా వైసీపీ ప్రభుత్వం ఉందని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో నియోజకవర్గంలోని 15380 మందికి లబ్ధిదారులకు రూ. 28.84 కోట్ల విలువైన చెక్కులను అందించారు. అలాగే అర్హులైన పేదలకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే వైసీపీతోనే సాధ్యమన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధికి వైసీపీ ఎంతగానో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, బూడిద శ్రీనివాస్ యాదవ్, కుర్రి సాయిమార్కొండారెడ్డి, కొండారెడ్డి, అబ్దుల్ జలీల్, కామనబోయిన కోటయ్య యాదవ్, యరబోతుల శ్రీనివాసరావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు, దేవాదాయ భూములు కాజేసిన చరిత్ర మీది

## టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి ధ్వజం

మాచర్ల, మార్చి 14 ప్రభాతవార్తః అడుక్కునే వ్యక్తి కన్నా హీనమైన బతుకు నీదంటూ స్థానిక ఎమ్మెల్యే పీఆర్కేపై టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి మాటలతో విరుచుకుపడ్డారు. పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో గురువారం పట్టణంలోని వైసీపీకి చెందిన వడ్డెర సామాజిక 150 కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరాయి. బందారు శ్రీనివాసరావు, ఉప్పుతోళ్ల నాని ఆధ్వర్యాన వీరు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి బ్రహ్మారెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నీలాగే లాఠీలతో కొట్టించి పార్టీ మారమనలేదని, ప్రజలే స్వచ్ఛందంగా టీడీపీకి చేరుతున్నారని అన్నారు. నాగార్జున సాగర్ ఎయిర్‌పోర్టు పక్కన ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూములు, దేవాదాయ భూములు కాజేసిన చరిత్ర మీదంటూ ఎమ్మెల్యే పీఆర్కేపై మండిపడ్డారు. నీతులు చెప్పే స్థాయి పిన్నెల్లి సోదరులకు, వైసీపీకి లేదన్నారు. దుర్మార్గపు, దోపిడి పాలనలో తాను నాలుగు అడుగులు కూడా వేయలేనన్నారు. పేదల రక్తాన్ని, చెమటను దోపిడి చేసి బతికే సంస్కృతి తనది కాదంటూ ఆగ్రహించారు. ముందుగా పట్టణంలో భారీ ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో యాగంటి మల్లికార్జునరావు, కుర్రి శివారెడ్డి, కొమెర దుర్గారావు, పేరువాల పుల్లారావు, అనంతరాములు, మద్దిగపు పెద వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

వినుకొండ,మార్చి14,ప్రభాతవార్త: స్థానిక జాషువా కళా ప్రాంగణంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిడిపివో అనురాధ మాట్లాడుతూ మహిళ అన్ని రంగాల్లో ముందుకు సాగి అభివృద్ధి చెందినప్పుడే కుటుంబాలు, సమాజం బాగుంటుంద న్నారు. మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. మహిళల పట్ల జరుగుతున్న హింసను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో రాజకుమారి సిడబ్ల్యుసి కమీషనర్ కృష్ణవేణి, చైర్మన్ దస్తగిరి షకీలా, డాక్టర్ సౌమ్య, అంగన్‌వాడీలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



### 'బొల్లా' దిగజారుడు రాజకీయాలు: జీవి

వినుకొండ,మార్చి14,ప్రభాతవార్త: ఓటమి భయంతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రశాంతంగా ఉన్న వినుకొండలో విధ్వంసాలు సృష్టిస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. గురువారం కొత్తపేటలోని నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ మాజీ సీఎం కొణిజేటి రోశయ్యను జగన్‌రెడ్డి, బొల్లా అగౌరపరిచారన్నారు. రోశయ్య అంటే జగన్‌కు ఆక్రోశం అన్నారు. అందుకే రోశయ్య మృతి చెందినప్పుడు జగన్ కనీసం చూడటానికి కూడా రాలేదన్నారు. ఐదేళ్ళు గుర్తుకు రాని రోశయ్య ఎన్నికల సమయంలో ఆర్యవైశ్యులను మోసం చేసేందుకు విగ్రహావిష్కరణ రాజకీయాలు బొల్లా చేయడం సిగ్గు చేటన్నారు. దురుద్దేశపూర్వకంగానే బొల్లా రాత్రి రాత్రే రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెదేపాపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారని అన్నారు. వైకాపా గుండాలు కర్రలతో తెదేపా నాయకులు, కార్యకర్తలపై దాడి చేయడం జరిగిందన్నారు. గతంలో కూడా ఎమ్మెల్యే బొల్లా అహంకారపూరితంగా ప్రవర్తించారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ తెదేపా అనుమతులు తీసుకొని ర్యాలీ చేస్తుంటే ఎమ్మెల్యే బొల్లా గొడవలు సృష్టించడం దుర్మార్గమన్నారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా ఆర్యవైశ్యులకు తీరని అన్యాయం చేశారన్నారు. బొల్లా వైఖరి మార్చుకోకపోతే పద్ధతిగా ఉండదని హెచ్చరించారు. సమావేశంలో పలువురు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### వైకాపా నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం

వినుకొండ,మార్చి14,ప్రభాతవార్త: పట్టణంలోని కారంపూడి రోడ్డు నందు గల బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు ఎమ్మెల్యే బొల్లా ఆధ్వర్యంలో వైకాపా నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. కార్యక్రమానికి నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, గుంటూరు 2 ఎమ్మెల్యే మద్దాలి గిరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేకూర్చిన లబ్దిని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. రోశయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో తెదేపా నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడంపై మండిపడ్డారు. ప్రజలు తెదేపాకు ఓటు ద్వారా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం



దుర్గి, మార్చి 14, ప్రభాతవార్త : జనసేనపార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం దుర్గిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముటుకూరు రోడ్డులో పార్టీ జెండాను ఆ పార్టీ మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు రుద్రాల రవిలు ఆవిష్కరించారు. జనసేనపార్టీ ఆవిర్భావం రానున్న కాలంలో పార్టీ అందించనున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కటకం భవన్నారాయణ, భీమా అమరయ్య, పగడాల కృష్ణయ్య, హనుమంతరావు, కోరె నాగరాజు, వెలిదండి వేణుగోపాల్, టిడిపి నాయకులు పగడాల చెన్నకేశవ, బిజెపి మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### 24న ఉచిత కంటి వైద్యశిబిరం

దుర్గి, మార్చి 14, ప్రభాతవార్త : దుర్గిలో ఈ నెల 24వ తేదీ ఆదివారం ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటి సభ్యులు పలుచూరి వెంకటసుబ్బారావు తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి, దుర్గి సత్యసాయి నారాయణసేవ అన్నదాన పథకం, కీర్తిశేషులు పలుచూరి సత్యనారాయణజానకమ్మ, పలుచూరి మస్తాన్‌రావుల జ్ఞాపకార్థం వారి సంయుక్తంగా ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నామన్నారు. శిబిరానికివచ్చేవారు రేషన్‌కార్డు, ఓటరుకార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను వెంట తీసుకొని రావాలన్నారు. వివరాలకు 9866140359 సెల్ నెంబరులో సంప్రదించాలన్నారు.







# చిలకలూరిపేట సభ భద్రతా ఏర్పాట్లపై ఎస్పీజీ,ఐజి, కలెక్టర్లతో సభా ప్రాంగణం వద్ద సమీక్ష

చిలకలూరిపేట,మార్చి14,ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలంలోని బొప్పూడి వద్ద ఈనెల 17వతేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాల్గొనే ఉమ్మడి సభ భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం సమీక్షించింది. సభాస్థలి, పార్కింగ్, వాహన రాకపోకలకు ఉన్న మార్గాలు, చుట్టుపక్కల ప్రదేశాలను, హెలీప్యాడ్‌లను ఎస్పీజీ బృందం సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. సభకు ఎంతమంది హాజరయ్యే అవకాశం ఉంది, ప్రధానితోపాటు ఇంకా ఎవరెవరు వేదికపై ఉంటారన్న సమాచారాన్ని తెలుగుదేశం,జనసేన,బిజెపి నేతలు నుంచి సేకరించారు. ప్రధాన పర్యటన, భద్రతకు రాష్ట్ర పోలీసులు చేస్తున్న సన్నాహకాలను కూడా ఎస్పీజీ బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర పోలీసుల తరుపున గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు, పల్నాడుజిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా ఎస్పి శివశంకర్‌రెడ్డి, పలు జిల్లాల ఎస్పిలు వీరికి సహకరించనున్నారు. ఎస్పీజి అధికారులతో పాటు వారుకూడా సభాస్థలిని పరిశీలించారు. సభా ఏర్పాట్లు ఎప్పుడు పూర్తిఅవుతాయి, ఎప్పటికల్లా ప్రధానమంత్రి కూర్చునే వేదికను ఎస్పీజికి అప్పగిస్తారని మాజీమంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, ఆలపాటి రాజా, పెందుర్తి వెంకటేష్‌ను అడిగి తెలుసుకున్నారు. సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను వారికి ప్రత్తిపాటి వివరించారు. బ్లూబుక్‌గా పిలిచే భద్రత నిభంధనల మేరకు ఏర్పాట్లు ఎలా ఉండాలో కూడా తెలుగుదేశం నేతలకు, పోలీసులకు ఎస్పీజీ బృందం పలు సూచనలు చేసింది.





## ధర్మం గెలిచింది, జగన్‌రెడ్డి విపరీత పోకడలకు ముగింపు పలకాలి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి14,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ అక్రమ కేసులపై న్యాయం గెలిచిందని, జగన్‌రెడ్డి నియంత నిర్ణయాలకు న్యాయవ్యవస్థ చెక్ పెట్టిందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జిఎస్‌టి కేసులో తన కుమారుడు శరత్‌కు బెయిల్ లభించడంపై ప్రత్తిపాటి గురువారం సాయంత్రం స్పందించారు. జిఎస్‌టికి సంబందించి ప్రత్యేక చట్టం, వ్యవస్థ ఉన్నా అవేమి పట్టించుకోకుండా శరత్‌ను జగన్‌రెడ్డి కక్షపూరితంగా అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు న్యాయవ్యవస్థజోక్యం చేసుకొని చట్టాలను కాపాడింది అన్నారు. ఆవెక్సా కార్పోరేషన్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను పొందే సమయానికి శరత్ ఆ కంపెనీలో ప్రవేశించలేదని, కేవలం 67 రోజులు మాత్రమే ఆ సంస్థలో ఎడిషనల్ డైరక్టర్‌గా ఉన్నారని ప్రత్తిపాటి వివరించారు. జిఎస్‌టి నేరాలకు సంబందించి ప్రత్యేక చట్టం ఉందని, దానిని కాదని, ఐసిపి కింద పోలీసులు కేసుఎలా నమోదు చేస్తారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. శరత్ అరెస్ట్‌ను ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పూర్తి మద్దతు తెలిపారుని వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని ప్రత్తిపాటి తెలిపారు. కష్టకాలంలో చిలకలూరిపేట ప్రజలు చూపిన అభిమానం కూడా ఎప్పటికి మర్చిపోలేనని అన్నారు. శరత్ త్వరగా జైలునుంచి బయటకు రావాలని నియోజకవర్గ ప్రజలంతా పూజలు, ప్రార్ధనలు చేశారని అవన్నీ ఫలించాయని అన్నారు. శరత్ అరెస్ట దగ్గరనుంచి నేటివరకు నిరసనలు తెలిపిన టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులకు ప్రత్తిపాటి కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షాలపై పోలీస్ వ్యవస్థను ప్రయోగించడం పెత్తందారితనం అవుతుందని, ప్రజాస్వామ్యం కాదని, ఈ తరహా చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న విపరీత పోకడల గురించి మేధావులు, విద్యావంతులు, ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నించాలని కోరారు. నియంతృత్వ నిర్ణయాలు తీసుకుంటూ వ్యాపారులకు, సామాన్యులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రిని ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైందని అన్నారు. వీరంతా వచ్చే ఎన్నికలలో నియంత పాలనకు ముగింపు పలికేలా ఓటు అనే ఆయుధాన్ని వినియోగించాలని ప్రత్తిపాటి కోరారు.



### ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థికసాయం

చిలకలూరిపేట,మార్చి14,ప్రభాతవార్త: పట్టణంలోని 32 వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త కె వెంకటనర్సు మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. గురువారం వార్డు టిడిపి నాయకులు వెంకటనర్సు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్తిపాటి ఆదేశాల మేరకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ10వేలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిట్రా బ్రహ్మం, అవ్వారు రమేష్, అనంత వీరకుమారి, గోలి నరసింహరావు, దామర్ల మనోహర్, గంజి శ్రీనివాసరావు, పాల్గొని వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



### బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం

చిలకలూరిపేట,మార్చి14,ప్రభాతవార్త: పట్టణంలోని 25వ వార్డులో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో వార్డులో ఇంటింటికి తిరుగుతూ బాబుష్యూరిటీ–భవిష్యత్‌కు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు బోనం శ్రీనివాసరావు మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ప్రజలు ఆర్థికంగా స్థిరపడతారని తెలిపారు. బి సుబ్బారావు, జి హేమంత్, నియోజకవర్గ టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు ఎం వనితాబాయి పాల్గొన్నారు.





### రాష్ట్ర వైకాపా మైనారిటిసెల్ ప్రధాన కార్యదర్శిగా బేరింగ్ మౌలాలి

చిలకలూరిపేట,మార్చి14,ప్రభాతవార్త: రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి మైనారిటి సెల్ ప్రధాన కార్యదర్శిగా వైసిపి కౌన్సిలర్, పట్టణ మైనారిటి సెల్ అధ్యక్షుడు, మాజీ సేవాదళ్ అధ్యక్షుడు అయిన బేరింగ్ మౌలాలిని నియమిస్తూ రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి మైనారిటి సెల్ అధ్యక్షుడు నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. బేరింగ్ మౌలాలిని ఈ పదవిలో నియమించడం పట్ల వైసిపి కౌన్సిలర్లు, పార్టీ నాయకులు అభినందనలు తెలియచేశారు.



### వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

మాచర్ల, మార్చి 14 ప్రభాతవార్తః పట్టణంలోని 22, 23 వార్డులకు చెందిన వైసీపీ నేతలు బుధవారం రాత్రి ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు, దేరంగుల ఏడుకొండలు సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, మంజుల అంజి తదితరులు పాల్గొన్నారు.



### 10 లీటర్ల నాటుసారా స్వాధీనం

మాచర్ల, మార్చి 14 ప్రభాతవార్తః పట్టణంలోని రోప్‌లైన్ కాలనీలో సెబ్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. బుడిగపోగు బుజ్జి అనే మహిళ వద్ద 10 లీటర్ల నాటుసారాను గుర్తించారు. సారా స్వాధీనం చేసుకొని ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి న్యాయాధికారి ఎదుట హాజరుపరుచగా రిమాండ్ విధించినట్లు సెబ్ అధికారులు తెలిపారు.

# కల్తీలతో ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయి : వినియోగదారుల సంక్షేమ సంఘం



నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త : పట్టణంలో ఆహార కల్తీల వలన ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని వినియోగదారుల సంక్షేమసంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి అన్నారు. మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందించారు. నాయకులు స్వామి మాట్లాడుతూ నిత్యావసరవస్తువులు, పాలు, నూనె అత్యధికంగా కల్తీ అవుతున్నట్లు తెలిపారు. ఆరోగ్యంతో పాటు డబ్బును ప్రజలు కోల్పతున్నారని అవేదన వ్యక్తం చేసారు. ఆహారసలహాసంఘం సమావేశాలు నిర్వహించటం లేదన్నారు. పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్ ధరలు భారీగా పెరగటం, తూనికలలో మోసాలు పెరిగాయన్నారు. పెట్రోల్ బంక్‌లలో, గ్యాస్ కంపెనీలలో కనీస తనిఖిలు లేవన్నారు. ప్రతి మండలంలో కనీసం రెండు నెలలకు ఒక్కసారి వినియోగదారుల సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని, కల్తీలను అరికట్టాలని నాయకులు కుంచాల స్వామి కోరారు.

### మ్యాక్సికేర్‌లో ఊబకాయం తగ్గించుకోవడానికి గ్యాస్ట్రిక్ బెలూన్ విధానం



నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త : పట్టణంలోని మ్యాక్సికేర్ సాయి తిరుమల హాస్పటల్‌లో ఊబకాయం తగ్గించుకోవడానికి అత్యాధునిక వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ప్రముఖ వైద్యులు డాక్టర్ మన్నె గౌతమ్ తెలిపారు. ఊబకాయానికి ఇంటరా గ్యాస్ట్రిక్ బెలూన్ విధానంలో గురువారం సర్జరీ నిర్వహించిన అనంతరం ఆయన విలేకర్లకు వివరాలు తెలియజేశారు. ఆధునిక జీవన విధానంలో సరైన వ్యాయామం లేకపోవడంతో యువత ఊబకాయంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సర్జరీలకు వెళ్ళే పరిస్థితి వస్తుందన్నారు. రోజుల తరబడి సర్జరీల వలన హాస్పటల్స్‌లో ఉండాల్సి రావడం జరుగుతుందన్నారు. ఇందుకు పూర్తి భిన్నంగా ఇంటరా గ్యాస్ట్రిక్ బెలూన్ విధానంతో కోత, కుట్లు లేకుండా సర్జరీ చేసిన రోజే ఇంటికి పంపడం జరుగుతుందన్నారు. 33 సంవత్సరాల యువకునికి పల్నాడులోనే ప్రథమంగా ఈ విధానాన్ని విజయవంతంగా పూర్తి చేశామని డాక్టర్ మన్నే గౌతమ్ వివరించారు. ఇంటరా గ్యాస్ట్రిక్ బెలూన్ విధానంలో శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ గౌతమ్‌ను హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ వెంకటరామయ్య, యువకుని కుటుంబసభ్యులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

### చిన్నతురకపాలెంలో ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం



నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త : మండలంలోని చిన్నతురకపాలెం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చిన్నతురకపాలెం గ్రామంలో ప్రతి ఇంటికి ఆరోగ్యాన్ని అందించేందుకు ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి రావడం సంతోషమన్నారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద వారి ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. పేదవాడికి ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చినా అప్పులపాలు కాకూడదని వైద్యం ఇంటి వద్దకే పంపిస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యాబోధనలోనూ విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. కేరళ వంటి రాష్ట్రాల కంటే భిన్నంగా విద్యా వ్యవస్థలో ముందు వరుసలో ఏపి ఉందన్నారు. 10 వేల ఆరోగ్య కేంద్రాలు, 17 మెడికల్ కళాశాలలు నిర్మించిన ఏకైక ముఖ్యమంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని, ఇది ఒక చరిత్ర అని తెలిపారు. మైనార్టీ సోదరులకు అన్ని విధాలా అండగా ఉంటామని, గ్రామంలో షాదీఖానా నిర్మిస్తామని, జల్‌జీవన్ మిషన్ కింద గ్రామంలో గ్రామంలో ఇంటింటికి కుళాయి అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం

నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త : పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం ప్రారంభించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లా మండల పరిషత్ భవనం నిర్మించడం సంతోషకరమన్నారు. రూ.12 లక్షలతో నిర్మించిన భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పదముత్తం చిట్టిబాబు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. 74 మందికి సుమారు రూ.63 లక్షల 48 వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.9 కోట్ల 45 లక్షలను సిఎం రిలీఫ్‌ఫండ్‌లో భాగంగా లబ్దిదారులకు అందించామన్నారు. గొప్ప మనస్సు ఉండి పేదలను ఆదుకుంటున్న సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు తెలపాలని, తిరిగి ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.

# ఘనంగా జనసేన వ్యవస్థాపక వేడుకలు



నరసరావుపేట టౌన్, మార్చి 14 ప్రభాతవార్త : పట్టణంలో గురువారం జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త సయ్యద్ జిలానీ నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కన్వీనర్ పి.బాలాజీ, పట్టణ అధ్యక్షులు జి.వి.ఎస్.ప్రసాద్, నాయకులు షేక్.అష్రూఫ్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, రామారావు, బెల్లంకొండ అనీల్, వీర మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సయ్యద్ జిలానీ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో దౌర్జన్యాలు పెరిగియన్నారు. కార్యకర్తలే కుటుంబసభ్యులుగా భావించి పార్టీని నడుపుతున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ విజ్ఞప్తి చేశారు.

## గ్రూప్-1 పరీక్షలపై సిబిఐచే విచారణ చేయాలి : డాక్టర్ కడియాల



నరసరావుపేట టౌన్, మార్చి 14 ప్రభాతవార్త : గ్రూప్–1 పరీక్షలపై సిబిఐతో విచారణ చేయాలని నియోజకవర్గ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. నిరుద్యోగులకు ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తానని అధికారంలోకి వచ్చి వైకాపా ప్రభుత్వం హామీ అమలు చేయలేదన్నారు. గ్రూప్–1 పరీక్షల నిర్వహణలో భారీ కుంభకోణం జరిగిందన్నారు. చంద్రబాబు హయాంలో 2018లో గ్రూప్–1 నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా పరీక్షల నిర్వహణ, ప్రశ్నా పత్రాల మూల్యాంకణ పలుమార్లు చేయడం వలన న్యాయస్థానం పరీక్షలను రద్దు చేసిందన్నారు. ఉద్యోగాలను అమ్ముకొని రూ.150 కోట్లను వైకాపా మింగిందన్నారు. పరీక్షలపై తక్షణమే విచారణ చేయాలని డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ కార్యాలయంలో మహిళా దినోత్సవం



నరసరావుపేట టౌన్, మార్చి 14 ప్రభాతవార్త : స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో మహిళా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి. శ్రీనివాసరావు, అధికారులు టి.వి.ఎ –ాగలక్ష్మి, టి.మానస తదితరులు పాల్గొని మాట్లాడారు. మహిళలు అనేక రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. ఆర్టీసీలో కండక్టర్లుగా, సూపర్‌వైజర్లుగా, డిపో మేనేజర్లుగా ఉన్నతంగా రాణిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. మహిళలు అనేక రంగాలలో రాణిస్తూ విప్లవాత్మకమైన విజయాలు సాధిస్తున్నారన్నారు. ఇంటి బాధ్యతలను నిర్వర్తిస్తూనే వారివారి రంగాలలో విజయాలను అందుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, అవార్డులు అందజేశారు. అధికారులు ఎన్.వి.రావు, ఎం.జె.వి.ప్రసాద్, డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి, మెడికల్ ఆఫీసర్ నంద్యాల నరసింహారెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### సిఎంను కలిసిన డాక్టర్ కారసాని



నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా సిఎం వై.ఎస్.జగన్ ఆయనను ఆప్యాయంగా పలకరించారు. నరసరావుపేటతో పాటు పల్నాడు జిల్లాలో వైద్యరంగం, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యసేవలను ఈ సందర్భంగా తెలియజేశారు. డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సిఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని కలవడం సంతోషంగా ఉందని, మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలియజేశారు.

### పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన విద్యాశాఖ అధికారులు



కారంపూడి, మార్చి 14 ప్రభాతవార్త: పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని డిప్యూటీ డీఈఓ వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ నెల 18వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు కేంద్రాలను తనిఖీ చేశారు. సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ పరీక్షా కేంద్రంగా గుర్తించారు. 800 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. డిప్యూటీ డీఈఓ వెంట ఎంఈఓలు టి.రవికుమార్, కాంతారావు తదితరులు ఉన్నారు.

### ప్రతి గ్రామానికి రోడ్ల నిర్మాణం: ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



కారంపూడి, మార్చి 14 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మిరియాల గ్రామం నుండి అడిగొప్పుల, జనార్ధనపురం వరకు రూ.8 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన చేశారు. గ్రామాల్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వైకాపా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల ఏడుకొండలు, ఉపసర్పంచ్ దారెడ్డి ప్రభాకరరెడ్డి, మాజీ సర్పంచులు అలవాల వెంకటరెడ్డి, మేకల కోటిరెడ్డి, అల్లం శ్రీనివాసరెడ్డి, ఊట ఆదిరెడ్డి, వడ్డ అంజి, అలవాల పెద వెంకటరెడ్డి, ఎంపీపీ సావిత్రి అల్లయ్య, అల్ల వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ షేక్ షఫి తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థుల సౌకర్యార్థం బోరు మంజూరు**

గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పడుతున్న నీటి ఎద్దడి నివారణకు ఎమ్మెల్యే పీఆర్కే స్పందించారు. హైస్కూలులో బోరు బావి ఎండిపోవడంతో విద్యార్థులు పడుతున్న అవస్థలు చూసి గ్రామ పెద్దలు ఎమ్మెల్యే పీఆర్కే దృష్టికి తీసుకువచ్చారు. వవెంటనే బోరు మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**నీటి ఎద్దడి నివారణకు సొంత నిధులతో బోర్లు**

వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు మిరియాల గ్రామంలో సర్పంచ్ బత్తుల ఏడుకొండలు, ఉపసర్పంచ్ దారెడ్డి ప్రభాకరరెడ్డి రూ.3 లక్షల సొంత నిధులతో రెండు బోర్లను ఏర్పాటు చేశారు. గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా చూస్తామని తెలిపారు. గ్రామంలో రూ.కోటి 50 లక్షలతో నిలిచిపోయిన సీసీ రోడ్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

### మండలంలోని టిడిపి నేతల పర్యటన



కారంపూడి, మార్చి 14 ప్రభాతవార్త: పట్టణంలోని 291 బూత్ పరిధిలోని ఆదినారాయణ కాలనీలో శంఖారావం – బాబు సూపర్‌సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డిని, ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తెదేపా గెలిచిన తర్వాత అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కటికల బాలకృష్ణ, షేక్ జానిబాష, తండా మస్తాన్‌జాని, కోదాటి బాలకృష్ణ, కాల్వ పేరయ్య, బాలునాయక్, షేక్ నన్నేసా, మొద్దీన్‌సా తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ,జనసేన,భాజపా ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుందాం: పెమ్మసాని చంద్రశేఖర్

కొల్లిపర,మార్చి 14 ప్రభాతవార్త: వైసీపీ నేతలు ఒక ప్రక్క ఇసుకను దోచుకుంటూ సంక్షేమం అని చెప్పుకోవటం విడ్డూరంగా ఉందని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.మండల కేంద్రం కొల్లిపర పాల ఉత్పత్తిదారుల కళ్యాణ మండపంలో జనసేన,టీడీపీచబీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది.తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అద్యక్షతన జరిగిన కార్యక్ర మంలో చంద్రశేఖర్ మాట్లా డుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుం



దన్నారు.తెనాలి జనసేన, టీడీపీ,బీజేపీ కూటమి అభ్యర్థి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పులాంధ్రగా మార్యా రని..వనరులు దోచుకున్నారు. .అభివృద్ధిని అటకెక్కించా రని..ఈ ప్రభుత్వా న్ని ఖచ్చితంగా గద్దె దించాల్సిందే నని. ..జనసేన,టీడీపీ,బిజెపీ కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబాన్ని ఆదుకునే పాలన తెస్తామన్నారు.సామాన్యులను ఇబ్బందులు పాలు చేసే విధంగా వైసీపీ ప్రభుత వ్వం పాలన కొనసాగిందన్నారు.గతంలో ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా పాలన సాగిస్తే ఇప్పుడు ప్రతి కుటుంబాన్ని కష్ట పెట్టే విధంగా పాలన సాగుతుందన్నారు.జనసేన,టీడీపీ,బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు.చంద్రబాబునాయుడు అనుభవం,పవన్‌కళ్యాణ్ ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పంథాలో ముందుకు నడుపుతామన్నారు.ఒకప్పుడు కొల్లిపర మండలం ఉమ్మడి



గుంటూరు జిల్లాలోనే అభివ ృద్ధిలో నంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు మండలాన్ని యానిట్‌గా తీసుకుని కోట్లాది రూపాయలతో అభివృ దింద పనులకు శ్రీకారం చుట్టామ న్నారు.ఒక్కడ రైతులు కూడా రాష్ట్రం మొత్తాని కి ఆదర్శంతం గా నిలిచిన తీ పరిస్థితి ఉందన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈ ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక తెనాలి నియోజకవర్గంలో 6 గురు కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే జనసేన పార్టీ నుండి ఆ కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నామన్నారు.గతంలో రూ.35 కోట్లతో మండలంలో మంచినీటి సదుపాయం కల్పించామన్నారు.ఈ ప్రభుత్వానికి నెల రోజులు మా త్రమే గడువు ఉందన్నారు.గడసిన ఈ ప్రాంతంలో ఐదేళ్ళు పాటు వనరులను అడ్డంగా దోచేసారు...ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు సొంత ఆస్తులు పెంచుకునేందుకు ప్రధాన్యత ఇచ్చారన్నారు.సామాన్యుడిని ఆదుకునే విధంగా ముందుకు వెళతామన్నారు.ఈ నెల 17 వ తేదీ చిలకలూరిపేట వేదికగా మూడు పార్టీలు నిర్వహిస్తున్న బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరు కానున్నట్లు చెప్పారు.ఈ సభను విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకాని శివాలయ పాలకమండలి సమావేశం



పెదకాకాని, మార్చి14ప్రభాతవార్త: పెదకాకానిశ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థాన ధర్మకర్తల మండలి సమావేశము గురువారం ఉదయం ధర్మకర్తల మండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు అధ్యక్షతన జరిగినది. దేవస్థానము నందు ధర్మకర్తల కార్యాలయంలో భక్తుల రూముల నిర్మాణం, భక్తులకు వసతి సౌకర్యములపై చర్చించారు.ఆలయజమాఖర్చు అమోదము తెల్పినట్లు దేవస్థాన ఉపకమీషనర్ దాసరశ్రీరామవరప్రసాదరావుతెలిపారు.ఈసమావేశంలో పాలకమండలి ఛైర్మన్,పాలకమండలి సభ్యులు, అలయఅధికారులు పాల్గొన్నారు.

## సిబార్ దంతవైద్య కళాశాలకు న్యాక్ ఎఆర్ గుర్తింపు

పెదకాకాని,మార్చి14ప్రభాతవార్త: తక్కెళ్ళపాడులోని సీబార్ దంత వైద్యకళాశాలకు నేషనల్ అస్సెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(ఎన్.ఎ.ఎ.సి)భారతప్రభుత్వ సంస్థచే న్యాక్ ఏ గుర్తింపు లభించినదిమొదటి ప్రయత్నములోని న్యాక్ ఏ గుర్తింపు సాధించి దేశంలోనే అతికొద్ది దంతవైద్య కళాశాల సరసన చేరడము గర్వించదగిన విషయము.రెండు తెలుగు రాష్ట్రాలల్లో నే న్యాక్ ఏ గుర్తింపు పొందిన



తొలికళాశాల కావడము నిజంగా హర్షించదగిన విషయము .జనవరి నెలలో జరిగిన న్యాక్ తనిఖీల్లో నవీన పద్ధతులలో అత్యుత్తమ విద్యాబోధన, అధునాతన దంతవైద్య పద్ధతులు, దంతవైద్య పరిశోధనలు, సామాజికదంతవైద్య శిబిరాల నిర్వాహణ మొదలగు అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి సిబార్ దంతవైద్యకళాశాల ఈ ఘనతను సాధించింది.ఈసందర్భంగా కళాశాల డీన్ డా॥ఎల్. కృష్ణప్రసాద్,అధ్యాపకులను,విద్యార్థినీ విద్యార్థులను అభినంధాంచారు.ఈగుర్తింపుతో రాబోయే రోజుల్లో సిబార్ దంత వైద్యకళాశాలకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో వివిధ కళాశాలలు,విశ్వవిద్యాలయాలతో కలిసి సంయుక్త పరిశోధనలుదంతవైద్యవిద్యలో నూతన ఒరవడులు మొదలగు అంశాలపై పనిచేసి అవకాశం లభిస్తుందని తెలిపారు.

## జనసేన, టిడిపి, బిజెపి సమన్వయ కమిటీ సమావేశం

సత్తెనపల్లి, మార్చి 14 ప్రభాతవార్త : పట్టణంలో జనసేన, టిడిపి, బిజెపి సమన్వయ కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావులు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వైకాపా నుండి రాష్ట్రాన్ని రక్షించడమే ధ్యేయంగా ముందుకు



పోవాలన్నారు. రాష్ట్ర ప్రజలు ఐదు సంవత్సరాలుగా బాధ పడుతున్నట్లు తెలిపారు. మూడు పార్టీలు ఏకమైతేనే రాష్ట్రాన్ని రక్షించుకోగల్గుతామని తెలిపారు. ఈ నెల 17న మూడు పార్టీల ఉమ్మడి బహిరంగ సభ జరుగుతుందన్నారు. సభ ముఖ్య ఉద్దేశం రాష్ట్రాన్ని రక్షించుకోవడమేనన్నారు. అత్యధిక మెజార్టీతో సత్తెనపల్లిలో టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను గెలిపించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ముస్లింల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

సత్తెనపల్లి, మార్చి 14 ప్రభాతవార్త : ముస్లింల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని ఆ పార్టీ నాయకులు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించారు. టిడిపి, బిజెపి పార్టీలు ముస్లింలకు అన్యాయం చేస్తున్నాయని మంత్రి అంబటి అనడం సరికాదన్నారు. ముస్లింలు అమాయకులు కాదన్నారు. అన్న



ఎన్టీఆర్ హయాం నుండి టిడిపి ముస్లింలకు పెద్దపీత వేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వంలో ముస్లింలు రాష్ట్రపతి చేశారని గుర్తు చేశారు. వైకాపా ప్రధాని మోడీ వద్ద సాగిలపడుతుందన్నారు. విదేశీ విద్య, దుల్హన్ పథకం, మైనార్టీ రుణాలు, రంజాన్ తోఫా రద్దు చేశారని వైకాపాను విమర్శించారు. ముస్లింలు టిడిపిని మాత్రమే నమ్ముతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ పెద్ద కరిముల్లా, సయ్యద్ మహబూబ్, షేక్.జానీ, ఖాజావలి, సయ్యద్ ఖాశిం, నూర్‌బాషా, ఆలీ, సుభాని, నాగులు, సయ్యద్ కలీ, షేక్.అహ్మద్, షేక్.బాబు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం



సత్తెనపల్లి, మార్చి 14 ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం పట్టణంలోని 29వ వార్డులో గురువారం నిర్వహించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భవతులకు పోషకా హారంపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతో ఉండే పోషకాల గురించి వివరించారు. కొర్రలతో కొన్ని వంటకాలు చేయించారు. పిల్లల ఎదుగుదలకు అవసరమైన అంశాలను తెలియజేశారు. శారీరక, మానసిక ఆరోగ్యం ముఖ్యమన్నారు. సూపర్‌వైజర్ ప్రమీల, అంగన్‌వాడీ టీచర్లు ఆదెమ్మ, వెంకటలక్ష్మి, జోత్స్నరాణి, సరోజిని పాల్గొన్నారు.

## కన్నాను కలిసిన బిసి సమన్వయ కమిటీ



సత్తెనపల్లి, మార్చి 14 ప్రభాతవార్త : బిసి సమన్వయ కమిటీ నాయకులు మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను గురువారం కలిశారు. పట్టణంలోని రఘురాంనగర్‌లో గల మాజీమంత్రి కన్నా క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిశారు. బిసి కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## 'ఎమ్మెల్యే ఆర్కే చొరవతోనే నాయిబ్రాహ్మణులకు సంక్షేమాల కార్యక్రమాలు'


మంగళగిరి, మార్చి 14,ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గ,పట్టణ నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి నియోజవర్గ శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు తాడికొండ ప్రకాష్ మాట్లాడుతూ మంగళగిరి



నియోజకవర్గం ఏర్పడిన నాటినుంచి నేటి వరకు అనేక పార్టీల ప్రతినిధులు శాసనసభ్యులుగా ఎన్నికైనప్పటికీ నాయిబ్రా హ్మణులకు సంబంధించి ఎలాంటి సంక్షేమాలు ఏర్పాటుచేయలేదని,ప్రస్తుత ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి నాయిబ్రాహ్మణ సంఘానికి కమ్యూనిటీ హాలు ఏర్పాటుచేయమని అడిగిన వెంటనే పట్టణంలో అత్యంత విలువైన ప్రదేశంలో మా సంఘానికి కమ్యూనిటీ హాలు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని,ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి కి నాయిబ్రాహ్మణ సంఘం రుణపడి ఉంటుందని నాయి సంఘం పట్టణ అధ్యక్షులు తాడికొండ ప్రకాష్ తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.ఆరే z ఈ నియోజకవర్గంలో చేతివృత్తులు చేసుకునే వారందరికీ దాదాపుగా ఇలాంటి కమ్యూనిటీ హాళ్ళు ఏర్పాటుచేయడం పట్ల చేతివృత్తుల వారందరూ ఎమ్మెల్యేకి అన్ని సందర్భాల్లో తోడుగా ఉంటారని తమ భకి_ని చాటుకున్నారు.కార్యక్రమంలో సంఘం ఉపాధ్యాక్షులు కోడూరి నారాయణ,ప్రధాన కార్యదర్శి ఓబులాపురం వెంకటరత్నం,కమిటీ సభ్యులు ఆదినారాయణ,వెంకటస్వామి,నందిపాటి శ్రీనివాసరావు,నరేష్, అంజి,శివరామకృష్ణ, సీనియర్ నాయకులు సంఘీయులు పాల్గొన్నారు.

## వివిఐటిలో చిప్ డిజైనింగ్ పై సదస్సు

పెదకాకాని,మార్చి14ప్రభాతవార్త: వివిఐటి కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం,ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో డిజైన్ సింథసిన్ అండ్ పవర్ ఎస్టిమేషన్‌అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా అమెరికాకు చెందిన బ్రాడ్కామ్ సంస్థ రిసెర్స్ అండ్ డవలప్మెంట్ ఇంజనీర్ వంశీగోపాల్ హజరయ్యారు.ఈ



కార్యక్రమంలో వంశీగోపాల్ చిప్‌తయారీ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయనీ, స్మార్ట్‌వెహికల్స్ ఎలక్ట్రికల్ వెహికల్స్ నందు చిపి వినియోగం అధికంగా ఉందని అన్నారు.అధిక ఉష్ణోగ్రత గల ప్రాంతాలలో చిప్ల పనితీరు ఏవిధంగాఉంటుందో విద్యార్థులకు వివరించారు.ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన విద్యార్థులకు విదేశాలలో చిప్ డిజైనింగ్, ఎంబైడెడ్ సిస్టమ్స్ వి.ఎల్.ఎస్.ఐ డిజైన్ రంగాలలో మంచి అవకాశాలు ఉన్నాయని విద్యార్థులువాటిపై దృష్టిసారించాలని సూచించారు.ఈకార్యక్రమములో ప్రిన్సిపల్ డా॥వై.మల్లిఖార్జునరెడ్డి, అకడమిక్ డీన్.డా.కె.గిరిబాబు, ఈఈఈ విభాగాధిపతి డా.ఎ.వి.నరేష్‌బాబు, విద్యార్థులు, అధ్యానకులు పాల్గొన్నారు.

## బడి పిల్లలచే పనులు!

కారంపూడి, మార్చి 14 ప్రభాతవార్త: ఆడుతూపాడుతూ చదువుకోవాల్సిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో వెట్టి చాకిరీ చేయాల్సిన దుస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో





చదువుకునే విద్యార్థుల సంక్షేమం కోసం పాఠశాలలను నాడు–నేడు కింద సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది అమ్మఒడి, గోరుముద్ద వంటి పథకాలు ప్రవేశపెడుతుంటే ఉపాధ్యాయులు మాత్రం విద్యా హక్కు చట్టాన్ని విస్మరిస్తున్నారు. తల్లిదండ్రుల తాము పడిన కష్టాలు తమ పిల్లలు పడకూడదని చదివిస్తుంటే ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థుల పట్ల బానిసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. మండల కేంద్రమైన కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు ఓ విశిష్టత ఉంది. అక్కడ చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ప్రయోజకులయ్యారు. అలాంటి హైస్కూల్ పరిస్థితి నేడు భిన్నంగా మారింది. విద్యార్థులతో వంట చేయించడం, తరగతి గదులు శుభ్రం చేయించడం, ఇతర పనులకు ఉపయోగిస్తున్నారు. కార్మికశాఖ, విద్యాశాఖ అధికారులు ఎన్నడూ తనిఖీ చేయకపోవడంతో పాఠశాలల్లో విద్యార్థులు కార్మికుల్లా పనిచేసే పరిస్థితి ఏర్పడింది. చదువుకోవడానికి తమ పిల్లలను బడికి పంపిస్తే కూలిపనులు చేయిస్తున్నారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల హెచ్ఎం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు కలుగజేసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ప్రపంచస్థాయి విద్యావకాశాలు కల్పించడమే ధ్యేయం: ఎమ్మెల్యే పీఆర్కే

### ఏపీఆర్‌డీసీలో నూతన తరగతి గదుల ప్రారంభం

విజయపురిసౌత్, మార్చి 14 ప్రభాతవార్త: ప్రపంచస్థాయి విద్యాఅవకాశాలు కల్పించడమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక ఏపీఆర్‌డీసీలో నూతన తరగతి గదుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి నేటి వరకు ప్రతి పేద విద్యార్థికి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అత్యున్నత విద్య అందించడంలో జగనన్న పెద్దపీట



వేశారన్నారు. ఏ పాఠశాల, కళాశాల చూసినా అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నాయన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రూ.1.40 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గురుకుల కళాశాలలో 15 తరగతి గదులు, తరగతి గదిలో 80 మంది విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రపంచ స్థాయి విద్యా అవకాశాలను అందించడం ద్వారా విద్యార్థులు హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల కోర్సులను ఉచితంగా చదువుకునేందుకు వీలు కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో ఏపీఆర్‌డీసీకి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడ చదువుకున్న పూర్వవిద్యార్థులు నేడు ఐపీఎస్, ఐఆర్ఎస్ వంటి ఉన్నత పదవుల్లో ఉన్నారని, రాష్ట్ర, కేంద్ర అధికారులను పెద్దసంఖ్యలో తయారు చేశారన్నారు. ఇప్పుడున్న విద్యార్థులు, పూర్వవిద్యార్థులు భావితరాలకు మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ సెంటర్ నుండి ఎన్ఎసీసీ క్యాడెట్ బృందంతో కవాతు నిర్వహించి మేళతాళాలతో కళాశాలకు చేరుకుని, కొబ్బరికాయ కొట్టి తగరతి గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లుస్వామి, ఎంపీటీసీ తనయుడు మండల నాయకులు బూడిద శ్రీనివాసరావు, ఉప ఎంపీపీ పోతిరెడ్డి సుజాతకోటిరెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల ఛైర్మన్ బూడిద సైదులు, మాజీ జడ్పీటీసీ శౌరెడ్డి గోపిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వీరారెడ్డి, కాంట్రాక్టర్ నిమ్మగడ్డ నవీన్‌కృష్ణ, విశ్రాంత డీఈ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జేఈ బాబుమియా, డీఈఈ వెంకట సుబ్బయ్య, తంగిరాల రామిరెడ్డి, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, మత్స్యకారుల ప్రెసిడెంట్ కారె ముసలయ్య, మాజీ ప్రెసిడెంట్ మైలపల్లి నూకరాజు, బీర్నడి రమేష్, రత్నం, అశోక్, సునీల్, పూరి, ఆనంద్, సుమన్, అప్పలరాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాజుపాలెం, మార్చి 14 ప్రభాతవార్త : జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు తోట నరసయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టిడిపి, బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. జనసేన పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ముందుకెళ్ళాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల హనుమంతరావు, కేదారి రమేష్, పసుపులేటి వెంకటేశ్వర్లు, చెవుల ఆంజనేయులు, ఎన్.కోటేశ్వరరావు, టిడిపి నాయకులు వలిరాజు, గోపి, గరిట శివ, పెద్దింటి రాకేష్, నరేంద్ర, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## అనుచరుల నిర్ణయమే శిరోధార్యం

### --ఏ పార్టీలో చేరేది 2రోజుల్లో స్పష్టత నిస్తా: ఆకురాతి నాగేంద్రం

మంగళగిరి, మార్చి 14,ప్రభాతవార్త : అనుచరుల నిర్ణయం మేరకు తాను ఏపార్టీలో చేరాలనే విషయంపై నిర్ణయం తీసుకుంటానని వారి అభిప్రాయమే తనకు శిరోధార్యమని ఆకురాతి నాగేంద్రం అన్నారు.భారతీయ జనతాపార్టీ మంగళగిరి పట్టణ అధ్యక్షులుగా,వివిధ పదవుల్లో పనిచేసిన ఆయన ఆపార్టీకి రాజీనామా చేశారు.కొద్దిరోజుల తర్వాత మంగళగిరి,పెదవడ్లపూడి పరిధి కోకా కోలా వద్దగల తోటలో తన అనుచరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఆకురాతి నాగేంద్రం రాజకీయ పార్టీ చేరికపై వారంతా తమ నిర్ణయాన్ని




వెల్లడించారు.తెలుగుదేశం పార్టీలో చేరితే మేలని,అదే సరైన నిర్ణయమని మెజార్ట అనుచరులు అభిప్రాయపడ్డారు.కొందరి అభిప్రాయాలను సందేశాల రూపంలో కోరని ఆకురాతి నాగేంద్రం రాజకీయ పార్టీ చేరికపై రెండురోజుల్లో స్పష్టమైన నిర్ణయాన్ని వెల్లడిస్తానని పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు తగినట్లుగా ప్రజలకు సేవ చేయాలంటే ఏదో ఒక రాజకీయ పార్టీలో ఉండడం అనివార్యమని ఆయన అన్నారు.మెజార్టీ సభ్యుల అభిప్రాయం మేరకు తన నిర్ణయాన్ని ప్రకటిస్తానన్నారు.మాచర్ల శ్రీనివాసరావు,కొల్లి వెంకట్రావు,మునగాల శ్రీనివాసరావు,నందం రత్నగిరి,గోలి నాగార్జున ఆధ్వర్యంలో నాగేంద్రం అనుచరులు,మిత్రులు హాజరయ్యారు.

**--సొంత నిధులతో రత్నాల చెరువు అభివృద్ధి**

ఆకురాతి నాగేంద్రం తన సొంత నిధులతో రత్నాల చెరువు ప్రాంతాభివృద్ధికి ఎంతగానో కృషిచేశారు.రత్నాల చెరువు అభివృద్ధి సాధికార కమిటిని ఏర్పాటుచేసి ఇళ్ళ స్థలాల సాధనకోసం పోరాటం చేశారు.100మందితో ఏర్పాటైన అభివృద్ధి కమిటి ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో ప్రధానంగా రత్నాల చెరువు నుంచి జాతీయ రహదారికి చేరుకునే మార్గంలో రూ.2లక్షల సొంత నిధులతో మట్టి వేయించారు.కరోనా సమయంలో నిరంతరం కూరగాయల పంపిణీ,ఆహారం సరఫరా వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

### కొనసాగుతున్న మహేష్ రిలేనిరాహారదీక్ష



మంగళగిరి, మార్చి 14,ప్రభాతవార్త : గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష 4వ రోజు కొనసాగింది.దీక్షకు మద్దతుగా రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణుమాధవ్ తమ సంఘీభావం తెలుపుతూ స్వర్ణకార కార్పొరేషన్ కోసం పారేపల్లి మహేస్ చేస్తున్న ఈ ఉద్యమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణకారుల తమ మద్దతు తెలియజేస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్వర్ణకారులు ఆమరణ నిరాహా దీక్షలు ప్రారంభించి స్వర్ణకారుల సమస్యలను పెడచెవిన పెడుతున్న ప్రభుత్వాన్ని తమ ఓటుతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జనసేన చేనేత విభాగ రాష్ట్ర అధ్యక్షులు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు,జనసేన ఎన్‌టిఎంసి మైనార్టీ సెల్ అధ్యక్షులు సుభాని,కృష్ణాజిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి దమరసింగ్ ప్రకాష్,బిసి సంక్షేమ సంఘం విజయవాడ నగర అధ్యక్షుడు చిప్పాడ చందు,మంగళగిరి స్వర్ణకార సంఘం నాయకులు జొన్నాదుల చలపతిరావు,మంద్రు రాము,ాటాబత్తుల రాంబాబు,యోగేశ్వరరావు,వెనిగళ్ళ శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.గత నాలుగురోజుల నుంచి చేస్తున్న దీక్షలకు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాలేదని,ఇకనైన స్పందించకపోతే ఈ ఉద్యమం తీవ్రరూపం దాలుస్తుందని పారేపల్లి మహేష్ తెలిపారు. పట్టణ స్వర్ణకార సంఘం సీనియర్ నాయకులు చిల్లపల్లి శ్రీనివాస్,జొన్నాదుల చలపతిరావు,దీక్ష చేసిన వారందరికీ నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహార దీక్షను విరమింపచేశారు. 5వరోజు దీక్ష రేపు ఉదయం ప్రారంభమవుతుందని తెలిపారు.



నాట్యం..ఆమెకు ప్రాణం.. భరతనాట్యం.. కూచిపూడిపై ఆసక్తి. ఓవైపు కళాకారిణిగానే రాణిస్తూ ఎంతో మంది చిన్నారులకు నృత్యాన్ని నేర్పిస్తూనే మరోవైపు పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా రాణిస్తున్న కళాకారిణి అరుణ గురించి తెలుసుకుందాం..

ఆమె పేరు వంగిపురపు అరుణ తల్లిదండ్రులు శ్రీనివాసులు, వసంత. రిటైర్డ్ ఎస్‌డిఎఫ్, బిఎస్ఎన్ఎల్‌లో పనిచేస్తారు. మూడో తరగతి నుంచే నాట్యంపై ఆసక్తితో నెల్లూరులో ఉన్న గురువు కుమార్‌రాజు వద్ద భరతనాట్యం, పూర్ణచంద్ర యాచేశ్వరరావు వద్ద కూచిపూడిలో శిక్షణ తీసుకుంది. అనంతరం అంచెలంచెలుగా ఎదిగి విద్యాభ్యాసంలో ఎంఎస్‌సి కంప్యూటర్స్, 2008లో పరిపూర్ణ మహిళ పోటీల్లో అంతిమ విజేతగా నిలవడంతోపాటు, 2006లో బిఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో దేశస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించడంతో పాటు సుమారు 300మందికి పైగా నృత్య ప్రదర్శనలు, విశిష్ట ప్రాశస్త్యం పొందిన దేవాలయాల్లో తన నాట్యాలయం తరపున సుమారు 50కి పైగా నాట్య మరియు సంగీత ప్రదర్శనలు

# చిన్నారులకు శిక్షణ నిస్తూ..

ఎం.ఏ భరతనాట్యంలో బంగారుపతకం సాధించడంతోపాటు, ఎంఏ కర్ణాటక సంగీతంలో శిక్షణ పొందడంతోపాటు,ఎం.ఈడి చేసింది. అంతేకాకుండా డిఎస్సీలో నెల్లూరు జిల్లాలోనే రెండో ర్యాంకు సాధించి తన సత్తా చాటింది. ప్రస్తుతం భరతనాట్య, సంగీత శిక్షణ తరగతుల నిర్వహణతో పాటు సిద్ధార్థ స్కూల్‌లో చిన్నారులకు విద్యతో పాటు నాట్యరంగంలో కూడా శిక్షణ ఇస్తోంది. శ్రీశివజ్ఞ, వివానీ నాట్యాలయం ద్వారా సంగీతం, నాట్యం, శిక్షణలో సూమారు 50మందికి పైగా శిక్షణ ఇస్తోంది. సాధించిన అవార్డులు.. ఇవ్వడం ఆమెకు భరతనాట్య, కూచిపూడిలో నృత్యంపై ఉన్న ఆసక్తికి నిదర్శనం. మహా శివరాత్రి ఉత్సవాల్లో శ్రీకాళహస్తిలోని ధూర్జటి కళా ప్రాంగణంలోను, తిరుమల, తిరుపతి, తిరుచానూరు, కాణిపాకం, శ్రీశైలం ఆలయాలతో పాటు హైదరాబాదు, విజయవాడ వంటి చోట్ల ప్రదర్శనలు ఇచ్చి అందరి మన్ననలు పొందారు. పదోతరగతి అనంతరం తండ్రికి ఉద్యోగరీత్యా శ్రీకాళహస్తికి బదిలీ కావడంతో అరుణ ఇక్కడి నుంచే నృత్యం, చదువును కొనసాగిం చారు. అనంతరం తెనాలికి చెందిన శ్రీకాంత్‌శర్మతో 2004లో వివాహం జరిగింది. తిరుపతిలోని ఎస్వీ సంగీత కళాశాలలో గాత్ర సంగీతంలో డిప్లొమా పూర్తి చేసి, పద్మావతి యూనివర్సిటీలో ఎంఎప భరతనాట్యం పూర్తి చేశారు. ఈసందర్భంగా అరుణ ప్రభాతవార్తతో మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి పట్టుకొమ్మలైన సంగీత, నృత్య కళారంగానికి సేవచేయడం, ఈరెండు లలిత కళలను అందరికీ అందుబాటులో ఉండేటట్లు కృషిచేయడం, కళలపై ఆసక్తి ఉన్న నిరుపేద చిన్నారులకు శిక్షణ ఇవ్వడం అని ఆమె పేర్కొన్నారు. కళలపై ఆసక్తి ఉండి ఆర్థిక సోమత్తు వారికి ఉచితంగా శిక్షణ ఇస్తాన్నారు.

- సి.మెహర్‌కుమార్

# ఆమె 'ట్రాక్టర్ క్వీన్ ఆఫ్ ఇండియా'!



**అనుకున్నది సాధించాలంటే కృషి, పట్టుదల మాత్రమేకాదు, ఎంత పెద్దరిస్కే అయినా చేసే సాహసం ఉండాలి? సక్సెస్ సాధిస్తామా లేదా అనే భయాలు ఒక ప్రయాణ ప్రారంభంలో చాలా ఉంటాయి. కానీ తప్పదు. విజయతీరాలను అందుకోవాలి అంటే సాహసం చేయాలి. అలా దృఢ సంకల్పంతో 'ట్రాక్టర్ క్వీన్ ఆఫ్ ఇండియా'గా పేరు సంపాదించుకున్న సాహసి గాథ తెలుసుకుందాం..**

ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికా శ్రీనివాసన్. కేవలం పురుషులకు మాత్రమే పరిమితం అనుకున్న రంగంలోకి దూకి చాలా పెద్ద సాహసమే చేశారు. ఆమె పట్టుదల ఆత్మ విశ్వాసం అలాంటిది మరి. రూ.10,000 కోట్ల కంటే ఎక్కువ ఆదాయంతో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారుగా ఎదిగారు. మహిళలు కూడా సమర్థులని ఏ రంగంలోలోనై సత్తాచాటగలరని ప్రపంచానికి చాటిచెప్పిన మహిళా పారిశ్రామికవేత్త, షీరో మల్లికా శ్రీనివాసన్.

1959లో జన్మించిన మల్లికా శ్రీనివాసన్ మద్రాస్ యూనివర్సిటీ డిగ్రీని, అమెరికాలోని పెన్సిల్వేనియా యూనివర్సిటీకి చెందిన వార్టన్ స్కూల్‌లో ఎంబిఎ పట్టా పొందారు. ఆ తరువాత అమెరికా నుంచి తిరిగొచ్చి 1986లో కుటుంబ వ్యాపారంలో చేరారు. ఈ కంపెనీని చెన్నైని 'డెట్రాయిట్ ఆఫ్ ఇండియాగా మార్చడంలో కీలక పాత్ర పోషించిన, దివంగత ప్రసిద్ధ పారిశ్రామికవేత్త ఎస్ అనంతరామకృష్ణన్ 1960లో చెన్నైలో ప్రారంభించారు. వ్యాపారంలో అడుగు పెట్టింది మొదలు తన కృషి సాహసోపేతమైన నిర్ణయాలతో కంపెనీని బహుళ-మిలియన్ డాలర్ల వ్యాపారంగా మార్చింది. రైతులు ఆకాంక్షల్ని, ట్రెండ్‌లను గుర్తించి దానికనుగుణంగా సంబంధిత ఉత్పత్తులుండేలా చూసుకున్నారు. మధ్య తరగతి, వ్యవసాయ ప్రజల కోసం తన చౌకైన ట్రాక్టర్లను అందించడం మొదలు పెట్టారు. అలాగే గ్రామీణ ప్రాంతాలకు వెళ్లినపుడు, అక్కడ టీ షాపుల వద్ద ఆగి, వ్యవసాయ పద్ధతులు, సమస్యలు, తెలుసుకోవడం, ఎలాంటి పరిష్కారాలు కావాలనుకుంటున్నారో అడిగి తెలుసుకునేవారట.

అయితే మార్కెట్ హెచ్చు తగ్గులు ఉన్నప్పటికీ మల్లిక పట్టుదలతో ముందుకు సాగారు. సహేతుకమైన ధరలతో వృద్ధిని కొనసాగించారు. చివరికి మహీంద్రా అండ్ మహీంద్రా తర్వాత భారతదేశంలో రెండువ అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారుగా కంపెనీని నిలబెట్టారు. 1961లో కేవలం ఒక ట్రాక్టర్ మోడల్‌తో కంపెనీ వార్షిక టర్నోవర్ రూ. 10,000 కోట్లు, ఆమె టర్కీలో ఒక కర్మాగారాన్ని కూడా స్థాపించారు. వ్యాపారం రంగంలో ఆమెచేసిన సేవలకు గుర్తింపుగా 2014లో ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. మల్లికా భర్త ఇండియన్ బిలియనీర్ వేణు శ్రీనివాసన్ టివిఎస్‌మోటార్ సిఎండిగా ఉన్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు.



మల్లికా శ్రీనివాసన్ ఎజిసిఇ, టాటా స్టీల్ అండ్ టాటా గ్లోబల్ బెవరేజెస్, అలాగే చెన్నైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి), ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి), ఎగ్జిక్యూటివ్ బోర్డు బోర్డులలో కూడా ఉన్నారు. మల్లికా స్విగ్గీ బోర్డులో స్వతంత్ర డైరెక్టర్ పదవి నుండి తప్పుకున్నారు. స్విగ్గీ నెట్‌వర్త్ రూ.68918 కోట్లు. ఫోర్బ్స్ ప్రకారం రూ.23,625.96 కోట్ల నికర విలువతో 83వ సంపన్న భారతీయురాలిగా నిలిచింది. ఫోర్బ్స్ ఇండియా ఉమెన్ లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుతోపాటు, ఫోర్బ్స్ ఆసియా టాప్ 50 ఆసియన్ పవర్ బిజినెస్ ఉమెన్‌లలో ఒకరిగా నిలిచారు. జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులకుఎప్పటికీ తలొగ్గకూడదని ఆమె చెబుతారు. ఎల్లప్పుడూ అవకాశాల కోసం వెతుకుతూనే ఉండాలంటారు. అంతేకాదు చేసే పనిని ప్రేమించడమే తన సక్సెస్ మంత్రా అంటారు మల్లికా శ్రీనివాస్. డౌన్ టు ఎర్త్‌గా ఉండే ఆమె వ్యక్తిత్వం, వ్యాపార రంగంలో రాణించాలనుకునే ఎందరో అమ్మాయిలకు నిజమైన ప్రేరణ. ▯

# పిల్లలు అబద్ధాలు ఆడుతున్నారా?



ఎదిగే చిన్నారులు చెప్పే ముద్దు ముద్దు మాటలకు మురవకుండా ఉండలేం. కానీ, చిన్న విషయానికే వారు అబద్ధాలు చెబుతోంటే మాత్రం అడ్డుకట్ట వేయాల్సిందే అంటారు మానసిక నిపుణులు.

**అంచనా వేయండి..** పిల్లలు అబద్ధం చెబుతున్నారని తెలిసినవెంటనే వారిని కొట్టడమో, తిట్టడమో చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా అలా చేస్తే వారు తరవాత కూడా మీ నుంచి తప్పించుకోవడానికి ఈ అలవాటుని కొనసాగించే అవకాశం ఉంది. అందుకే, ముందు అలా ఎందుకు చెప్పారో తెలుసుకోండి. దీనికి మీ ఇంటి వాతావరణం లేదా మరే ఇతర ప్రభావాలన్నా వాళ్ల మీద పనిచేస్తున్నాయో గమనించి పరిష్కారం వెతకండి.

**వాస్తవాలను వివరించండి..** వారేదైనా విషయం దాచడానికే ఆ పని చేస్తుంటే అలా చేయడం వల్ల జరిగే నష్టాన్ని వివరించండి. దాన్ని మీతో పంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనం చెప్పండి. ఒకవేళ వారు చెప్పిన విషయంలో అసలు వాస్తవాలు మీకు తెలిస్తే.. వారికి అర్థమయ్యేలా చెబితే మరోసారి ఆ పని చేయరు.

**మీరే రోల్‌మోడల్..** చాలా ఇళ్లల్లో పెద్దలు పిల్లలు ఏం చేయకూడదో, ఎలా ఉండకూడదో చెబుతారు. కానీ, ఆచరణలో తాము మాత్రం ఆ పనిచేయరు. పైగా ఒక్కోసారి చిన్నారులతోనే నేను ఇంట్లో లేనని చెప్పు, గొలుసు కొనుక్కున్నామని నానమ్మకి చెప్పకు అంటూ వారితోనే అబద్ధాలు చెప్పిస్తుంటారు. మీరు మాత్రం అలా చేయొద్దు. ఆపత్కాలానికి తప్ప మరెప్పుడూ అబద్ధమాడకూడదని అర్థమయ్యేలా మీరు ప్రవర్తించాలి. వారికి రోల్‌మోడల్ కావాలి. ▯

# కోకోనట్ ష్రింప్

కావలసిన పదార్థాలు: మైదాపిండి: అర కప్పు, మిరియాల పొడి: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, బ్రెడ్ పొడి: ఒక కప్పు, ఎండుకొబ్బరి తురుము: అరకప్పు, గుడ్లు: రెండు, పిచ్చి రొయ్యలు : ఒక కప్పు, మయోనీజ్ : అర కప్పు, స్పైసీ చిల్లీ సాస్ : ఒక టేబుల్ స్పూన్, థాయ్ స్వీట్ చిల్లీ సాస్ : ఒక టేబుల్ స్పూన్.



.. తయారీ విధానం : ఒక పెద్ద గిన్నెలో మైదాపిండి, ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. మరో గిన్నెలో కొబ్బరి తురుము, బ్రెడ్‌పొడి వేసి కలపాలి. మూడో గిన్నెలో గుడ్ల సొన వేయాలి. ఇప్పుడు శుభ్రం చేసుకున్న ఒక్కో రొయ్యను ముందుగా పిండి, తర్వాత కొబ్బరి మిశ్రమం, చివరగా గుడ్డు సొనలో ముంచి పక్కన పెట్టాలి. వాటన్నిటినీ ఎయిర్ ఫ్రైయర్ బాస్కెట్‌లో పెట్టి, 400 డిగ్రీల దగ్గర ఉడికించాలి. దానికి 10-12 నిమిషాల సమయం పడుతుంది. వీటిని మయోనీజ్, చిల్లీ సాస్ మిశ్రమంతో నంజుకుని తింటే రుచిగా ఉంటాయి. చక్కని సాయంకాల ఫలహారం ఇది.

# పదార్థాలు పాడవకుండా..

తీరిక లేని జీవితంలో ఏ రోజు కారోజు వెళ్లి.. తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతి. అందుకు బదులుగా కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రం చేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే సరి. ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు. మందంగా ఉంటాయి. సీల్ వేసినట్టుగా ఉండి.. కాయలు, పండ్లను మరింత తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. ఒకదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్ సంచేల్లో లంచ్‌తో సహా చిరుతిళ్లు, పానీయాలను కూడా భద్రం చేసేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయకుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు. డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు.

# ఎండకి రంగు మారితే..

వేడి దంచేస్తోంది కదా! రోజూ కొద్దిసేపు అలా బయటికి వెళ్లిచ్చినా చాలు. చర్మం రంగు మారిపోతుంది. ట్యాన్ పట్టేసిందని తెగ తిట్టేసుకుంటాం. కానీ చర్మ కణాలను యూవి కిరణాల బారి నుంచి రక్షించే ప్రక్రియే ఇది. ఎంత మంచిదైనా చర్మం భిన్న రంగుల్లో కనిపిస్తోంటే ఏం బాగుంటుంది? ట్యాన్ని తేలిగ్గా పోగొట్టుకునే ఈ చిట్కాలను పాటిస్తే సరి.



- బంగాళదుంపను సన్నని చక్రాలుగా కోసి, సమస్య ఉన్నచోట రుద్దండి. దీనిలోని క్యాటకోలేజ్ అనే ఎంజైమ్ ట్యాన్‌ను తగ్గిస్తే.. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి.
- ఫైనాపిల్ ముక్కను తీసుకొని మెత్తని గుజ్జులా చేసుకోవాలి. దానికి చెంచా తేనె కలిపి, ట్యాన్ ఉన్న ప్రదేశంలో పూతలా వేయండి. ఇరవై నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు. దీనిలోని ఎ,సి విటమిన్లు దెబ్బతిన్న చర్మకణాలను పునరుత్తేజం చేస్తాయి. బ్రోమెలైన్, యాంటీ ఆక్సి డెంట్లు చర్మం తిరిగి నిగా రించేలా చేస్తాయి.
- స్ట్రాబెర్రీలో ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్లు ఉంటాయి. వీటిని తాజా క్రీమ్‌తో కలిపి, మెత్తగా మిక్సీ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాసి, 20 నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు రంగు మెరుగవడమే కాదు, చర్మానికి కావాల్సిన తేమా అందుతుంది.
- కలబందలోని విటమిన్ ఇ కూడా ట్యాన్‌ను దూరం చేసేదే. దీని గుజ్జును చర్మానికి పట్టించండి. ఎండ వేడి నుంచి తక్షణ ఉపశమనం కలుగుతుంది. ట్యానే కాదు, ఎండ కారణంగా ఏర్పడే ఎర్రదనం, అలర్జీలకూ ఇది మెరుగైన ఔషధం. ▯

# ఆఫీసులో డెస్క్ తుడవండి !



**అలా ఆఫీసులోకి అడుగుపెట్టామో లేదో.. బోలెడు పని ఎదురు చూస్తుంటుంది. ఇక తుడవడం లాంటివన్నీ పెట్టుకోవాలా? అయినా మా పని కాదు. అనిపిస్తోందా! కానీ ఒత్తిడి పెంచే వాటిల్లో ఇదీ ఒకటి ఆట, కాబట్టి.. అదనపు శ్రమ అనుకోకుండా దీనిపైనా దృష్టిపెట్టండి.**

- అందుబాటులో ఉండాలి. అని ఫైల్స్, పేపర్లు వగైరా అన్నీ పక్కన పెట్టుకుంటూ ఉంటాం. తీరా చూస్తేనేమో డెస్క్ అంతా నిండిపోయి కనిపిస్తుంది. గజిబిజి ప్రదేశం మనసునీ చిరాకు పెడుతుంది. కాబట్టి, వీటిని మార్చడం కష్టం అన్నవి మినహా మిగిలినవన్నీ తీసేయండి.
- సిస్టమ్ శుభ్రత క్లీనింగ్ డిపార్ట్‌మెంట్‌ది అనేసుకుంటాం. బాగానే ఉంది కానీ.. పని మధ్యలో ఎప్పుడో వేళ్లను చూసుకున్నప్పుడు మురికిగా కనిపించడం, డెస్క్ మీద చిన్నమరక లాంటివి కనిపించినప్పుడు ఏమనిపిస్తుంది? పొరపాటున ముఖం మీద పెట్టుకున్నానా అనుకోవడం, దానిమీదకే దృష్టిమళ్లడం లాంటివి జరుగుతుంటాయి కదూ! టిష్యూ, లేదా చిన్న వస్త్రాన్ని పెట్టుకోండి. రాగానే ఒకసారి తుడిచేసుకుంటే దృష్టిమళ్లదు.
- చాలా గుర్తుగా పెట్టాం అనుకుంటామా? తీరా అవసరానికి నడ్రాలోని వస్తువులన్నీ ఎన్నిసార్లు తిరగేసినా కావాల్సిన ఫైల్ దొరకదు. ఆందోళన కమ్మేస్తుంది. ఇలా జరగొద్దంటే ఫలానా రోజు ఫలానాది అవసరం అనుకుంటూ ఒక వరస క్రమంలో పెట్టుకోండి. స్టాప్లర్, పెన్, పెన్సిల్, పిన్నులు వంటివాటిని ఒకచోట, రిఫరెన్స్ మెటీరియళ్లను మరోచోట ఇలా సర్దుకోండి. ఎంత తొందరలో ఉన్నా, వాటిని అక్కడే పెట్టేలా అలవాటు చేసుకుంటే సరి.
- చేయమన్నారు కదా అని గంటలకొద్దీ కేటాయించొద్దు. పని పెండింగ్‌లో పడుతుంది. రోజూ రాగానే ఓసారి చూసుకుని పనిలో పడిపోవాలి. వారాంతాల్లో పూర్తయిన ఫైళ్లను తొలగించడం, అనవసరమైన వాటిని కింది డ్రాలో పెట్టడం లేదా తీసేయడం వంటివి చేస్తే చాలు. పని ప్రదేశం శుభ్రం ఉంటుంది, మనసుకీ హాయి. ▯

# ఎర్ర బియ్యంతో ఆరోగ్యం

మనందరికీ మల్లెపూలను తలపించే తెల్లతెల్లటి అన్నమే ఇష్టం. కానీ ఎప్పుడూ కాకున్నా.. వర్షాకాలంలో రెడ్‌రైస్‌తో వండిన అన్నం తినడం శ్రేష్టం అంటున్నారు ఆహార నిపుణులు. అందుకు కారణమూ ఉంది. మామూలు బియ్యంలో కంటే వీటిలో పదింతలు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. కాపర్, ఐరన్, జింక్, సిబిఇ విటమిన్లు విస్తారంగా ఉన్నాయి. అందువల్ల రెడ్ రైస్ అన్నం తింటే రోగనిరోధక శక్తి పెరుగు తుంది. వర్షాల వల్ల వచ్చే సాధారణ అనారోగ్యాలు దరిచేరవు. అంతేకాదు. ఈ అన్నంతో రక్తపోటు తుగ్గుతుంది. ఎముకలు దృఢంగా ఉంటాయి. ఆర్థరైటిస్ ,ఆస్టియోపొరాసిస్ లాంటి సమస్యలు తలెత్తతవు. జీర్ణక్రియ సజావుగా ఉంటుంది. ▯

# అల్లమ మహాప్రభు

12వ శతాబ్దంలో కర్నాటక రాష్ట్రంలో ఒక మహాయోగి శివభక్తుడు ఉండేవాడు. ఆయన పేరు అల్లమ మహాప్రభు. ఆయనకు ఎందరో శిష్యులుంటేవారు. అల్లమ మహాప్రభువును 'మహానీయుడు' అని కీర్తిస్తూ వారు బాగా ప్రచారం చేశారు. ఆ రోజుల్లోనే ఉండిన మరొక్క శివభక్తుడు గోరక్ష. కాయకల్ప అను యోగ మార్గంలో మంచి ప్రావీణ్యాన్ని సంపాదించిన యోగి ఆయన. కాయకల్ప ద్వారా తీన శరీరాన్ని శిల ఎంత కఠినంగా ఉంటుందో అంత కఠినంగా మార్చాడు గోరక్ష. ఒకసారి అల్లమ మహాప్రభును పరీక్షించదలచాడు. ఆయన్ను కలిసి ప్రజలంతా నిన్ను మహానీయుడని పొగడుతుంటే నిజమేననుకొంటున్నావు కాబోలు. నాకంటే గొప్పవాడివా? ముందు ఇదో ఈ ఖడ్గం తీసుకో. దీనితో నీ శక్తి కొద్దీ నన్ను కొట్టు. నా తలపై కొట్టు. ఏమి జరుగుతుందో చూడు. నాకేమీ కాదులే. నీవు జంక వలసిన పనిలేదు. బలంగా కొట్టు, అన్నాడు అల్లమ మహాప్రభు తన రెండు చేతులతో ఖడ్గాన్ని పైకి ఎత్తి గోరక్ష తలపై కొట్టాడు. ఖంగుమని శబ్దం వచ్చింది కానీ గోరక్ష తలపై చిన్నగాయం కాలేదు. ఒక రక్తపు బొట్టూ రాలలేదు. ఎంతో గర్వంతో గోరక్ష, తెలిసిందా నా గొప్పతనం? అన్నాడు. అదే ఖడ్గంతో ఇప్పుడు నేను నిన్ను కొడతాను. అప్పుడు ఈ ప్రజలకు తెలిసి వస్తుంది. నీ ఘనత ఏమిటో అన్నాడు. శివ సంకల్పం నెరవేరుగాక! కానివ్వు అన్నాడు అల్లమ మహాప్రభు. గోరక్ష తన శక్తినంతా వినియోగించి ఖడ్గంతో అల్లమ మహాప్రభు శరీరంవైపు కొట్టాడు. ఆ ఖడ్గం అల్లమ మహాప్రభు దేహంలో నుంచి అటువైపుకి వెళ్లింది కానీ ఆయన శరీరానికి ఏమీ కాలేదు. గోరక్ష తన ఖడ్గాన్ని ఆయన శరీరంలోనుంచి అలు, ఇటు పలుమార్లు తిప్పాడు కానీ అల్లమ మహాప్రభుకి ఏమీ కాలేదు. ఆయన చిరునవ్వు చిందిస్తూ స్థిరంగా నిలబడ్డాడు. అణగిన గర్వంతో గోరక్ష అతని కాళ్లపై పడి ఆయనకు శిష్యుడయ్యాడు.



ఆధ్యాత్మికం


- రాచమడుగు శ్రీనివాసులు.

# కళ్లకి '20' సూత్రం



**ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసరమైతే తప్ప సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీచూసీ సాయంత్రానికి కళ్లు లాగడం, మంటలు వగైరా! మీదీ అదే ఇబ్బందా? అయితే 20-20-20 సూత్రాన్ని పాటించేయండి.**

- అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్లు ఆర్పడం మార్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకుతుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే!
- తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేకపోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది.
- ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి.
- సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలావరకూ వాటిపై భారం తగ్గుతుంది. ▯



15-3pg5.qxd:15-3pg5.qxd 01/01/01 10:01 AM Page 1



## పార్లమెంటులో రైతుల వాణిగా

# ఇండియా కూటమి సర్కార్!



### నాసిక్‌లో రైతులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**నాసిక్, మార్చి 14:** ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రైతువాణిగా నిలుస్తుందని రైతాంగపరిరక్షణకు విధివిధానాలను రూపొంది స్తుందని ఎఐసిసి మాజీ అద్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. నాసిక్‌లోని చంద్‌వాడ్‌లో రైతుర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్సీపీ శరద్‌పవార్; అధినేత శరద్‌ఫవార్; శివసేన యుబిటి ఎంపి సంజయ్ రౌత్‌లతో కలిసి భారత్ జోడోన్యాయ్‌యాత్రలో భాగంగా ఆయన ర్యాలీలో మాట్లాడారు. ఇండియా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుల వాణిగానే నిలుస్తుందని, వారి ఆకాంక్షల సాధనకు కృషిచేస్తుందని, రైతులకు రుణమాఫీ అమలుచేస్తామని, పంటలబీమా పథకం పునర్‌వ్యవస్థీకరిస్తామని రైతులకు గిట్టుబాటుధరలు అందించేందుకుగాను ఎగుమతి దిగుమతి విధానాలను కూడా రూపకల్పనచేస్తామ న్నారు. జిఎస్టీనుంచి వ్యవసాయాన్ని మినహా యిస్తామని, ఒకే పన్ను వ్యవస్థపై పనిచేస్తామని అన్నారు. వాయనాడు ఎంపి కూడా అయిన రాహుల్ మాట్లాడుతూ కనీసమద్దతు ధరలకు చట్టబద్ధత కల్పిస్తామని, స్వామినాథన్ కమిటీ నివేదికలు అమలుచేస్తామన్నారు. దేశంలోని 70శాతం జనాభాకు ఉన్న సంపదతో సరిసమా నంగా కేవలం 20నుంచి 25 మంది సంపన్నుల మధ్యనే ఉన్నదన్నారు. పారిశ్రామికవేత్తలకు నరేంద్రమోడీ ప్రభుత్వం 16 లక్షలకోట్లు రుణాలను రద్దుచేసిందన్నారు. ఈ రద్దుచేసిన రుణాలమొత్తం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి 24 ఏళ్లపాటు ఖర్చుచేయ వచ్చుని, 35 వేల కోట్లు ఇందుకు సంబంధించి ప్రతి ఏటా ఖర్చుచేస్తున్నామని అంతకంటే ఎక్కువ మొత్తాన్ని పారిశ్రామికవేత్తలకు రదు చేసిందంటే ఎంఎన్‌రేగాకు ఈమొత్తం 24 ఏళ్ల పాటు వెచ్చించవచ్చని అన్నారు. గత యుపిఎ ప్రభుత్వం 70వేల కోట్ల రైతు రుణాలను రద్దుచేసిందని గుర్తుచేసారు. సంపన్నుల రుణాలను రద్దుచేస్తుంటే రైతుల రుణాలు కూడా రద్దుచేసి లబ్ధిచేకూర్చాలని కోరారు. అగ్నివీర్‌ల నియామకం లోపభూయిష్టంగా ఉందని, పింఛన్, మార్టిర్‌డమ్ హోదా అంటే అమర వీరుల హోదాను తొలగించడం అన్యాయమని, కేవలం ఆరునెలలపాటే వారికి శిక్షణ ఇవ్వడం లోపభూయిష్టంగా ఉందన్నారు. జవాన్‌లను కిసాన్‌లను పరిరక్షించకపోతే ఏదేశం అయినా ప్రగతిసాధించలేదని అందుకే జైజవాన్; జైకిసాన్ నినాదంతో ముందుకువెళ్లాలని అన్నారు.



## వ్యతిరేకతవల్లనే అభ్యర్థులను మార్చిన బిజెపి!

**న్యూఢిల్లీ, మార్చి 14:** దేశరాజధానిలో పోటీచేసే అభ్యర్థుల జాబితాలను రెండుసార్లు మార్చి మరీ జాగ్రత్తలు తీసుకున్నదంటే బిజెపిపట్ల వ్యతిరేకత ఎక్కువ ఉన్నట్లుగా హైకమాండ్ గుర్తించింది. అందుకోసమే అభ్యర్థులను ఆచితూచి ఎంపిక చేస్తోంది. ఏడుస్థానాల్లో ప్రతి స్థానంపైనా ప్రత్యేక శ్రద్ధను చూపించింది. 2014లో ఢిల్లీలో మొత్తం ఏడుస్థానాలను బిజెపి గెలిచింది. 2019లో కూడా అదే జెండాను ఎగురవేసింది. గెలుపు తప్పదని భావిస్తున్నా ఈసారి ఏడు స్థానాల్లో ఆరు సిట్టింగ్ అభ్యర్థులను మార్చేసింది.

ఇక గాయకుడుగా రాజకీయాల్లోకి వచ్చిన మనోజ్ తివారి ఒక్కడినే కొనసాగించింది. టికెట్లు నిరాకరించినవారిలో హర్ష వర్ధన్, మీనాక్షిలేఖి, రమేష్ బిదూరి, పర్వేష్ సాహిబ్‌సింగ్ వర్మలున్నారు. వీరంతా రెండు పర్యాయాలు ఎంపిలుగా గెలిచినవారే. మరొకరు క్రికెట్‌నుంచి రాజకీయాల్లోకి వచ్చిన గౌతమ్‌గంభీర్, గాయకుడు హంస్‌రాజ్ హాన్స్ ఇద్దరినీ కూడా డ్రాప్ చేసారు. అభ్యర్థుల ఎంపిక కేవలం గెలుపు అవకాశాల ఆధారంగా మాత్రమే జరిగిందని చెపుతు న్నారు. వీరిలో బిదూరి, వర్మలు వివాదాస్పద వ్యాఖ్యలుచేయడంతో పార్టీకి ఇబ్బందులు ఎదుర య్యాయి. ఇక గంభీర్ అయితే ఎన్నికల రాజకీ యాలనుంచి తననుమినహాయించాలని స్వయంగా కోరాడు. గంభీర్ వెనువెంటనే కేంద్రమాజీ మంత్రి హర్షవర్ధన్ కూడా అదేబాటలో నడిచారు. ఈసారి సుష్మస్వరాజ్ కుమార్తె బాన్సురి స్వరాజ్, యోగేంద్ర చందోలియా, హర్ష్‌మల్హోత్రా, ఢిల్లీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత రామ్‌వీర్ సింగ్‌బిదూరి, వాణిజ్యసంఘాల నాయకుడు ప్రవీణ్ ఖండేల్వాల్, కమల్‌జీత్ షెరావత్‌లున్నారు. వీరిలో బాన్సురి స్వరాజ్ మినహా ఇతరులంతా సంస్థాగతంగా పార్టీ రాజకీయాల్లో పెరిగినవారే.

ఇక భోజ్‌పురి చిత్రసీమలో వెలుగు వెలిగిన గాయకుడు నటుడు తివారి సమాజ్‌వాదిపార్టీనుంచి ప్రారంభించి బిజెపిలోచేరారు. ఈశాన్యఢిల్లీనుంచి రెండుపర్యా యాలు ఎన్నికయ్యారు. ఢిల్లీ బిజెపికి అధ్యక్షుడుగా కూడా కొనసాగారు. పూర్వాంచల్ ప్రాంతంనుంచి వచ్చిన వలస నాయకుడుగా చెపుతారు. ఉత్తర యుపి, పశ్చిమ బీహార్ ప్రాంతాన్ని పూర్వాంచల్‌గా పిలుస్తారు. ఇక బిజెపి సంగతి అలా ఉంచితే సీట్ల వాటాపంపకాల్లో ఇండియా కూటమి కాంగ్రెస్, ఆప్‌ల మధ్య ఖరార యింది. కాంగ్రెస్ మూడుస్థా నాలు, ఆప్ నాలుగు స్థానాల్లో పోటీచేస్తుంది. గత ఎన్నికల్లో ఆప్‌కు 18శాతం, కాంగ్రెస్‌కు 22శాతం ఓట్లు వచ్చాయి. బిజెపికి 57శాతం ఓట్లు వచ్చాయి. 2014లో ఆప్‌కు 33శాతం ఓటుషేర్‌వస్తే కాంగ్రెస్‌కు కేవలం 15శాతం మాత్రమే వచ్చింది.



## బీహార్‌లో బిజెపి ఆధిక్యత

### అత్యధికంగా 17 ఎంపి స్థానాల్లో పోటీ

**పాట్నా, మార్చి 14:** బీహార్‌లో బిజెపి డామినేషన్ కనిపిస్తున్నది. మొత్తం 40 ఎంపి స్థానాలకుగాను అత్యధికంగా 17 ఎంపి స్థానాల్లో బిజెపి పోటీ చేయనున్నది. తిరిగి ఎన్డీయే కూటమిలో చేరిన సిఎం నితీష్ కుమార్‌కు చెందిన జెడి గతంలో 17 స్థానాల్లో పోటీ చేయగా ఈసారి 16 స్థానాల్లో పోటీకి పరిమితమైంది. లోక్‌జనశక్తి పార్టీకి చెందిన చిరాగ్ పాశ్వాన్‌కు అయిదు సీట్లు, ఉపేంద్ర కుష్వాహా, జితన్‌రామ్ మాంఝికి చెందిన పార్టీ లకు ఒక్కో సీటు కేటాయించారు. కాగా ఎల్జేపి నేత చిరాగ్ పాశ్వాన్, బిజెపి మధ్య సుదీర్ఘ ప్రతిష్టం భనకు దారితీసింది. బిజెపి తొలుత ఎల్జేపికి ఆరు సీట్లు కేటాయిస్తామని చెప్పింది. అయితే ప్రతిపక్ష కూటమి ఇండియా ఎల్జేపికి ఎనిమిది సీట్లు ఆఫర్ చేసింది. 2019లో బీహార్‌లో ఆపార్టీ గెలిచిన ఆరు స్థానాలతో పాటు పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్ మరో రెండు స్థానాలు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. మరోవైపు బిజెపికి బద్ధుడైన చిరాగ్ పాశ్వాన్ చివరకు అయిదు స్థానాలతో సరిపెట్టుకు న్నాడు. బాబాయ్ పశుపతి పరాస్‌కు తన కోటా నుంచి సీటు ఇవ్వబోనని ఆయనతో సమావేశం తర్వాత వెల్లడించారు.

## బీహార్‌లో 11 లోక్‌సభ స్థానాకు మజ్లిస్ పోటీ!

### పార్టీ రాష్ట్ర చీఫ్ అఖ్తరుల్ ఇమాన్



**కిషన్‌గంజ్(బీహార్), మార్చి 14:** లోక్‌సభ ఎన్నికల్లో మజ్లిస్‌పార్టీ బీహార్‌లోని 11 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తుందని ఆపార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. దర్భంగా, భాగల్పూర్, కారా కత్, బుక్సర్; గయ, ముజఫరాపూర్, ఉజియార్ పూర్‌లతోపాటు సీమాంచల్‌లోని నాలుగుస్థానాలు పూర్ణియా, కటిహార్, అరారియా, కిషన్‌గంజ్ స్థానాల్లో పోటీచేస్తామని వెల్లడించారు. బీహార్‌లోని మొత్తం 40 స్థానాల్లో తమ పార్టీ 11 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తుందని ఆపార్టీ రాష్ట్రచీఫ్ అక్తరుల్ ఇమాన్ చెప్పారు. తమపార్టీ పోటీచేసేస్థానాల్లో ముస్లిం ఓటుబ్యాంకు పుష్కలంగా ఉందన్నారు. మీడియాతో మాట్లాడుతూ మొత్తం 11 స్థానాలకు తమ అభ్యర్థులను పోటీకి దించుతున్నట్లు ఇమాన్ చెప్పారు. కిషన్‌గంజ్‌నుంచి పార్టీ తన అభ్యర్థి త్వాన్ని ఖరారుచేసిందని, ఇతర స్థానాల అభ్యర్థు లను కూడా సత్వరమే ప్రకటిస్తామని చెప్పారు. తమ పార్టీ కేవలం ముస్లింలకు మాత్రమే ప్రాతి నిధ్యం వహిస్తుందన్న వాదనను ఆయన కొట్టివే సారు. మా ఎన్నికల రాజకీయాలు కేవలం ముస్లిం లకే పరిమితం కాలేదని, ముస్లిం ఓటుబ్యాంకు ఉన్న బీహార్ ప్రాంతంపైనే కాదని అన్నారు. వెనుకబాటుతనం, పేదరికం, నిరక్షరాస్యత వంటి వాటిపై తమ పార్టీ పోరాడుతోందని ఇవి ఎక్కడ ఉన్నా తమ పార్టీ వారి శ్రేయస్సుకు కృషిచేస్తుం దన్నారు. 2020 అసెంబ్లీఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు అసెంబ్లీ స్థానాలు గెలిచింది. ఆ తర్వాత నలు గురు ఎమ్మెల్యేలు ఆర్జేడీతో కలిసి వెళ్లిపోయారు. పార్టీకి సీమాంచల్‌లో మంచి పట్టు ఉందని మొత్తం 24 అసెంబ్లీ, నాలుగు పార్లమెంటరీ స్థానాలు న్నాయని ఇమాన్ గుర్తుచేసారు. పూర్ణియా, కిషన్ గంజ్, అరారియా స్థానాలు గెలిచింది. అరారియా జిల్లాలో జోకిహట్‌స్థానం గెలిచింది. ఇటీవలే పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సీమాంచల్ పర్యటనలో కొన్ని ర్యాలీల్లో ప్రసంగిం చారని, అప్పుడే కిషన్‌గంజ్‌కు తన అభ్యర్థిత్వం ప్రకటించారని ఇమాన్ తెలిపారు.

## పళనిస్వామిపై స్టాలిన్ పరువునష్టం దావా

### డ్రగ్స్ కేసులో ఆరోపణలు




**చైన్నై,మార్చి 14:** మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామిపై సిఎం స్టాలిన్ పరువు నష్టం దావా వేశారు.ఇటీవల భారీ మాదక ద్రవ్యాల రాకెట్ బయటపడిన సంగతి తెలిసిందే.దీనిలో సినీ నిర్మాత డీఎంకే బహిష్కృత నేత జాఫర్ సాధిక్ పేరు వెలుగులోకి రావడం తమిళనాడు రాజకీ యాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ నేప థ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై అన్నా డిఎంకె, బిజెపి నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.ఈ కేసులో తనకు సంబంధాలున్నాయంటూ విపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. అన్నాడిఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి పళని స్వామి, బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు అన్నామలైపై పరువు నష్టం దావా వేశారు.రాజకీయ శత్రుత్వంతో ముఖ్యమంత్రి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆరోపణలు చేశారంటూ ఆ దావాలో పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ పోలీసులు,ఎన్‌సిబి సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ ద్వారా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌ను అధికారులు ఛేదించిన సంగతి తెలిసిందే ఈ నెట్‌వర్క్ భారత్ సహా మలేసియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు విస్తరించినట్లు విచారణ తేలింది.ఈ వ్యవహారంలో తమిళ సినీ పరిశ్రమకు చెందిన నిర్మాత జాఫర్ సాధిక్ కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. సాధిక్..డీఎంకే పార్టీ ఎన్ఆర్ఐ విభాగానికి చెందిన ఆఫీస్ బేరర్ ఇటీవల బయటపడిన భారీ డ్రగ్ రాకెట్‌లో కీలకపాత్ర పోషించినట్లు అధికారులు గుర్తించారు. అతడు క్రమశిక్షణను ఉల్లంఘించి చెడ్డ పేరు తీసుకొచ్చినట్లు డిఎంకే పేర్కొంది. జాఫర్‌ను ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎన్ఆర్ఐ విభాగం పదవి నుంచి తొలగించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ ప్రకటించారు.

## 18 ఒటిటిలపై కేంద్రం నిషేధం




**న్యూఢిల్లీ, మార్చి 14:** అశ్లీల కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న ఆన్‌లైన్ వేదికలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వాటి ప్రసారాల్లో మార్పు రాకపోవడంతో 18 ఒటిటి ప్లాట్‌ఫామ్‌లు, 19 వెబ్‌సైట్‌లు, 10 యాప్‌లు, 57 సోషల్ మీడియా ఖాతాలను తొలగించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ గురువారం ఒకప్రకటన విడుదల చేసింది. తొలగించిన యాప్‌లలో ఏడు గూగుల్ ప్లేస్టోర్‌లోవి కాగా, మూడు ఆపిల్ యాప్‌స్టోర్‌లోనివిగా గుర్తించారు. సోషల్ మీడియా ఖాతాల్లో ఫేస్‌బుక్‌లో 12, ఇన్‌స్టాగ్రామ్‌లో 17, ఎక్స్‌లో 16, యూట్యూబ్‌లో 12 ఉన్నట్లు తెలిపింది.

రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ దేశీయంగా ఉన్న 18 ఒటిటి వేదికలు అసభ్యకర కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నాయని, వాటిపై చర్యలు ఉంటాయని ప్రకటించారు. తొలగించిన ఒటిటిలకు కోటికిపైగా డౌన్‌లోడ్స్ ఉన్నట్లు తెలిపారు. ఇవి సోషల్ మీడియా ద్వారా అశ్లీల కంటెంట్‌కు సంబంధించిన ట్రైలర్, దృశ్యాలు, వెబ్‌లింక్‌లను ప్రచారం చేస్తున్నాయని వెల్లడించారు. ప్రతి ఒటిటి ప్లాట్‌ఫామ్‌కు 32 లక్షల వీక్షణలు ఉన్నట్లు తెలిపారు. భారత్‌లో ఒటిటి పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఇందులో భాగంగా వెబ్‌సిరీస్‌లకు ఒటిటి అవార్డులను ప్రవేశ పెట్టామన్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాటిపై తప్పక చర్యలుంటాయని ప్రకటనలో పేర్కొన్నారు.



## స్వయంగా యుద్ధ ట్యాంకు నడిపిన కిమ్

**సియోల్, మార్చి 14:** ఉత్తరకొరియా ఈ మధ్య కాలంలో నిరంతర యుద్ధ సన్నద్ధత, ఆయుధాల ప్రయోగ పరీక్షలతో వార్తల్లో నిలుస్తోంది. అగ్రరాజ్యం అమెరికా, పొరుగుదేశం దక్షిణ కొరియాకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేస్తోంది. స్వయంగా ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఎప్పటికప్పుడు సైనిక సన్నద్ధతను పర్యవేక్షిస్తున్నారు. తాజాగా ఆయన సొంతంగా ఓ యుద్ధ ట్యాంకును నడిపినట్లు ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. వాటికి సంబంధించిన ఫోటోలను విడుదల చేసింది.

సైనిక స్ఫూర్తి నింపేందుకు స్వయంగా కిమ్ రంగంలోకి దిగినట్లు కూడా పేర్కొంది. ఇటీవల అభివృద్ధి చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ట్యాంకుల పనితీరును సైనికులతో ఆయన పర్యవేక్షించినట్లు తెలిపింది. అమెరికా, దక్షిణ కొరియా వార్షిక సైనిక విన్యాసాలు గురువారంతో ముగిసాయి. వీటిని ఉత్తర కొరియా తమపై ఆక్రమణకు సన్నాహకంగా అనుమాని స్తోంది. ఈ నేపథ్యంలో ప్రతిస్పందనగా ట్యాంకు లతో తమ పాటవాన్ని ప్రదర్శిస్తోంది. భారీ యుద్ధ ట్యాంకులతో చేసిన విన్యాసాల్లో ఉత్తర కొరియా సైన్యం అత్యంత కఠిన పరిస్థితుల్లో శత్రువులను ఎదుర్కోవడానికి సిద్ధమైనట్లు కూడా వెల్లడించింది. డమ్మీ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేసినట్లు చెప్పింది.

## పదేళ్ల క్రితం మలేసియా విమానం అదృశ్యం

### పైలట్ ఆత్మహత్య స్కెచ్!



**కౌలాలంపూర్, మార్చి 14:** మలేసియా ఎయిర్‌లైన్స్ విమానం ఎంహెచ్ 370 అదృశ్యమై పదేళ్లు అవుతోంది. ఇప్పటికీ ఈ విమానం మిస్సింగ్ ఓ మిస్టరీగా మిగిలింది. దీనికి సంబంధించి పలు కథనాలు వార్తల రూపంలో తెరపైకి వస్తూనే ఉన్నాయి. మార్చి 8, 2014 మలేసియాలోని కౌలాలంపూర్ నుంచి చైనాలోని బీజింగ్‌కు వెళ్తున్న మలేషియా ఎయిర్‌లైన్స్ విమానం ఎంహెచ్ 370 అదృశ్యమైంది. ఈ విమానాన్ని గుర్తించడానికి అనేక అంతర్జాతీయ ప్రయత్నాలు చేసినప్పటికీ, విమానం విడిభాగాలుగానీ, దాని అదృశ్యానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు గానీ గుర్తించలేకపోయారు. ప్రమాద సమయంలో ఈ విమానంలో 239 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ విమానం కౌలాలం పూర్‌లో టేకాఫ్ అయ్యాక 39 నిమిషాల తర్వాత ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో సిగ్నల్ కోల్పోయి అదృశ్యం అయింది. ఈ విమానం అదృశ్యంపై పరిశోధన చేసిన బృందంలోని సభ్యుడైన బ్రిటన్ ఏవియేషన్ నిపుణుడు, పైలట్ సైమన్ హార్డీ తాజాగా కీలక విషయాలు వెల్లడించారు. దీనిపై పరిశోధన చేసిన హార్డీ.. ఈ విమాన అదృశ్యం సదరు పైలట్ జహారీ అహ్మద్ షా ఆత్మహత్య చేసుకోవా లనే పథకంలో భాగంగానే జరిగినట్లు వెల్లడించారు.

ఎంహెచ్ 370 విమానం పైలట్ జహారీ అహ్మద్ షా.. తోటి ప్రయాణికులను తన ఆత్మహత్య పథకంలో భాగంగా విమానం అదృశ్యం చేసినట్లు సైమన్ హార్డీ తెలిపారు. ప్రమాద సమయంలో దక్షిణ హిందూ సముద్రంలో గేల్విన్క్ ఫ్రాక్చర్ జోన్‌లో విమానం అదృశ్యం అయ్యేలా పైలట్ భావించినట్టు తన పరిశోధనలో తేలిందని పేర్కొన్నారు. విమానం అదృశ్యం విషయంలో ఎఫ్‌బిఐ పరిశోధనలో కూడా దాదాపు దగ్గరగా ఉన్న ఇటువంటి ఒక ముగింపు వచ్చినట్లు నివేదికలు ఉన్నాయని తెలిపారు. విమాన అదృశ్యానికి సంబంధించిన దర్యాప్తు 2017లో ముగిసింది. అయితే గతంలో హార్డీకి తన పరిశోధనను రుజువు చేసుకోవడానికి సమయం లేదని తెలిపారు. గతంలో ఎంహెచ్ 370 విమానం సముద్రంలో భూకంపాలు సంభవించే ప్రాంతంలో అదృశ్యంఅయినట్లు నమ్మినట్లు తెలిపారు.

## ఆర్మీ మేజర్, 16 మంది జవాన్లపై దాడి

### ధాబా యజమాని, మరో ముగ్గురు అరెస్ట్

**చండీగఢ్, మార్చి 14:** ఆర్మీ మేజర్, 16 మంది జవాన్లపై సుమారు 35 మంది దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు దాబా యజమానితో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం వెతుకు తున్నారు. పంజాబ్‌లోని రోపార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లడఖ్ స్కౌట్స్‌కు చెందిన మేజర్ సచిన్‌సింగ్ కుంతల్, 16 మంది సైనికులు లాహౌల్‌లో జరిగిన స్నో మారథాన్‌లో పాల్గొని విజయం సాధించారు. అనంతరం తిరిగి వస్తున్న వారు సోమవారం రాత్రి మనాలి, రోపర్ రహదారి లోని భరత్‌ఫుడ్ సమీపంలో రోడ్డుపక్కన ఉన్న ఆల్‌పైన్ దాబా వద్ద ఫుడ్ కోసం ఆగారు. కాగా, తిన్న తరువాత యుపిఐ ద్వారా బిల్లు చెల్లిస్తామని ఆర్మీ మేజర్, జవాన్లు తెలిపారు. అయితే క్యాష్ కావాలని దాబా యజమాని డిమాండ్ చేశారు. ఆర్మీ మేజర్ ఆన్‌లైన్‌లో బిల్లు చెల్లించడంతో దాబా యజమాని వాగ్వాదానికి దిగాడు. ఈ నేపథ్యంలో దాబాకు చెందిన సుమారు 35 మంది వ్యక్తులు, ఆర్మీమేజర్, జవాన్లపై దాడి చేశారు.

ముఖంపై పంచ్‌లు ఇవ్వడంతోపాటుకర్రలు, ఇనుప రాడ్లతో వారిని కొట్టారు. అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు ఈ దాడిలో ఆర్మీమేజర్ తీవ్రంగా గాయపడిన సొమ్మసిల్లి పడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆర్మీమేజర్, సైనికులను ఆసుపత్రికి తరలించారు. దాబా యజమాని, మేనేజర్‌తో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆసుపత్రిలో చేరిన మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్

**ముంబై, మార్చి 13:** జ్వరం ఛాతీలో ఇన్ఫెక్షన్‌తో మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు.మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఆసుపత్రిలో చేరారు. పుణేలోని భారతీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు, వైద్యుల బృందం ఆమె ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారత రాష్ట్రపతిగా పనిచేసిన తొలి మహిళగా ప్రతిభ చరిత్ర సృష్టించారు.2007 నుంచి 2012 వరకు పదవిలో ఉన్నారు.

## లోక్‌సభ ఎన్నికల బరిలో మైసూర్ మహారాజు

### సిట్టింగ్ ఎంపికి బిజెపి షాక్



**బెంగళూరు, మార్చి 14:** త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు 72 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను బిజెపి విడుదల చేసింది. తొలి జాబితాలో దేశవ్యాప్తంగా 195 స్థానాలకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేయగా, నేటి జాబితాలో పలువురు ప్రముఖులకు స్థానం కల్పించింది. ఇక ఈ జాబితాలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆరు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటిం చింది. రెండు లిస్ట్‌లు కలిపి ఇప్పటి వరకు మొత్తం 267 స్థానాలకు అభ్యర్థులను కాషాయ పార్టీ ప్రకటించింది. ఇక తాజా లిస్ట్‌లో కర్ణాటకలోని మైసూర్ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపి ప్రతాప్‌సింహాకు బిజెపి షాక్ ఇచ్చింది. మైసూర్ రాజ వంశీయుడు యదువీర్ కృష్ణదత్త చామరాజను బరిలోకి దింపింది. గతేడాది పార్ల మెంట్‌లో జరిగిన భద్రతా వైఫల్యం వివాదంలో మైసూర్ ఎంపి ప్రతాప్‌సింహా కేంద్రబిందువుగా ఉండటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. డిసెంబర్‌లో శీతాకాల సమావేశాలు జరుగుతుండగా లోక్‌సభ సందర్శకుల గ్యాలరీ నుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూకిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టియర్‌గ్యాస్‌ను ప్రయోగించారు. అయితే సత్వరమే స్పందించిన ఎంపిలు వాళ్లను నిలువరించి భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఈ కేసులో నిందితులిద్దరూ మైసూర్ ఎంపి ప్రతాప్‌సింహాద్వారానే విజిటర్స్ పాస్‌లు పొందినట్లు అధికారులు గుర్తించారు. పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన ఘటనపై ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీనిపై సభలో ప్రధాని నరేంద్రమోడీ ప్రకటన చేయాలని, ప్రతాప్‌సింహాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ వివాదం నేపథ్యంలోనే బిజెపి ప్రతాప్‌సింహాకు టికెట్ నిరాకరించినట్లు సమాచారం. ఇక లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ తనకు టికెట్ ఇవ్వకుంటే తన మద్దతుదారులు, అభిమానులు ఎలాంటి నిరసనలు చేపట్టరాదని మైసూర్ ఎంపి కోరారు. తన రాజకీయ ప్రయాణానికి ప్రధాని మోడీయే కారణమని, ఆయనకు రుణపడిఉంటానన్నారు. మోడీ కోసం అందరం కలిసి పనిచేద్దామని పిలుపు నిచ్చారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. అంతేగాక బిజెపి రెండో అభ్యర్థుల జాబితాను ప్రకటించిన వెంటనే మైసూర్ రాజ వంశాన్ని సింహా అభినందిం చారు. మహారాజా యదువీర్‌కు అభినందనలు తెలిపారు.

## బీహార్‌లో ఐదుసీట్లలో ఎల్జేపీ పోటీ

### తండ్రిస్థానం హాజీపూర్‌నుంచే చిరాగ్‌పాశ్వాన్



**న్యూఢిల్లీ, మార్చి 14:** బీహార్ లోక్‌సభ స్థానాల్లో బిజెపి ఎట్టకేలకు చిరాగ్‌పాశ్వాన్‌కే మొగ్గుచూపిం చింది. తన సమీపబంధువు పశుపతి పరాస్‌పై తన తండ్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హాజీపూర్‌స్థానం నుంచే చిరాగ్‌పాశ్వాన్‌ను పోటీకి దించుతోంది. ఎన్డీయేపై అలిగి వెళ్లిన చిరాగ్ మళ్లీ కూటమిలోకి రావడంపై స్వాగతించిన బిజెపి చిరాగ్ ప్రాధాన్య తలను గుర్తించింది. బీహార్‌లో చిరాగ్‌పాశ్వాన్ లోక్‌జనశక్తిపార్టీకి ఐదు సీట్లు కావాలని తన తండ్రి రామ్‌విలాస్ పాశ్వాన్ ఏడుసార్లు ప్రాతినిధ్యం వహించిన హాజీపూర్ స్థానంకూడా తమకే కావాలనికోరారు. గత ఎన్నికల్లో చిరాగ్ బంధువు పశుపతిపరాస్ ఈస్థానంనుంచి గెలిచారు. ఇక ఉపేంద్ర కుష్వాహా, జితన్‌రామ్ మాంఝిలు ఒక్కొక్కస్థానం నుంచి పోటీచేస్తారు. చిరాగ్ పాశ్వాన్‌పై ధ్వజమెత్తిన పశుపతి పరాస్ బిజెపి మిత్రపక్షంగా మారినసంగతి తెలిసిందే.

ప్రతిపక్షంలోని ఆర్జేడీ తమకు ఎనిమిదిస్థానాలు ఇస్తామని చెప్పినా బిజెపితో చేసుకున్న ఒప్పందం, తన తండ్రి కాలంనుంచి ఉన్న అనుబంధం కారణంగా ఐదుసీట్లకే పరిమితం అయినట్లు చిరాగ్ చెప్పారు. బీహార్‌లో ఓట్లు చీలిక మొత్తం నితీష్ కుమార్ జెడియు, లాలూప్రసాద్ ఆర్జేడీ, బిజెపిల మధ్యనే ఉంటుందని అంచనా. పాశ్వాన్ ఓట్లు ఆరుశాతం వరకూ ఉండవచ్చుని చిరాగ్ తండ్రి రామ్‌విలాస్‌పాశ్వాన్ ఈ కులం ఓట్లలో మంచి పలుకుబడి ఉన్ననేతగా ఎదిగారు. తన తండ్రి ఓటు బ్యాంకుకు చిరాగ్ అసలైన వారసుడిగా బిజెపి గుర్తిస్తోంది. అయితే నితీష్‌కుమార్‌తో ఉన్న విభేదాలు అలాగే కొనసాగుతున్నాయి. జనవరిలో ఎన్డీయేలో చేరినతర్వాత ఇప్పటివరకూ చిరాగ్ నితీష్‌ను కలవలేదు.ఇవన్నీ పక్కనపెడితే బిజెపి కూడా చిరాగ్‌పాశ్వాన్‌వైపే మొగ్గుచూపించింది.

# పవన్ విజయం తథ్యం - పిఠాపురంలో జనసేన సంబరాలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 14, ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో జనసేన తరుపున అధినేత పవన్ కళ్యాణ్ విజయం తథ్యమని పిఠాపురం జనసేన నాయకులు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారని పవన్ కళ్యాణే ప్రకటించడంతో పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు వీర మహిళలకు ఆనందానికి అవధులు లేకున్నాయి. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగానే అధినాయకుడు పవన్‌కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నట్లుగా ఆయన స్వయంగా ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా పిఠాపురంలో రాజకీయం ఊపందుకుంది. పార్టీకి చెందిన అధినేత పిఠాపురం నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి ఆ పార్టీకి చెందిన నాయకులు సాధారంగా స్వాగతిస్తున్నట్లు చెప్పారు. అధినాయకుడు పవన్ పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నారని వార్త రావడంతో నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. సంబరాల్లో భాగంగా పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి, భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించండి

## - మడకశిరను అభివృద్ధి చేసి చూపిస్తాం..
## - సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

మడకశిర టౌన్, మార్చి 14 ప్రభాతవార్త మడకశిర పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన సభకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ బాలాజీ నగర్ నుంచి ర్యాలీగా వెళ్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకుల సమక్షంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. గురువారం ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో 1989 నుంచి 35 సంవత్సరాలుగా గెలిచిన ఐదు సంవత్సరాలలో ఏమి అభివృద్ధి పనులు చేయాలనే విధి విధానాలు ముందే స్పష్టమైన క్లారిటీతో ముందుకు వెళ్తామన్నారు. మడకశిరలో రిజర్వు కావడం వల్ల నాకు అవకాశం లేదు. నాకు జన్మనిచ్చినటువంటి ఊరు మడకశిర ఇక్కడ ప్రధానమైనటువటి అంశాలు సాధించాలి. వచ్చే ఐదు సంవత్సరాలలో 50సంవత్సరాలకు కావాల్సిన ఆస్థిపాస్తులను సంపాదించాలనేది ప్రధాన లక్ష్యం అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో బళ్లారి టు బెంగుళూరు రైల్వే లైన్ ప్రారంభిచాం ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. మడకశిరలో ఎమ్మెల్యేగా సుధాకర్‌ను గెలిపిస్తే ఆరు మాసాల్లో రైల్వే లైన్ పూర్తి చేస్తామన్నారు. శ్రీరామిరెడ్డి తాగునీళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇ ప్పటికీ చేర్చాలనిఉద్దేశ్యంతో ఏర్పాటు చేశామన్నారు. నిర్వీర్యం అయిపోయింది. రెండు సంవత్సరాల్లో మరమ్మత్తులు చేసి నియోజకవర్గంలోని ఇంటింటికి నీటిని అందించే బాధ్యత తీసుకుం టమన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా కృష్ణ జలాలను మడకశిర నియోజక వర్గానికి తీసుకోవాలని ఉద్దేశ్యంతో కాలవల తవ్వించా మన్నారు. టిడిపి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వాలు వచ్చిన 10 చెరువులకు కూడా నీళ్ల అందించ లేదన్నారు. వచ్చే ఐదేళ్లలో 320 చెరువులకు నీళ్ల నింపి చూపిస్తామన్నారు. గతంలో నేనురెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు 16 ఎకరాలు పరిశ్రమల కోసం తీసుకొచ్చాకానీ ఎన్ని ప్రభుత్వాలు మారినా అందులో పరిశ్రమల స్థాపించలేదన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించలేదన్నారు. వచ్చే ఐదేళ్లలో పరిశ్రమలు స్థాపించి నియోజకవర్గంలో నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించేలా చూస్తామన్నారు. ప్రజల వద్దకు స్పష్టమైన మేనిఫెస్టోతో మడకశిర నియోజకవర్గ అభివృద్ధికై క ఆంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాటుపడుతోందని భరోసా హామీ ఇస్తున్నానన్నారు. ఎమ్మెల్యేగా సుధాకర్‌ని గెలపించుకుంటే ఢిల్లీలో నాకున్న పరిచయాలతో ఈ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు నరసింహమూర్తి, ప్రభాకర్‌రెడ్డి, మండల పట్టణ కన్వీనర్లు బాబు, మంజునాథ్, నాగరాజు, డాక్టర్ రవిశంకర్, ఆవుల నాగరాజు, చౌడప్ప, శంకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు నాగమ్మ, జ్యోతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి రెండవ జాబితాలో ఇద్దరు మహిళలకు అవకాశం

## - పుట్టపర్తి నుంచి పల్లె సింధూర రెడ్డి - కదిరి నుంచి యశోదమ్మ - మరో మూడు స్థానాలు పెండింగ్



పల్లె సింధూర రెడ్డి



యశోదమ్మ

అనంతపురం, మార్చి 14 ప్రభాతవార్త బ్యూరో తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల్లో బరిలో దిగి అభ్యర్థులకు సంబంధించి గురువారం ప్రకటించిన రెండు జాబితాలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి ఇద్దరు మహిళలకు అవకాశం దక్కింది. అందులో పుట్టపర్తి శాసనసభ స్థానానికి పల్లె సింధూరరెడ్డి, కదిరి శాసనసభ స్థానానికి యశోదమ్మ పేర్లను ప్రకటించింది. పుట్టపర్తి స్థానానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తీవ్రంగా ప్రయత్నించగా యువతకు చోటు ఇవ్వాలనే కారణంతో ఆయన కోడలు పల్లె సింధూరరెడ్డికి అవకాశం ఇచ్చారు. గత ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ తరపున విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన అనుభవం ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఎన్నో కళాశాలలు ఉన్న శ్రీ బాలాజీ విద్యా సంస్థలకు పల్లె సింధూరరెడ్డి సెక్రెటరీ, ట్రెజరర్‌గా ఉండగా ఆమె భర్త పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. పల్లె సింధూరరెడ్డి తండ్రి శంకర్‌రెడ్డి కేరళ రాష్ట్రానికి డిజిపిగా పని చేసి పదవి విరమణ పొందారు. రాజకీయాలంటే ఎంతో ఆసక్తి ఉన్న మాజీ మంత్ర పల్లె రఘునాథరెడ్డికే టికెట్ ఇవ్వాలని ఆయన కుమారుడు, కోడలు కోరుకున్నప్పటికీ టిడిపి అధిష్ఠానం యువతకు, మహిళలకు అవకాశం ఇవ్వాలని పల్లె సింధూరారెడ్డి పేరును ఖరారు చేసినట్టు తెలుస్తోంది. పల్లె సింధూర రెడ్డి మొదటిసారి ఎన్నికల బరిలో దిగుతోంది. పుట్టపర్తి శాసనసభ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగనున్న సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి మధ్య పోరు జరగనుంది. ఇదిలా ఉండగా కదిరి శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రాబోయే ఎన్నికల్లో బరిలో దిగాలని తీవ్రంగా ప్రయత్నించారు. ఎన్నికల్లో గెలిచి తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి కావాలని ఎన్నో ఆశలతో పార్టీ కోసం పని చేశారు. కదిరి శాసనసభ స్థానం నుంచి టిడిపి తరపున నాలుగు సార్లు పోటీ చేయగా ఒకసారి గెలుపొందారు. మహిళలకు అవకాశం ఇవ్వాలని ఆలోచనతో టిడిపి అధిష్టాన వర్గం మాజీఎ మ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి యశోదమ్మకు టికెట్ ఇచ్చింది. గత 15 ఏళ్లగా ఎన్నికల్లో ఎన్నికల సమయంలో టిడిపి తరపున యశోదమ్మకూడా ప్రచారం చేసిన అనుభవంఉంది.

# షేర్‌మహ్మద్‌పేటలో ఉద్రిక్తత టిడిపి ఫ్లెక్సీల చించివేత

## - 8 మందిపై బైండోవర్ కేసులు నమోదు

జగ్గయ్యపేట, మార్చి 14, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేటలో బుధవారం రాత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు హల్‌చల్‌చేసి టిడిపి కార్యకర్త ఇంటిపై దాడిచేశారని, పార్టీ ఫెక్సీలు చింపివేసి రణరంగం సృష్టించారని ఆరోపిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తంచేశారు. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో గ్రామంలోని టిడిపి మైనార్టీ అభిమాని జాన్‌బాషా ఇంటిపై దాడికి తెగబడ్డారని ఆరోపించారు. నివారిస్తున్న మహిళపై కూడా దాడిచేసి రాళ్ళు విసిరి బీభత్సం సృష్ణించారని, నియోజకవర్గ ప్రజాప్రతినిధి సమక్షంలోనే ఈదాడి జరుగగా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ దాడులను ఖండించారు. కాగా జరిగిన సంఘటనలపై వైఎస్ఆర్‌సిపి, టిడిపిల నుండి మొత్తం 8 మందిని ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ తహసీల్దార్ ఎదుట నిలిపి బైండోవర్ చేసినట్లు సిఐ ఎం జానకీరామ్ తెలిపారు.

# నేటి నుంచి రెగ్యులర్ సర్వీసుగా సీమ వందే భారత్ రైలు - వేళల్లో మార్పులు

గుంతకల్లు రైల్వే, మార్చి 14 ప్రభాతవార్త రాయలసీమ జిల్లాల మీదుగా కర్ణాటక లోని గుల్బర్గా-బెంగుళూరు-గుల్బర్గాల మధ్య ప్రారంభమైన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రెగ్యులర్ సర్వీసులను నేటి (ఈ నెల 15 శుక్రవారం) నుంచి రెగ్యులర్ సర్వీసులుగా నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు త ఎలిపాయి. ఈ నెల 16న గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (శుక్రవారం మినహా) మిగిలిన ఆరు రోజుల్లో ప్రతిరోజు ఉదయం 05-15 గంటలకు గుల్బర్గా ను ంచి బయల్దేరి, రాయదుర్గం 06:53/54, మంత్రాలయం రోడ్ 07:08/10, గుంతకల్లు 08:25/30, అనంతపురం 09/28/30, యలహంక 12:45/47, బెంగుళూరుకు మధ్యాహ్నం 2:00 గంటలకు చేరుకుంటుంది. ఈ నెల 15న తిరుగు ప్రయాణంలో బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (గురువారం మినహా) ఆరు రోజుల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 02:40 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి, యలహంక 03:03/05, అనంతపురం సాయంత్రం 05:58/ 06:00, గుంతకల్లు 07:00/05, మంత్రాలయం రోడ్ 08:18/20, రాయచూరు 08:45/47, గుల్బర్గాకు రాత్రి 11:30 గంటలకు చేరుకుంటుంది.

# గీతాంజలి మృతిపై వైఎస్సార్సీ శవరాజకీయాలు

## - గుర్తుతెలియని శవంగా రెండు రోజులు ఎందుకు ఉంచారు?
## - రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ధ్వజం

అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి: వైసిపి సోషల్‌మీడియా కార్యకర్త గీతాంజలిని వైసిపినే హత్యచేసిందని, జగన్‌మోహన్‌రెడ్డి తన రాజకీయ లబ్ది కోసం ఎంతకైనా దిగజారుతారని, ఆడపిల్ల చావును కూడా శవరాజకీయాలకు వాడుకుంటున్నారని రాష్ట్ర మహిళా టిడిపి అధ్యక్షురాలు వంగలపూడి అని అన్నారు.. గీతాంజలి మృతిపై చేస్తున్న శవరాజకీయమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. అనుమానాస్పదంగా చనిపోయిందని ఒకసారి, హత్య అని ఒకసారి, ఆత్మహత్య అని ఒకసారి ఇలా రకరకాలుగా వైసిపి నేతలు మాట్లాడుతున్నారని అన్నారు.. యూట్యూబ్‌లో చిన్నచిన్న వీడియోలు చేసుకునే గీతాంజలి బాగా మాట్లాడుతుందని గుర్తించిన వైసిపి నేతలు ఆమెతో కొన్ని వీడియోలు చేయించి డబ్బు ఇచ్చేవారని అన్నారు.. ప్రతిరోజు తెనాలి నుంచి విజయవాడకు జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో వస్తుండేదని, రోజువారీ ఖరుచల కింద గీతాంజలికి వైసిపి అకౌంట్ నుంచి డబ్బులు వెళ్లేవన్నారు. 7వ తేదీన గీతాంజలి చనిపోయిందని, ఆమెతోపాటు తెనాలి రైల్వేస్టేషన్‌లోనే ఉన్న ఆ ఇద్దరి పేర్లు, ఎందుకు బయటపెట్టటం లేదని అన్నారు. సిసి ఫుటేజ్ ఎక్కడ? అని అన్నారు. చనిపోయాక కూడా ఆమెను గుర్తుతెలియని శవంగా రెండు రోజులు ఆసుపత్రిలో ఎందుకు అట్టిపెట్టారని అన్నారు. టిడిపి సోషల్‌మీడియా ప్రచారం వల్లే గీతాంజలి చనిపోయిందని ఆమె భర్తతో వైసిపివాళ్ళ కంప్లైంట్ ఇప్పించారని అన్నారు.. 7న గీతాంజలి చనిపోతే, 11న ఆమె భర్తతో టిడిపి ట్రోల్స్ వల్లే చనిపోయిందని ఫిర్యాదు ఇప్పించారని అన్నారు.. నారా లోకేష్ అకౌంట్ నుంచి ట్వీట్ పెట్టినట్టు ఒక ఫేక్ ట్వీట్ పెట్టి, ఆడపిల్ల చావునుకూడా మీ రాజకీయాలకు వాడుకునే ప్రయత్నం చేశారని అన్నారు. వైసిపిని బంగాళాఖాతంలో కలపాలని, మీకోసం పనిచేసిన ఆడపిల్ల చనిపోతే, గుర్తించని శవంగా రోజుల తరబడి ఉంచివేస్తారా? అని అనిత నిలదీశారు.. కుటుంబ సభ్యులకు అప్పగించరా? అని ప్రశ్నించారు.. అసలు ఆడబిడ్డలచేత తప్పుడు వీడియోలు చేయించటం ఏంటని? ప్రశ్నించారు.. గీతాంజలికి 8 ఏళ్ల కుమారుడు ఉంటే ఐదేళ్లుగా అమ్మఒడి ఎలా వస్తుంది?మీ అరాచకాలపై ప్రశ్నిస్తే దుష్ప్రచారం



చేస్తున్నారంటూ నిలదీశారు.. గీతాంజలి చావు విషయంలో రాజకీయ లబ్ధికి పాకులాడటం దుర్మార్గం అని అన్నారు.. శవాలతో రాజకీయాలు చేయటం జగన్‌రెడ్డికి బాగా అలవాటని, బాబాయ్ హత్య, కోడికత్తి అంశాల్లోనూ ఇదే విధంగా చేశారని అన్నారు. వైసిపి సోషల్‌మీడియాలో మహిళలపై నీచపు ట్రోల్స్ చేస్తున్నారని, ఇపుడు గీతాంజలిని బలి తీసుకుని ప్రచారానికి వాడుకుంటున్నారని వనిత దుయ్యబట్టారు.. ఆడబిడ్డ చావునూ వదలని జగన్‌రెడ్డిని ఏమనాలో అర్థం కావటం లేదన్నారు. జగన్‌రెడ్డికి అతి త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

# ఆగిఉన్న బస్సును ఢీకొన్న కారు, ఇద్దరు మృతి

చిల్లకూరు, మార్చి 14, ప్రభాతవార్త తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం బూదనంటోల్ ప్లాజా సమీపంలో జాతీయ రహదారిపై గురువారం ఉదయం ఆగిఉన్న ఆర్టీసి బస్సును ఓ కారు వేగంగా ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు కథనం మేరకు గిద్దలూరు నుండి చెన్నై వైపుగా వెళ్తున్న ఆర్టీసి బస్సు టైర్‌పంచర్ కావడంతో డ్రైవర్ బస్సును ఆపి వెనుక వైపు జాకీ కోసం వెళ్లి మరమ్మతులు చేస్తున్న క్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందినకొందరు చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికి త్స పొందేందుకు వెళ్తుండగా కారు అదపు తప్పి ఆగిఉన్న ఆర్టీసి బస్సుని ఢీకొంది. ఆ సమయంలో ఆర్టీసి డ్రైవర్ దూదేకుల మలాన్‌షావల్లి (52) అక్క డికక్కడే మృతి చెందాడు. అదే విధంగా కారులో ఉన్న మారుశెట్టి సుదర్శన్ రావు (68)మృతి చెందాడు. పద్మావతి, అనురాధ, మేరు, రామచంద్రరావులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా గూడూరు ఏరియా ఆసు పత్రికి తరలించారు. చిల్లకూరు ఎస్ఐ ఎం.అంజిరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కరణాలను సేకరిస్తున్నారు. కేసు నమోదు చేశారు.

# జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం దేశానికే ఆదర్శం

## -150 ఎకరాల్లో రూ.1,011 కోట్లతో నిర్మించనున్న న్యాయ విశ్వవిద్యాలయం



ఫైలాన్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

కర్నూలు విద్య,మార్చి 14, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా కేంద్రమైన కర్నూలులో జగన్నాథగట్టుపై ఏర్పాటు చేయనున్న జాతీయ న్యాయ విశ్వవిద్యాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఫైలాన్‌ను అవిష్కరించారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ మాందాత సీతారాం మూర్తి, లోకాయుక్తా చీఫ్ జస్టిస్ పి లక్ష్మణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నా ్యయ కార్యదర్శి డి సత్యప్రభాకర్, జిల్లా కలెక్టరు డా.జి సృజనలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 150 ఎకరాల్లో రూ.1.011 కోట్లతో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించడం దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. జాతీయ నా ్యయ విశ్వవిద్యాలయం ఏర్పాట్ల గురించి వివరించారు. కలెక్టరు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో ఈ విశ్వవిదా ్యలయం ఒక అభివృద్ధికి సూచికగా ఉండబోతుందని తెలిపారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ అధ్వర్యంలో న్యాయ విశ్వవిద్యాలయం పనులు నిర్విరామంగా పూర్తి అవుతా యన్నారు. ప్రజారోగ్య పురపాలక సాంకేతికశాఖ అధ్వర్యంలో అమృత్ 2.0 పథకం నగరపాలక సంస్థ యందు రూ.131.84 కోట్లతో నిర్మించనున్న 35.6 మిలియన్ల లీటర్లను రోజుకు మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలను, మరికొన్ని చోట్ల మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలను ముఖ్యమంత్రి ఫైలాన్‌ను అవిష్కరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నుండి జగన్నాథ గట్టుపై న్యాయ విశ్వ విద్యాలయానికి వచ్చిన సందర్భంగా ముఖ్య మంత్రికి జిల్లా కలెక్టరు డా.సృజన, రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సభ్యులు జె శ్రీనివాసరావు, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, పత్తి ొండ, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, హాఫి జ్‌ఖాన్, డా.సుధాకర్, ఎ ర్రకోట చెన్నకేశవరెడ్డి, కంగాటి శ్రీదేవి, జాయింట్ కలెక్టరు నారపు రెడ్డి మౌర్యా, కుడా చైర్మన్ కోట్ల కార్పొరేటర్ లీగల్‌సేల్ అధ్యక్షుడు స్వాగతం పలికారు.



బిఐఎస్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు, వారికి బహుమతులందిస్తున్న దృశ్యం

# బిఐఎస్ పనితీరుపై వినియోగదారులకు అవగాహన

విజయవాడ, మార్చి 14, ప్రభాత'వార్త' : బిఐఎస్ పనితీరుపై వినియోగదారులకు అవగాహన కల్పించడానికి గురువారం విజయవాడ లోని పటమట గవర్నమెంట్ పబ్లిక్‌స్కూల్లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ ్య అతిథులుగా హాజరైన సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ దరూరు అఖిల్ మాట్లాడుతూ సురక్షితమైన నమ్మదగిన నాణ్యమైన వస్తువులను అందించడం, ఎగుమతులు మరియు దిగుమతుల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం, హాల్‌మార్కింగ్, స్టాండర్డైజేషన్, సర్టిఫికేషన్ మరియు టెస్టింగ్ ద్వారా రకాలు మొదలైన వాటి విస్తరణపై నియంత్రణ వంటి కార్యక్రమాలను తాము నిర్వహిస్తున్నామన్నారు. యువతలో ప్రమాణాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన బిఐఎస్ పోస్టర్ల తయారీ చిత్రాల పోటీలో పాల్గొన్న వారికి అల్ట్రాటెక్ సిమెంట్స్, ఏబిజి గ్రూప్స్ ద్వారా వివిధ క్రీడా వస్తువులను బహుకరించారు. కార్యక్రమంలో కెబిజి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ప్రేమసాగర, వైస్ ప్రిన్సిపల్ సీతారెడ్డి, స్టాండర్స్ క్లబ్ మెంటార్స్ రవికుమార్, ఎన్‌జిఓ నేత పి చిట్టిబాబు, ఏబిజి గ్రూప్ అల్ట్రాటెక్ జగ్గయ్యపేట బాలాజీ సిమెంట్స్ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ జయదీప్‌వాలా, రామ అశ్వంత్‌రెడ్డి, బిఐఎస్ అధికారులు భవన్ నారాయణ, ప్రీతో రాయి, కృష్ణవీర్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయానికి వెండి గంగాళం వితరణ



వెండి గంగాళం ఇఓ, చైర్మన్‌లకు అందిస్తున్న దాతలు


ఇంద్రకీలాద్రి, మార్చి 14, ప్రభాత'వార్త' : అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మను గురువారం విజయవాడకు చెందిన కృష్ణవంశీ, అఖిల్‌లు 12.510 కెజిల బరువైన వెండి గంగాళం, మరియు మూతను కానుకలుగా ఇఓ కెస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందించారు. శ్రీ అమ్మవారి నైవేద్యం నిమిత్తం వినియోగించడానికి వీలుగా ఈ గంగాళాన్ని వారు సమర్పించుకున్నారు. వారికి ఆలయ అధికారులు దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, దుర్గమ్మ మెమొంటోలు అందించారు. అనంతరం వేదాశీర్వచనం పలికారు.

- **వాటర్ కూలర్ వితరణ:** భక్తులకు రానున్న వేసవి కాలంలో దాహార్తి తీర్చేందుకు గాను వాటర్ కూలర్‌ను వితరణ చేస్తున్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు మెంబర్ కట్టా సత్తయ్య తెలిపారు. గురువారం ఈ మేరకు వాటర్ కూలర్‌ను ఆయన అధికారులకు అందించారు.
- నేడు శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణోత్సవం: దుర్గమ్మ ఆలయంలో వెలసిన శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు శుక్రవారం షష్టి సందర్భంగా కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చైర్మన్ కర్నాటి రాంబాబు గురువారం సమీక్షించారు. కార్యక్రమంలో ఆలయ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎపీపీఎస్సీ గ్రూప్-1లో అక్రమాలపై సిబిఐ విచారణ జరపాలి

## - ప్రభుత్వ పెద్దల హస్తంతోనే పరీక్షలు, నియామకాల్లో అక్రమాలు
## - టిడిపి అధినేత చంద్రబాబు డిమాండ్

అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో 5 ఏళ్ల వైసిపి పాలనలో వ్యవస్థల విధ్వంసానికి ఎపిపిఎస్సీన కూడా బలైందని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు.. రాజ్యాంగ బద్ధ సంస్థ అయిన సర్వీస్ కమిషన్‌ను కూడ రాజకీయ లబ్ధికి, అక్రమాలకు వేదిక చేసి సిఎం జగన్‌రెడ్డి లక్షల మంది నిరుద్యోగుల నోట్ల మట్టి కొట్టారని మండిపడ్డారు.. ఎపిపిఎస్సీ గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు నిర్వహణలో మునుపెన్నడూ లేని వివాదాల ఎందుకు తలెత్తుతాయని , వాటికి కారణాలు ఏంటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. డిజిటల్ మూల్యాంకనం, మాన్యువల్ మూల్యాంకన అంటూ మోసపూరిత చర్యలతో రాజకీయ మూల్యాంకనంకు పాల్పడ్డారని మండిపడ్డారు.. తమ వారిని పోస్టింగుల్లో కూర్చోబెట్టుకునేందుకు గ్రూప్1 పోస్టులను అమ్ముకుని అర్హులైన వారికి అన్యాయం చేశారని అన్నారు. ఎపిపిఎస్సీ చరిత్రలోఎన్నడూ లేని స్థాయిలో అక్రమాలకు పాల్పడి సర్వీస్ కమిషన్ ప్రతిష్ఠను, విశ్వసనీయతను దెబ్బతీశారని అన్నారు.. ఎపిపిఎస్సీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చి, అక్రమాలకు పాల్పడటమే కాకుండా హైకోర్టును సైతం మూల్యాంకనం విషయంలో తప్పుదోవ పట్టించే ప్రయత్నం విస్మయం కల్గించిందని అన్నారు. ఈ అక్రమాల వెనుక ఉన్న సర్వీస్ కమిషన్ పెద్దలపాత్ర నిగ్గుతేలాలంటే సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు.. ఎపిపిఎస్సీ చైర్మన్‌గా ఉన్న గౌతమ్ సవాంగ్, సంస్థకు కార్యదర్శిగా పనిచేసిన మరో ఐపిఎస్ అధికారి సీతారామాంజనేయులును తక్షణమే సస్పెండ్ చేసి కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.. ముమ్మాటికీ ప్రభుత్వ పెద్దల అక్రమాల వల్లనే పరీక్షల రద్దు జరిగిందని అన్నారు.. సిబిఐ విచారణ జరిపితే ఉన్నతాధికారుల పాత్రతో పాటు ప్రభుత్వ పెద్దల అక్రమాలు కూడ బట్టబయలు అవుతాయని అన్నారు..



ప్రభుత్వానికి ధైర్యం ఉంటే దీనిపై వెంటనే సిబిఐ విచారణ జరిపించాలన్నారు. అటు జాబ్ క్యాలెండర్ రాక, ఇటు ప్రైవేటు సెక్టార్‌లో ఉద్యోగాలు లేక తీవ్ర నిరాశలో ఉన్నయువత, తాజా అక్రమాలతో పూర్తిగా విస్పృహాలోకి వెళ్లే ప్రమాదం ఉందని అన్నార.. లక్షల మంది విద్యార్థులు ఏళ్లతరబడి పడిన కష్టాన్ని, వారి ఆశలను జగన్ ప్రభుత్వం నాశనం చేసిందని అన్నారు.

# జెడీ లక్ష్మీనారాయణ పార్టీకి టార్చిలైట్ గుర్తు



విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త: సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ పార్టీకి ఎన్నికల సాధారణ గుర్తుగా టార్చిలైట్‌ను ఎన్నికల సంఘం కేటాయించింది. ఆయన సారధ్యంలోని జైభారత్ నేషనల్ పార్టీకి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కామన్ సింబల్‌గా టార్చిలైట్‌ను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. కామన్ సింబల్ కేటాయించడం పట్ల ఈసీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామరి లక్ష్మీనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి విశాఖ ఎంపీ అభ్యర్ధిగా ఆయన పోటీ చేసారు. ఈ పార్టీ నుంచి బయటకు వచ్చిన తరువాత ఆయన సొంత పార్టీని పెట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు సాధన, నిరుద్యోగ సమస్య పరిష్కారం తదితరంశాలు ప్రాధాన్యంగా జైభారత్ నేషనల్ పార్టీ పనిచేస్తోందని లక్ష్మినారాయణ తెలిపారు. తమ పార్టీ రాష్ట్రంలోని అన్ని స్దానాలకు పోటీ చేస్తోందని తెలిపారు. ప్రజల్లో అధికార, విపక్ష కూటములపై తీవ్ర వ్యతిరేక భావన ఉందన్నారు. యువతరాన్ని తమ పార్టీ ప్రోత్సహిస్తోందని తెలిపారు.

# కమల్‌హాసన్ నిర్మాణంలో శ్రుతిహాసన్ సంగీతం... 'ఇనిమెల్' మ్యూజిక్ వీడియో

ఉలగనాయగన్ కమల్‌హాసన్ తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానున్న మ్యూజిక్ వీడియో ఇనిమెల్‌తో లోకేష్ కనగరాజ్‌ను నటుడిగా పరిచయం చేస్తున్నారు. ఆర్‌కెఎఫ్ఐ బ్యానర్‌పై కమల్‌హాసన్, ఆర్.మహేంద్రన్ సంయుక్తంగా ఈ మ్యూజిక్ వీడియోను నిర్మిస్తున్నారు.. మ్యూజిక్ వీడియో ఇనిమెల్‌ను వెరీ టాలెంటెడ్ శ్రుతిహాసన్ స్వరపరచి, కాన్సెప్ట్ చేశారు.. ఈ వీడియోలో





లోకేష్ కనగరాజ్‌తో పాటు ఆమె కన్పించనున్నారు. కమల్‌హాసన్ ఇనిమెల్‌కు లిరిక్ రైటర్‌గా కూడ వ్యవహరించారు.. కమల్‌హాసన్, లోకేష్ కనగరాజ్ గతంలో విక్రమ్ అనే సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందించారు.. ద్వారకేష్ ప్రభాకర్ దర్శకత్వం వహించిన ఈ మ్యూజిక్ వీడియో కోసం వారు మళ్లీ చేతులు కలిపారు.. ఇనిమెల్ మ్యూజిక్ వీడియో త్వరలో విడుదల కానుంది.

# ఘనంగా హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ సహస్య నిశ్చితార్థం

హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రహస్య నిశ్చితార్థం ఘనంగా జరిగింది.. హైదరాబాద్ గండిపేట్‌లోని ఓ రిసార్ట్స్‌లో మిత్రులు, కుటుంబ పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.. కిరణ్ అబ్బవరం, రహస్య నిశ్చితార్థం ఫొటోస్‌తో కూడి పోస్టులు సోషల్‌మీడియాలో సందడి చేస్తున్నాయి.. ఈ కొత్త జంటకు సెలబ్రిటీలు, నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు..



మేడ్‌ఫర్ ఈచ్ అదర్ అంటూ విషెస్ చెబుతున్నారు. ఆగస్టులో కిరణ్ అబ్బవరం, రహస్య పెళ్లికి ముహూర్తం పెట్టుకున్నారు. పెళ్లి తేదీని త్వరలో ప్రకటించనున్నారు. కిరణ్ అబ్బవరం, రహస్య కలిసి రాజావారు రాణిగారు.. అనే సినిమాలో నటించారు. ఈసినిమా మంచి సక్సెస్ అందుకుంది.. ఈసినిమా షూటింగ్ టైమ్ నుంచే కిరణ్ అబ్బవరం, రహస్య ప్రేమలో ఉనానరు. ఇపుడు పెద్దల సమక్షంలో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు.

# గతచరిత్రను నేటి తరానికి చెప్పాలనే 'రజాకార్' చేశాం: నిర్మాత గూడూరు నారాయణరెడ్డి

బాబీ సింహా, వేదిక, అనుష్యత్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేవ్‌పాండే నటించిన చిత్రం రజాకార్.. సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మించారు. ఈచిత్రం ఈనెల 15న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి, చిత్ర దర్శకుడు యాటా సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు. చిత్ర నిర్మాత గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ, గతంలో జరిగిన చరిరతను నేటి తరానికి చెకప్పటానికే రజాకార్ సినిమా చేశామన్నారు. మన పోరాట యోధుల గురించి ఎందుకు రాబోయే తరాలకు చెప్పకూడదని అడుగుతున్నానని అన్నారు. మంచి ఉద్దేశ్యంతోనే సినిమాను నిర్మించినట్టు తెలిపారు. కార్యక్రమంలో వేదిక, హీరో బాబీ, ప్రసాద్ దేవినేని, ఇంద్రజ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అంజిరెడ్డి, ఆర్ నారాయణమూర్తి పాల్గొన్నారు.







# 'అనన్య' ప్రీరిలీజ్ వేడుక


జయరామన్, చందన , తోషి అలహరి, ప్రజు గౌతమ్, అరవింద్, సుమన్ ముఖ్యతారాగణంగా జప్రసాద్ రాజు బొమ్మిడి దర్శకత్వంలో శ్రీ సిద్ధి ధాత్రి మూవీ క్రియేషన్స్ పతాకం ప్రారంభ చిత్రంగా జంధ్యాల ఉమా నాగశివ గంగాధర శర్మ నిర్మించిన విభిన్న కథా చిత్రం అనన్య... హారర్ నేపథ్యంలో కుటుంబ ప్రేమ కథా చిత్రంగా రూపొందిన ఈచిత్రం సెన్సార్‌తో పాటు అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 22న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్ ఫిల్మ్‌ఛాంబర్‌లో నిర్వహించారు. ఈ వేడుకలో ఈచిత్రంలో కీలకపాత్ర పోషించిన ప్రముఖ నటుడు సుమన్, సందీప్ మాధవ్, నిర్మాతల మండలి ప్రధాన కారయదర్శి తుమ్మల ప్రసన్న కుమార్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్య నారాయణ, సాయి వెంకట్, విశ్రాంత న్యాయమూర్తి మాల్యాద్రి శ్రీనివాస్ బోగిరెడ్డి, యువ దర్శకుడు అఫ్జల్‌తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



గంగాధర శర్మ మాట్లాడుతూ, ఈచిత్రం అన్నివర్గాలకు కచ్చితంగా ఆకట్టుకుంటుందని అన్నారు.. ప్రేక్షకుల అభిమానం తప్పక చూరగొంటుందని దర్శకుడు ప్రసాద్‌రాజు అన్నారు..

# నవీన్ చంద్ర 'ఇన్‌స్పెక్టర్ రిషి'

హీరో, విలన్, నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్..ఇలా పాత్ర ఏదైనా నటుడుగా నవీన్‌చంద్ర మెప్పిస్తారు.. సినిమాలోపాటు వెబ్‌సిరీస్‌ల్లోనూ ఆయన పేరు తెచ్చుకుంటున్నారు. తెలుగులో మంచి గుర్తింపు అందుకున్న నవీన్ చంద్ర,.. ఇటీవల జిగర్తాండ డబుల్‌క్స్ ఎల్ సినిమాతో తమిళ ప్రేక్షకులకు దగ్గరయ్యారు. దీంతో నేరుగా ఆయన లీడ్‌రోల్‌లో కోలీవుడ్‌లో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు రూపొందుతున్నాయి.. ఈ క్రమంలో వస్తున్న ఆసక్తికర వెబ్‌సిరీస్ ఇన్‌స్పెక్టర్ రిషి,. అమెజాన్ తమిళ్ ఒరిజినల్స్‌గా ఈసిరీస్ ఈనెల 29 నుంచి



స్ట్రీమింగ్‌కు రాబోతోంది.. హారర్ క్రైమ్ కథతో ఇన్‌స్పెక్టర్ రిషి వెబ్‌సిరీస్‌ను రూపొందించారు.. డైరెక్టర్ నందిని జెఎస్ , మేక్ బిలీవ్ ప్రొడక్షన్స్ పై సుఖ్‌దేవ్ లాహిరి నిర్మించారు.. ఎలాంటి క్లూ లేకుండా జరుగుతున్న హత్యలను ఇన్వెస్టిగేషన్ చేసే పవర్‌ఫుల్ పోలీసు అధికారిగా నవీన్‌చంద్ర ఈ వెబ్‌సిరీస్‌లో టైటిల్ రోల్ పోషిస్తున్నారు.. కన్నారవి, సునైన, మాలిని జీవరత్నం, శ్రీకాంత్ దయాల్, కుమార్‌వేల్ కీలకపాత్రల్లో నటించారు.

# 'యమధీర' టీజర్ లాంచ్

కన్నడ హీరో కోమల్ కుమార్ హీరోగా, ఇండియన్ క్రికెటర్ శ్రీకాంత్ నెగిటివ్ రోల్‌ప్లే చేస్తూ మన ముందుకు రానున్న చిత్రం యమధీర.. శ్రీమందిరం ప్రొడక్షన్లోఓ వేదాల శ్రీనివాస్ తొలి చిత్రంగా వస్తున్న ఈసినిమా యమధీర... ఈసినిమాలో నాగబాబు, ఆలీ, సత్యప్రకాష్, మధుసూదన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు..



సినిమా టీజర్‌ను ప్రముఖ నటుడు, ప్రొడ్యూసర్ అశోక్ కుమార్ విడుదల చేశారు.. నిర్మాత వేదాల మాట్లాడుతూ, ఇది తన మొదటి చిత్రమని, ప్రేక్షకులు తమని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నానని అన్నారు.. సిని మాలపై మోజుతో శ్రీమందిరం ప్రొడక్షన్స్‌ను స్టార్ట్‌చేసినట్టు తెలిపారు.. త్వరలో ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుందని తెలిపారు.. అశోక్‌కుమార్ మాట్లా డుతూ, తన స్నేహితుడు వేదాల శ్రీనివాస్ నూతన ప్రొడక్షన్స్‌ను స్టార్ట్‌చేసి తొలి చిత్రం చేయటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రం మంచి విజయం అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.



# ద్విబాషా చిత్రంగా 'గుడ్ బ్యాడ్ అగ్లీ'

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థల్లో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ స్టార్ హీరో అజిత్‌కుమార్‌తో కొత్త ప్రాజెక్టును ప్రటించింది.. గుడ్ బ్యాడ్ అగ్లీ అనే టైటిల్‌తో రూపొందే ఈ తెలుగు, తమిళ ద్విభాషా చిత్రానికి అదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహించారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మూత్రీ మేకర్స్ నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, అజిత్‌కుమార్‌తో కలిసి పనిచేయటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. దర్శకుడు స్క్రిప్టు, కథనం అద్భుతంగా ఉన్నాయన్నారు.. అభిమానులు, సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా





ఉంటుందన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ, అజిత్‌కుమార్ సార్‌తో జతకట్టటం ఆనందంగా ఉందన్నారు.. దర్శకుని ప్రతిభ అతని గత చిత్రాల్లో కన్పిస్తుందన్నారు. ఈకొత్త చిత్రం నెక్స్ట్‌లెవల్‌లో ఉండబోతుందని తెలిపారు. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవితంలోనూ, కెరీర్‌లోనూ అమూల్యమైన క్షణాలు ఉంటాయని, ఇది నాజీవితంలో అద్భుతమైన క్షణం అని అన్నారు. ఈచిత్రం చిత్రీకరణ జూన్‌లో ప్రారంభం కానుంది.. 2025 సంక్రాంతికి విడుదల కానుంది.

# ఆర్కే సాగర్ 'ది 100' ఫస్ట్‌లుక్

ది 100 చిత్రం మంచి సందేశంతో చాలా అద్భుతంగా ఉందని సినిమా చూసిన తర్వాత పోలీసు అధికారి అంటే సాగర్‌లా ఫిట్‌గా హుందాగా ఉండన్పించిందని, ఈచిత్రం తప్పకుండా విజయం సాధించాలని కోరుకుంటున్నానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు.. ది100 చిత్రం ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్ లాంచ్ ఈవెంట్‌లో వెంకయ్యానాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆర్కే సాగర్, రాఘవ్ ఓంకార్ శశిదర్ దర్శకత్వంలో ది 100 అనే కొత్త చిత్రంతో రాబో




తున్నారు.. క్రియా ఫిల్మ్స్ కార్ప్, ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రమేష్ కరుటూరి, వెంకీ పూశడపు, జె.తారక్‌రామ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఈసినిమా ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను మాజీ రాష్ట్ర పతి వెంకయ్యానాయుడు చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు.. ఫస్ట్‌లుక్‌లో ఆర్కేసాగర్ విక్రాంత్ ఐపిఎస్‌గా పరిచయం అయ్యారు.. ఖాకీదుస్తులు ధరించి, చేతిలో తుపాకీతో కన్పించారు.. మిషా నారంగ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ధన్య బాలకృష్ణ కీలకపాత్రలో కన్పించనుంది.. హర్షవర్ధన్ సంగీతం అందిస్తున్నారు. కార్యక్రమంలో హీరో ఆర్కే సాగర్, దర్శకుడు రాఘవ్ ఓంకార్ శశిధర్, నిర్మాత రమేష్ కరుటూరి తదితరులు మాట్లాడారు.

# 'భరతనాట్యం' రిలీజ్ డేట్

సూర్యతేజ ఏలే డెబ్యూ మూవీ భరత నాట్యం.. దొరసాని ఫేమ్ కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో పిఆర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పాయల్ సరాఫ్ నిర్మించారు.. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రంలో వైవా హర్ష, హర్షవర్ధన్, అజయ్ ఘోష్, సలీం ఫేకు, టెంపర్ వంశీ తదితరులు నటిస్తున్నారు.. లీడ్‌పెయిర్‌పై చిత్రీకరించిన రొమాంటిక్ నంబర్ చేసావు..ఏదో మాయ..ను విడుదల చేశారు.. అంతేకాకుండా విడుదల తేదీని ప్రకటిం చారు.. ఏప్రిల్ 5న వేసవిలో భరతనాట్యం ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది.. తన కథలో హీరోలా జీవితంలో చాలా సమస్యలను ఎదురొకనే ఔత్సాహిక ఫిల్మ్ మేకర్‌గా ఇందులో సూర్యతేజ కన్పించబోతున్నారు.. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు..



**సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బాపటేల్ హీరోహీరోయిన్లుగా లక్ష్మీనారాయణ పొత్తూరు సమర్పణలో సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నవీన్‌రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పోతూరు నిర్మించిన చిత్రం వెయ్ దరువెయ్... మార్చి 15న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరో సాయిరామ్ శంకర్ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే..**

దర్శక నిర్మాతలు కలిసి ఈసినిమా చేయాలను కున్నారు. స్క్రిప్టు అంతా రెడీ అయ్యింది.. నేను కూడా సినిమా చేయాలనుకుంటున్నాను... అపుడు కార్తీక్ అనే కామన్ ఫ్రెండ్ మమ్మల్ని కలిశాడు.. అలా సినిమా ట్రాక్ ఎక్కింది. వెయ్ దరువెయ్.. అనేది కమర్షియల్ టైటిల్ అయిన్పపటికీ దానికి జస్టిఫికేషన్ ఉంటుంది. అలాగే హీరో క్యారెక్టర్ జోవియల్‌గా ఉంటుంది.. సమాజంలో ఓ సమస్యపై హీరో చేసే చిన్నపాటి పోరాటమే ఈచిత్రం.. బంపర్ ఆఫర్ మూవీ నా బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్టు ఉండే చిత్రం.. ఆ



## 80శాతం కామెడీ

తర్వాత ఈ కథ నాకు అలా అన్పించింది.. కామెడీ నాకు బాగా ఇష్టం.. ఈచిత్రం విషయానికొస్తే ఇందులో 80శాతం కామెడీ ఉంటుంది. నేను వరుస చిత్రాలు చేస్తున్నాను.. అయితే అవన్నీ రిలీజ్‌కు సిద్ధమవుతున్నాయి.. మార్చి 15న వెయ్ దరువెయ్ రిలీజ్ అయితే వచ్చే నెలలో కొ పథకం ప్రకారం మే నెలలో రీసౌండ్ రిలీజ్ అవుతుంది. ఈ మూడు సినిమాలు చేయటానికి ఐదేళ్ల సమయం పట్టింది... అందుకు కారణం మధ్యలో కోవిడ్ చాలా బాగా డిస్ట్రబ్ చేసేసింది.. అలా కొన్ని పరిస్థితుల్లో కాస్త గ్యాప్ కన్పిస్తుంది.. వెయ్‌దరువెయ్ మూవీని 35 రోజుల్లో పూర్తిచేశాం.. అందుకు కారణం దర్శకుడు నవీన్‌రెడ్డి, నిర్మాత దేవరాజ్ పోతూరుగారి ప్లానింగ్, ఇందులో నాలుగు పాటలు, ఫైట్స్ ఉన్నప్పటికీ అంత త్వరగా పూర్తి చేయటానికి వారు ముందు చేసుకునన ప్రీప్రొడక్షన్స్ వర్క్‌తో పాటు అందరూ ఇచ్చిన సపోర్ట్ అనేచెప్పాలి. ఆడియెన్స్‌ను సినిమా ఎంగేజ్ చేస్తే చాలు.. సినిమా సక్సెస్‌ను వాళ్లు డిసైడ్ చేస్తారు.. ఫార్మాట్‌లతో వాళ్లకు సంబంధం ఉండదు. నాతోపాటు చాలా మంది స్టార్ యాక్టర్స్ నటించారు.. సత్యం రాజేష్, సునీల్, చమ్మక్ చంద్ర, థర్టీ ఇయర్స్ పృథ్వీ , పోసాని తిదతరులు నటనతో మెప్పిస్తారన్నారు.


15-3pg10exHMNWJQEOSBPRCK.qxd:15-3pg10exHMNWJQEOSBPRCK.qxd 01/01/01 12:40 PM Page 1



# ఆకాంక్ష నుండి స్ఫూర్తిదాయకం వరకు

## పరివర్తనంచెందే ప్రయాణం



ప్రభుత్వ కార్యక్రమాలు మరియు పథకాల కలయిక ద్వారా దేశవ్యాప్తంగా గుర్తించబడిన అత్యంత వెనుకబడిన జిల్లాలను వేగవంతం చేయాలనే లక్ష్యంతో 2018లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ద్వారా ఆకాంక్షాత్మక జిల్లాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మానవ అభివృద్ధి సూచికను మెరుగుపరచడం, పౌరుల జీవన ప్రమాణాలను పెంచడం మరియు అందరినీ కలుపుకొని పోయేలా చేయడం వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించిన నయా భారత్‌ను ఈ చొరవ ఊహించింది. యుపిలోని 8 జిల్లాలు ఆకాంక్షాత్మక జిల్లాలుగా గుర్తించబడ్డాయి. వీటిలో బలరాంపూర్, సిద్ధార్థనగర్, సోనేభద్ర, చందౌలీ, ఫతేపూర్, చిత్రకూట్, బహ్రైచ్ మరియు శ్రావస్తి ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక వివరణాత్మక వర్క్‌ప్లాన్ ద్వారా మరియు గుర్తించబడిన జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేసింది. ఉత్తరప్రదేశ్ ఒక అడుగు ముందుకు వేసి, ఆకాంక్షాత్మక జిల్లాల నమూనాపై 100 ఆకాంక్షాత్మక బ్లాకులను గుర్తించడం మరియు సామాజిక ఆర్థిక రంగంలో అభివృద్ధిని తీసుకురావడానికి కృషి చేయడం ద్వారా దేశంలో మొదటి రాష్ట్రంగా ముందంజ వేసింది. మెరుగైన శాంతిభద్రతలు, ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాల ఫలితంగా ఈ జిల్లాలు ప్రధాన స్రవంతిలో చేర్చబడడమే కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయి.



"ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. సంబంధిత వ్యక్తులందరూ సానుకూల దృక్పథంతో పని చేయాలి. ప్రజల సహకారంతో, కార్యక్రమం యొక్క లక్ష్యాలను సాధించవచ్చు మరియు దీనికి వనరుల కొరత ఉండదు"

**యోగి ఆదిత్యనాథ్**
ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్

### GBC 4.0

| లక్ష్యం (రూ.కోట్లలో | అచీవ్‌మెంట్ (రూ.కోట్లలో | శాతం |
|---|---|---|
| 1,53,400 | 1,57,651 | 102 |

**అతిగా సాధించబడిన లక్ష్యం**

| జిల్లా | లక్ష్యం (రూ.కోట్లలో) | అచీవ్‌మెంట్ (రూ.కోట్లలో) | శాతం |
|---|---|---|---|
| సోనభద్ర | 100000 | 1,21,221 | 121 |
| చందౌలీ | 20000 | 23,458 | 117 |
| ఫతేపూర్ | 1,600 | 1,687 | 105 |
| బహ్రైచ్ | 2,500 | 2,549 | 102 |



"మేము అపారమైన అవకాశాల యుగంలో జీవిస్తున్నాము, ఇది అవకాశాలను సృష్టిస్తుంది. మేము జిల్లాలలో ఇప్పటికే ఉన్న ఆకాంక్షలను గుర్తించి, ఆకాంక్షాత్మక జిల్లాలను మార్చడానికి అలల ప్రభావాన్ని సృష్టించడానికి వాటిని మార్చాలి. సామాజిక న్యాయం పట్ల మన నిబద్ధతకు ఈ 115 జిల్లాల్లోని ప్రతి గ్రామం అభివృద్ధి కీలకం"

**శ్రీ నరేంద్ర మోదీ**
గౌ॥ ప్రధాన మంత్రి

### మేజర్ ఇన్వెస్టర్ కంపెనీలు

టొరెంట్ పవర్ (సోనేభద్ర) రూ.22800 కోట్లు

గ్రీన్‌కో గ్రూప్ (సోనేభద్ర) రూ.17182 కోట్లు

JSW PSP సిక్స్ లిమిటెడ్ (సోనేభద్ర) రూ.8000 కోట్లు

ఇండియా గ్లైకాల్ (సోనేభద్ర) రూ.4000 కోట్లు

వరుణ్ బెవరేజెస్ లిమిటెడ్ (చిత్రకూట్) రూ.496 కోట్లు

టుస్కో లిమిటెడ్ (చిత్రకూట్) రూ.47 కోట్లు

ACME క్లీన్‌టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (చందౌలి) రూ.9450

### బలరాంపూర్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 194 | 1402 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 58 | 438 |

ప్రభుత్వ సహకారంతో గ్రామంలోని 60 బిఘాలలో ఇటుక బట్టిని ఏర్పాటు చేశారు. రూ.31 కోట్లు పెట్టుబడి తులసిపూర్ అభివృద్ధికి కొత్త కోణాన్ని అందించే ఈ ప్రాజెక్టులో పెట్టారు. దీంతో పాటు 250 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

బ్రిజేష్ సింగ్, బలరాంపూర్

### శ్రావస్తి

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 439 | 2422 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 43 | 866 |

మా కంపెనీ రూ.10 కోట్లు ఇ-రిక్షాలు మరియు వ్యవసాయ పరికరాల తయారీకి జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం నుంచి ఎంతో సహకారం అందింది. రెండు ప్రాజెక్టుల్లో కలిపి 200 మందికి ఉపాధి లభించింది.

శైలేంద్ర తివారీ, శ్రావస్తి

### సిద్ధార్థనగర్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 299 | 9869 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 110 | 441 |

GBC 4.0 ప్రభుత్వం యొక్క ప్రశంసనీయమైన చొరవ. దీన్ని అనుసంధానం చేస్తూ సిద్ధార్థనగర్ జిల్లాలో రైస్ మిల్లును ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ వరి మార్పిడి నుండి వరి ప్యాకింగ్ వరకు పని జరుగుతుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా 80 మందికి ఉపాధి కూడా లభిస్తుంది. ఇది స్థానిక ప్రజల ఆర్థిక స్థితిని కూడా బలోపేతం చేస్తుంది.

రోహిత్ జైస్వాల్, సిద్ధార్థనగర్

### సోనేభద్ర

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs(రూ.కోట్లలో) |
|---|---|
| 101 | 182338 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 62 | 121277 |

ఉత్తరప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడింది. మా కంపెనీ రూ.550 కోట్లు జలవిద్యుత్ ప్రాజెక్టుకుజిల్లా యంత్రాంగం అందించిన ప్రదేశంలో పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని 600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుంది.

దేవేష్ రాయ్, సోనేభద్ర

### చందౌలీ

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 275 | 33481 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 85 | 23662 |

శివగంగా ఇండస్ట్రీస్‌ను రూ. 10 కోట్లు. చందౌలీ పారిశ్రామిక ప్రాంతంలో రెండవ దశలో అధిక నాణ్యత గల ఫ్లెక్సీ ప్యాకేజింగ్ ప్రింటింగ్ మొదలైన వాటి పని ఉంటుంది. ఇది ఆ ప్రాంతంలోని స్థానిక ప్రజలకు ఉపాధిని అందిస్తుంది.

రాకేష్ జైస్వాల్, చందౌలీ

### ఫతేపూర్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs(రూ.కోట్లలో) |
|---|---|
| 147 | 2999 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 82 | 1798 |

జిల్లాలో 80% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన సంస్థలకు జిల్లా అనువైనది. రైతులకు ప్రత్యక్ష ప్రయోజనాలు లభిస్తాయని, త్వరలోనే మొత్తం ప్రక్రియ పూర్తవుతుందన్నారు.

మనోజ్ గాంధీ, పతేపూర్

### చిత్రకూట్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs(రూ.కోట్లలో) |
|---|---|
| 280 | 67422 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 88 | 7147 |

రాష్ట్ర ప్రభుత్వం చిత్రకూట్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. పెట్టుబడి రూ.500 కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో సుగంధ ద్రవ్యాలు, డ్రై ఫ్రూట్స్, మినుములు, ముతక ధాన్యాలు మొదలైన వాటి వ్యాపారం ఉంటుంది. చట్టపరమైన ప్రక్రియ పూర్తయింది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుంది.

ఫుల్‌చంద్ర కుష్వాహా, చిత్రకూట్

### బహ్రైచ్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 254 | 5171 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 159 | 2749 |

తొలిసారిగా రూ.150 కోట్లు బహ్రైచ్‌లో హౌసింగ్ సొసైటీ అభివృద్ధికి కేటాయించారు. బహ్రైచ్-లక్నో హైవేలోని టికోరా మలుపు దగ్గర గృహ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 300 మందికి ఉపాధి లభించింది.

రాకేష్ కుమార్ అగర్వాల్, బహ్రైచ్

### ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కార్యక్రమం 2023-24 కింద శిక్షణ

| జిల్లా | లక్ష్యం | అచీవ్‌మెంట్ |
|---|---|---|
| ఫతేపూర్ | 400 | 400 |
| సోనేభద్ర | 300 | 300 |
| శ్రావస్తి | 250 | 250 |
| చిత్రకూట్ | 200 | 200 |
| చందౌలి | 350 | 350 |
| బహ్రైచ్ | 350 | 350 |
| బలరాంపూర్ | 150 | 150 |
| సిద్దార్థానగర్ | 200 | 200 |

ONE DISTRICT ONE PRODUCT
UTTAR PRADESH

























### 2023-24 బ్యాంకుల ద్వారా మంజూరు చేయబడిన ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కార్యక్రమం మార్జిన్ మనీ స్కీమ్ లోన్‌లు (రూ.లక్ష)

| జిల్లా | ప్రాజెక్ట్‌ల సంఖ్య | ప్రాజెక్ట్స్ మొత్తం | మార్జిన్ మనీ |
|---|---|---|---|
| బలరాంపూర్ | 23 | 550.47 | 80.97 |
| బహ్రైచ్ | 65 | 5877.42 | 613.36 |
| చందౌలి | 25 | 263.12 | 58.84 |
| చిత్రకూట్ | 17 | 189 | 43.5 |
| ఫతేపూర్ | 23 | 607.67 | 120.02 |
| శ్రావస్తి | 5 | 53 | 13.25 |
| సిద్దార్థానగర్ | 61 | 748.95 | 179.99 |
| సోనేభద్ర | 6 | 57 | 14.25 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14